జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 02 నవంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 246 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , కార్తీక మాసము , తిథి: తృతీయ - 25:08:31 వరకు నక్షత్రంకృతిక - 13:26:41 వరకు కరణంవణిజ - 14:38:41 వరకు, విష్టి - 25:08:31 వరకు వక్రంకృష్ణ యోగంవ్యతీపాత - 07:18:20 వరకు, వారీయన - 27:40:16 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

వందే భారత్ స్లీపర్ రైలు ప్రారంభం..

బెంగళూరు-ముంబై మధ్య పట్టాలు

బెంగళూరు, ముంబై నగరాల మధ్య సరికొత్త అధ్యాయం మొదలైంది. ప్రయాణికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బెంగళూరు–ముంబై వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ రైలును కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆదివారం బెంగళూరులోని సర్ ఎం. విశ్వేశ్వరయ్య టెర్మినల్ నుంచి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కొత్త రైలు సర్వీసుపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతోషం

మిగతా 2లో..

ఫోన్ ట్యాపింగ్ కేసులో పెను సంచలనం..

మాజీమంత్రి హరీష్‌రావుపై కేసు నమోదు

తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుపై సిద్దిపేట వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కొత్తగా ఎఫ్ఐఆర్ నమోదైంది. గతంలో హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును సిద్దిపేటకు బదిలీ చేయడంతో పోలీసులు కొత్త క్రైమ్ నంబర్‌తో కేసు రిజిస్టర్ చేశారు.

మిగతా 2లో..

జ్ఞానేశ్ జైలుకే..

ఈ జ్ఞానేశ్ తర్వాత మీ వంతే మోదీజీ’

దొంగ ఓట్లతో 2024 ఎన్నికలు..

2024 ఎన్నికలు చట్టవిరుద్ధం

సీఈసీ జైలుకు వెళ్లక తప్పదు

అతనిని మోదీ కాపాడుతున్నారు

- ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది
- రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు
- సీఈసీని అడ్డుపెట్టుకుని బీజేపీ విజయం
- మోదీని సాగనంపి రాజ్యాంగాన్ని కాపాడాలి
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఫైర్
- మోదీ హఠావో దేశ్ బచావో అని పిలుపు
- సర్‌కు వ్యతిరేకంగా కూటమి చలో దిల్లీ సభ
- రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ భారీ ర్యాలీ



ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయనను పదవి నుంచి తొలగించి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఆ తర్వాత తమ పోరాటం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై ఉంటుందని పేర్కొన్నారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి నిర్వహించిన భారీ ర్యాలీలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. “జ్ఞానేశ్ కుమార్ తర్వాత మీ వంతే మోదీజీ” అంటూ ప్రధానిని ఉద్దేశించి హెచ్చరించారు. జ్ఞానేశ్ కుమార్ లేకపోతే మోదీ ప్రధాని, అమిత్ షా హోంమంత్రి అయ్యేవారు కాదని వ్యాఖ్యానించారు. దేశంలో ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసేందుకు ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు, చేర్పులు చేస్తున్నారని ఆరోపించారు. ఈవీఎంల ద్వారా కూడా ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని విమర్శించారు. మధ్యప్రదేశ్, హర్యానా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటకతో పాటు 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయని ఆరోపించారు.



ఇండియా కూటమి దిల్లీ రామ్ లీలా మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేష్ కుమార్‌లు చట్టపరమైన చర్యలను ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. “నరేంద్ర మోదీ ఎక్కడికీ వెళ్లడం లేదని అమిత్ షా అంటున్నారు. కానీ ఆయన ఎక్కడికీ వెళ్లలేరని నేను చెబుతున్నాను. ఆయన వెళ్లాలనుకున్నా మేము వెళ్లనివ్వం. జ్ఞానేష్ కుమార్ తర్వాత మేము మీకు ఎదురుగా నిలబడి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఎవరూ పారిపోవాలని చూడకండి” అని తేల్చిచెప్పారు. ఇటీవల పాట్నా ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రధాని మోదీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ విమర్శలు గుప్పిస్తున్న సమయంలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఓట్ల తొలగింపు వ్యవహారంపై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. 2024 ఎన్నికల తర్వాత దేశవ్యాప్తంగా సుమారు 13.5 కోట్ల మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించారని ఆయన ఆరోపించారు. ప్రతి ఏడుగురు ఓటర్లలో ఒకరి పేరును తొలగించారన్నారు. 2024 ఎన్నికల్లో గెలుపోటముల మధ్య కేవలం 3 శాతం లేదా మాత్రమే ఉందని, అలాంటిది 15 శాతం ఓటర్లను తొలగించడం ద్వారా ఆ ఎన్నికలు చట్టవిరుద్ధంగా, దొంగ ఓట్లతో జరిగాయని ఆరోపించారు.రాహుల్ గాంధీ మాట్లాడుతూ, “సీఈసీ జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేసి జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. ఇది ఏదో దుకాణంలో చిన్న వస్తువును దొంగిలించినట్లు సాధారణ దొంగతనం కాదు. అత్యంత ఘోరమైన నేరం. దేశం గొంతు నొక్కడం వల్ల ఆయన రాత్రిపూట సరిగ్గా నిద్రపోలేకపోతున్నారు” అని అన్నారు. తమ పోరాటం సిద్ధాంతపరమైనదని స్పష్టం చేస్తూ, “మాకు మోదీ, షా, జ్ఞానేష్ కుమార్ లేదా ఆర్ఎస్ఎస్‌లపై ద్వేషం లేదు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిని మాత్రమే

మిగతా 2లో..

13.5 కోట్ల ఓట్లు గల్లంతు..

- మరో 20 కోట్ల ఓట్లకు ఎసరు..
- ఓట్లు తొలగించి బీజేపీ పన్నాగం
- మళ్లీ అధికారంలోకి వచ్చే కుట్ర
- మోదీ అనే రావణుడిని ఓడిస్తాం..
- పేదల ఓట్లను సీఈసీ తొలగిస్తున్నారు..
- ప్రత్యేక రైళ్లు రద్దు చేసి ఆపాలని చూసారు
- తెలంగాణ కాంగ్రెస్ సైన్యాన్ని ఆపలేరు
- ఢిల్లీ వేదికగా రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు

ఓటర్ల జాబితాలో అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నాయంటూ కేంద్ర ఎన్నికల సంఘం, బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా విపక్ష ‘ఇండియా’ కూటమి ఆదివారం దేశ రాజధాని ఢిల్లీలో చేపట్టిన ‘చలో ఢిల్లీ’ నిరసన ర్యాలీతో రాంలీలా మైదానం కిక్కిరిసిపోయింది. రైళ్లను రద్దు చేసినప్పటికీ ప్రజలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఇప్పటికే 13.5 కోట్ల ఓట్లను అక్రమంగా తొలగించారని,



మిగతా 2లో..



నేడు హైదరాబాద్‌కు అమిత్‌షా..

చార్మినార్ నుంచి మహా పాదయాత్ర

ఏర్పాట్లు పూర్తి చేసిన పార్టీ శ్రేణులు

కౌంటర్ వ్యూహంతో భాజపా కార్యాచరణ

లక్ష మందితో కమలనాథుల కదనభేరీ..

కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్, ఇతర విపక్షాలు దిల్లీ వేదికగా సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా చేపట్టిన ర్యాలీలకు, ఆరోపణలకు గట్టిగా సమాధానం ఇచ్చే లక్ష్యంతో తెలంగాణ భాజపా ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. కాంగ్రెస్, ‘ఇండియా’ కూటమి పక్షాలు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై అసత్య ప్రచారం చేస్తూ, రాజ్యాంగబద్ధమైన ఎన్నికల వ్యవస్థపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయని భాజపా శ్రేణులు మండిపడుతున్నాయి.



మిగతా 2లో..

దూసుకొస్తున్న ముప్పు..

ఏపీ, తెలంగాణలో భారీ వర్షాలు!

ఈనెల 3న తీరం దాటే అవకాశం

5 జిల్లాలకు భారీ వర్ష సూచన

భారీ నుంచి అతి భారీ వర్షాలు

అర్నబ్ తుపాను విధ్వంసం నుంచి ఇంకా బయటపడక ముందే ఏపీ వైపు మరో తుపాను దూసుకొస్తోంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్రవాయుగుండం గడిచిన 6 గంటల్లో గంటకు 23 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తోందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం ఇది చెన్నైకి 700 కి.మీ, విశాఖపట్నానికి 770 కి.మీ, మచిలీపట్నానికి 770 కి.మీ, ఒంగోలుకు 810 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందని వెల్లడించింది. రాబోయే 6 గంటల్లో ఇది తుపానుగా మారనుండగా, రేపు ఉదయానికి పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ‘తీవ్ర తుపాను’గా మరింత బలపడే అవకాశం ఉందని పేర్కొంది.

మిగతా 12లో..


తెలంగాణ న్యాయమూర్తులకు గుడ్‌న్యూస్

పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంపు

ఇప్పటికే పదవీ విరమణ చేసిన వారికీ అవకాశం

తెలంగాణలో జిల్లా కోర్టుల్లో పనిచేస్తున్న న్యాయమూర్తులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. జిల్లా కోర్టుల్లోని అన్ని స్థాయుల న్యాయాధికారుల పదవీ విరమణ వయసును 61 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు చట్ట సవరణ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ

మిగతా 12లో..



కరువు పరిస్థితులకు రేవంత్ రెడ్డిదే బాధ్యత..

రైతుబంధు 15 వేలకు పెంచుతానని మోసం

రాష్ట్రంలోని అన్ని రంగాలకు హామీలే ఇచ్చింది

రైతులకు రేవంత్ రూ.60 వేలు చెల్లించాలి

ఆదిలాబాద్ రైతు గర్జనలో కేటీఆర్ డిమాండ్



రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులకు బాధ్యత వహిస్తూ, ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎగ్గొట్టిన రైతుబంధు బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎగ్గొట్టిన 3 విడతల రైతుబంధుతో పాటు ప్రస్తుత యాసంగి పంట పెట్టుబడి సాయాన్ని కలిపి ఎకరానికి రూ.60 వేల చొప్పున ప్రతి రైతు ఖాతాలో వెంటనే జమ చేయాలన్నారు. రైతులతో పాటు రైతు కూలీలకు కూడా ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సహాయం అందించాలన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువని కేటీఆర్ అన్నారు. తెలంగాణ కంటే రెండింతల వర్షపాతం లోటు ఉన్న ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో ఇలాంటి కరువు పరిస్థితులు లేవని, అన్ని వనరులు, సాగునీటి అవకాశాలు అందుబాటులో ఉన్న తెలంగాణలో మాత్రం ప్రభుత్వ వైఫల్యం కారణంగా రైతులు కరువు కోరల్లో చిక్కుకున్నారని విమర్శించారు. ఎల్‌నినో పేరు చెప్పి బాధ్యత నుంచి తప్పించుకునే పరిస్థితి లేదని, రాష్ట్రంలో నెలకొన్న కరువుకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆదిలాబాద్ రైతు గర్జన సభలో కేటీఆర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఎకరానికి ఏడాదికి రూ.10 వేలు రైతుబంధు అందిస్తే, తాను అధికారంలోకి వస్తే రూ.15 వేలు ఇస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని కేటీఆర్ గుర్తుచేశారు. రూ.15 వేల రైతుబంధు ఇస్తానని చెప్పి రైతులను మోసం చేసిన దుర్మార్గుడు ఎవరో ప్రజలు ఆలోచించాలని అన్నారు. రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని, 2022 మే 6న వరంగల్ సభలో

మిగతా 12లో..

సంపాదకీయం

రాజకీయాల్లో మళ్లీ కీలకంగా..

బ్రెజిల్‌లో అధ్యక్షుడు లూలా ద సిల్వా మరోసారి విజయం సాధించారు. 80 ఏళ్ల లూలా, ఫ్లావియో బొల్సోనారోతో జరిగిన హోరాహోరీ పోరులో గెలుపొందారు. ఓట్ల లెక్కింపు దాదాపు పూర్తయ్యే సమయానికి లూలాకు 51.76 శాతం ఓట్లు రాగా, ఫ్లావియోకు 48.24 శాతం ఓట్లు వచ్చాయి. దీంతో లూలా మరోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. 2003 నుంచి 2010 వరకు రెండు పర్యాయాలు అధ్యక్షుడిగా పనిచేసిన ఆయన, 2023లో మరోసారి అధికారంలోకి వచ్చారు. తాజా విజయంతో తిరిగి అధ్యక్షుడిగా కొనసాగనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను గట్టిగా విమర్శిస్తుంటారు. అయితే ఈ విజయంతో 80 ఏళ్ల వర్కర్స్ పార్టీ అధినేత నాలుగోసారి బ్రెజిల్ అధ్యక్ష పీఠాన్ని అధిరోహించనున్నారు. రెండో రౌండ్ అధ్యక్ష ఎన్నికల్లో ఆయన తన ప్రత్యర్థి, రైట్ వింగ్ లిబరల్ పార్టీ నాయకుడు ఫ్లావియో బోల్సోనారోపై స్వల్ప ఆధిక్యంతో విజయం సాధించారు. లాటిన్ అమెరికాలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన బ్రెజిల్‌లో ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి లులాకు 51.76 శాతం ఓట్లు వచ్చాయి. జైల్లో ఉన్న మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో కుమారుడు ఫ్లావియో బోల్సోనారోకు 48.24 శాతం ఓట్లు లభించాయి. బోల్సోనారో స్వల్ప ఆధిక్యంలో ఉన్నట్లు అంతకుముందు వచ్చిన పలు సర్వేల అంచనాలను లులా విజయం తలకిందులు చేసింది. ఈ నెల మొదట్లో జరిగిన మొదటి రౌండ్ పోలింగ్‌లో 45 ఏళ్ల సెనేటర్ ఫ్లావియో బోల్సోనారో దాదాపు రెండు శాతం పాయింట్ల ఆధిక్యంలో నిలిచారు. ఓటమి తర్వాత ఫ్లావియో బోల్సోనారో ఈ ఎన్నికల ఫలితాలను అంగీకరించేందుకు నిరాకరించారు. ఈ ఫలితాలు "అసాధ్యం, అర్థం లేనివి" అని ఆయన అభివర్ణించారు. లులా విజయాన్ని అంగీకరించనని ఆయన ఎన్నికల ఫలితాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తాజా వ్యాఖ్యలతో ఫ్లావియో తన తండ్రి జైర్ బోల్సోనారో బాటలోనే పయనించారు. జైర్ బోల్సోనారో కూడా 2022 ఎన్నికలలో తన ఓటమిని అంగీకరించడానికి నిరాకరించారు. వామపక్ష నాయకుడైన లులా గతంలో 2003 నుంచి 2010 వరకు బ్రెజిల్ అధ్యక్షుడిగా పనిచేశారు. నాలుగేళ్ల క్రితం ఆయన మూడోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. ఆదివారం నాటి ఓటింగ్ ప్రక్రియ వివాదాల మధ్య సాగింది. పోలింగ్ కేంద్రాలు మూసివేసే సమయానికి పోలింగ్ సమయాన్ని మరో రెండు గంటల పాటు పొడిగించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఆదేశించారు. పలు రాష్ట్రాల్లో ప్రజలు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడానికి ప్రజా రవాణా సరిగ్గా లేదని లులా కూటమి ఫిర్యాదు చేయడంతో కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. లులా తిరిగి ఎన్నికవవడం లాటిన్ అమెరికాలో తమ ప్రభావాన్ని పెంచుకోవాలనే అమెరికా ఆశలకు గట్టి దెబ్బగా భావిస్తున్నారు. అంతేకాకుండా లాటిన్ అమెరికాలో రైట్ వింగ్ పార్టీల విజయాల పరంపరకు ఇది బ్రేక్ వేసింది. గతంలో కార్మికుడిగా పని చేసిన లులా 1989లో మొదటిసారి అధ్యక్ష బరిలోకి దిగినప్పటి నుంచి బ్రెజిల్ వామపక్ష రాజకీయాల్లో ప్రముఖుడిగా ఎదిగారు. ప్రస్తుతం ఆయన తన రాజకీయ జీవితంలోనే అత్యంత సవాలుతో కూడిన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఆయన కొత్త పదవీకాలం 2027జనవరి 5న ప్రారంభం కానుంది. అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ అసంతృప్తితో పాటు దేశీయంగా, అంతర్జాతీయంగా అనేక సవాళ్ల మధ్య లులా పాలన ప్రారంభం కానుంది. ట్రంప్ నేరుగా ఫ్లావియో బోల్సోనారోకు మద్దతు ఇవ్వనప్పటికీ కొలంబియా, హోండురాస్‌లో గెలిచిన రైట్ వింగ్ అభ్యర్థులకు మద్దతు ఇచ్చారు. 21.3 కోట్ల జనాభా ఉన్న బ్రెజిల్‌లో ఒక సంప్రదాయవాద నాయకుడు అధికారంలో ఉండాలని అమెరికా యంత్రాంగం భావించిందనడంలో సందేహం లేదు. అమెరికా వైట్ హౌస్ లాటిన్ అమెరికాను తన ప్రభావ ప్రాంతంగా భావిస్తుంది. రక్షణ, భద్రత, వాణిజ్యంతో సహా విభిన్న అంశాలపై తమ విధానాలకు మద్దతు ఇచ్చే నాయకులు ఈ ప్రాంతంలో అధికారంలో ఉండాలని ట్రంప్ ప్రభుత్వం కోరుకుంటోంది. డోనల్డ్ ట్రంప్ విదేశాంగ విధానాన్ని మాజీ ట్రేడ్ యూనియన్ నాయకుడైన లులా తీవ్రంగా విమర్శించారు. మరోవైపు బోల్సోనారో వైట్ హౌస్‌లోని తన సైద్ధాంతిక మిత్రుడితో సన్నిహిత సంబంధాలు పెట్టుకుంటామని హామీ ఇచ్చారు. గత ఏడాది కాలంగా బ్రెజిల్‌పై అమెరికా వాణిజ్య సుంకాలు ఇతర ఆంక్షలను విధించింది. మొదటి రౌండ్ ఓటింగ్ తర్వాత లులా తన ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ.. రుణాల మాఫీ, వారాంతాల్లో ఉచిత ప్రజా రవాణా, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం వంటి పలు సంక్షేమ పథకాలను ప్రకటించారు. ప్రస్తుత అధ్యక్షుడు లులా ఓట్లు కొనుగోలు చేస్తున్నారని ఈ చర్యలు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని మరింత దిగజారుస్తాయని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఫ్లావియో బోల్సోనారో తండ్రి జైర్ బోల్సోనారో 2022 అధ్యక్ష ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత తిరుగుబాటుకు కుట్ర పన్నినట్లు గత ఏడాది తేలింది. ప్రస్తుతం ఆయన 27 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్నారు. అనారోగ్య కారణాల వల్ల ఆయనను గృహ నిర్బంధంలో ఉంచారు. వ్యవస్థీకృత నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో పాటు ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించి, పన్నులను తగ్గిస్తానని ఫ్లావియో బోల్సోనారో హామీ ఇచ్చారు. మొదటి రౌండ్ ఫలితాల తర్వాత పెట్టుబడిదారులు బోల్సోనారో వ్యాపార అనుకూల విధానాల పట్ల సానుకూలంగా స్పందించారు. అనేక అవరోధాలు ఎదురైనప్పటికీ లులా సాధించిన విజయం ఆధునిక బ్రెజిల్ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన రాజకీయ నాయకులలో ఒకరిగా ఆయన స్థానాన్ని మరింత సుస్థిరం చేసింది. దాదాపు ఐదు దశాబ్దాల ప్రజా జీవితంలో ఈ విజయం ఆయన రాజకీయ ప్రస్థానంలో ఒక ముఖ్యమైన మైలురాయి. లోహ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేసిన లులా మొదట 2003 నుంచి 2010 వరకు దేశాన్ని పాలించారు. ఆ సమయంలో ఆయన పేదరికాన్ని తగ్గించడంలో సహాయపడే అనేక సంక్షేమ పథకాలను ప్రారంభించారు. ఆ తర్వాత అవినీతి ఆరోపణలపై జైలు జీవితం గడిపారు. నాలుగేళ్ల క్రితం అప్పటి అధ్యక్షుడు జైర్ బోల్సోనారోను ఓడించి రాజకీయాల్లో మళ్లీ కీలకంగా మారారు. ఫ్లావియో బోల్సోనారో ఓటమి దాదాపు దశాబ్దం క్రితం ఆయన తండ్రి ప్రారంభించిన తీవ్ర ప్రజాకర్షక (రాడికల్ పాపులిస్ట్) రాజకీయ ఉద్యమానికి పెద్ద దెబ్బ. బ్రెజిల్ రాజకీయాల్లో ఈ ఉద్యమం ప్రస్తుతం రైట్ వింగ్‌లో అత్యంత ప్రభావవంతమైన వర్గంగా మారింది. చమురు నిల్వలతో పాటు ప్రపంచంలోనే రెండో అతిపెద్ద అరుదైన ఖనిజాల (రేర్ ఎర్త్ మినరల్స్) నిల్వలు ఉన్న దేశం బ్రెజిల్. దక్షిణ అమెరికాలోని ప్రధాన దేశాలలో రైట్ వింగ్ నాయకుడు అధికారంలో లేని ఏకైక దేశం బ్రెజిల్ మాత్రమే. లులా చైనాకు అనుకూలమైన వైఖరి గల నాయకుడిగా పేరుపొందారు. ఫ్లావియో బోల్సోనారో బ్రెజిల్‌ను అమెరికాకు మరింత దగ్గర చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో అమెరికా జోక్యంపై లులా గతంలో హెచ్చరించారు. బ్రెజిల్ "ఎప్పటికీ ఎవరికీ లొంగి ఉండదని" స్పష్టం చేశారు. లులా విజయం వైట్ హౌస్‌కు నిరాశ కలిగించినప్పటికీ పర్యావరణ కార్యకర్తలు మాత్రం దీనిని స్వాగతించారు. బోల్సోనారో గెలిస్తే బ్రెజిల్‌లోని శక్తివంతమైన వ్యవసాయ, మైనింగ్ రంగాలు మరింత బలం పుంజుకుంటాయని వారు భయపడ్డారు. జైర్ బోల్సోనారో అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అమెజాన్ అడవుల నరికివేత, కార్చిచ్చుల రికార్డులను వారు గుర్తుచేశారు. జూనియర్ బోల్సోనారో అధికారంలోకి వస్తే పర్యావరణ నిబంధనలు సడలిపోయే ప్రమాదం ఉందని తద్వారా ఈ కీలక పర్యావరణ వ్యవస్థకు మరింత నష్టం జరుగుతుందని వారు వాదించారు. ఈ ఎన్నికల్లో బోల్సోనారోకు చెందిన లిబరల్ పార్టీ పెద్ద ఎత్తున ఆధిక్యం సాధించినప్పటికీ, లూలాకు చెందిన వర్కర్స్ పార్టీ మొదటి రెండో రౌండ్ ఓటింగ్ మధ్య భారీ ర్యాలీలు నిర్వహించి పార్టీకున్న బలమైన క్షేత్రస్థాయి మద్దతును నిరూపించుకుంది. ఎన్నికలకు ముందు లులా ఈ పోటీని "బ్రెజిల్‌కు ఒక మలుపు" అని అభివర్ణించారు. సరికొత్త పాలనా విధానం ద్వారా బ్రెజిల్‌లోని పరస్పర విరుద్ధమైన రాజకీయ సిద్ధాంతాల మధ్య ఉన్న అంతరాన్ని పూడుస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎన్నికలకు ముందు వాట్సాప్‌లో జరిగిన లైవ్ బ్రాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ దేశం ఇకపై ఎప్పటికీ పాతపద్ధతిలో ఉండబోదని చెప్పారు. కొత్త తరహా పాలన గురించి ఆయన పూర్తి వివరాలు వెల్లడించనప్పటికీ ప్రతి ఒక్కరికీ అవకాశాలు ఉండే ప్రజల అవసరాలకు అనుగుణంగా విధానాలు సాగే మరింత న్యాయబద్ధమైన దేశం కోసం తాను పోరాడుతూనే ఉంటానని నొక్కి చెప్పారు. అయితే, పార్లమెంట్‌లో తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్న లులాకు తన గత మూడు పర్యాయాల కంటే ఈ నాలుగో పర్యాయం మరింత కష్టతరమైన సవాలుగా మారే అవకాశం ఉంది.



జ్ఞానేశ్ జైలుకే..


మేము అంగీకరించం. విద్వేషం వద్దు" అని రాహుల్ గాంధీ అన్నారు. "వరుసలోని చివరి వ్యక్తి గొంతుక కూడా మనకు అత్యంత ముఖ్యమైనదని గాంధీజీ చెప్పారు, మేము కూడా సరిగ్గా అదే చెబుతున్నాము. ఆ గొంతు హిందువులదైనా, ముస్లింలదైనా, సిక్కులదైనా, క్రైస్తవులదైనా.. దళితుల- ఆదివాసులదైనా, మహిళలదైనా, వికలాంగులదైనా సరే, మనం దానిని కాపాడాలి. మనం ప్రతి ఒక్కరినీ కాపాడాలి, ద్వేషాన్ని నిర్మూలించాలి.
మాకు కావలసిన హిందుస్థాన్. రైతుల కలలు నెరవేరాలి. యువతకు ఉపాధి లభించాలి. కేవలం ఇద్దరు-ముగ్గురు వ్యక్తుల చేతుల్లో వ్యవస్థలున్న దేశం



మాకు వద్దు. అన్ని సంస్థలపై అదానీకి నియంత్రణ ఉండే హిందుస్థాన్ మాకు వద్దు. మేము దీనిని జరగనివ్వం, జ్ఞానేష్ కుమార్‌ను తొలగించడంతోనే మొదటి అడుగు మొదలవుతుందని అన్నారు.
గతంలో విపక్షాలను భయపెట్టేందుకు సీబీఐ, ఈడీ, ఐటీలను వాడుకున్న బీజేపీ, ఇప్పుడు వాటితో పనిజరగకపోవడంతో ఏకంగా ఎన్నికల సంఘాన్ని వాడుకుంటోందని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఆరోపించారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండీ కూటమి చేపట్టిన 'చలో ఢిల్లీ' సభలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను మోదీ, అమిత్ షాలు కాపాడుతున్నారని, ఆయన కోసం ఎంతోమందిని జైలులో పెడుతున్నారని ఆరోపించారు. సీఈసీని అడ్డుపెట్టుకునే బీజేపీ పలు రాష్ట్రాల ఎన్నికల్లో గెలిచిందని విమర్శించారు. దేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకు మోదీని సాగనంపాలని పిలుపునిచ్చిన ఖర్గే, "మోదీ హటావో దేశ్ బచావో" అని నినదించారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనే తపన దేశంలోని అందరిలో కనిపిస్తోందని సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ పేరుతో బీజేపీ ప్రజలను మోసం చేస్తోందని, యూపీలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఒక్క ఉత్తర్‌ప్రదేశ్‌లోనే 1.17 కోట్ల మంది ఓట్లను తొలగించారని ఆరోపించిన ఆయన, బీజేపీ ప్రజల మద్దతుతో కాకుండా ఎన్నికల సంఘం సహకారంతోనే గెలుస్తోందని మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో వ్యతిరేక ఓట్లను తొలగించి అనుసరించిన విధానాన్నే దేశమంతా అమలు చేయాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. యూపీ ఉపఎన్నికల్లో బీజేపీ ఎన్నో అక్రమాలకు పాల్పడిందని, ప్రజలను భయపెట్టి ఓటు వేయకుండా చేశారని అఖిలేశ్ ఆరోపించారు. మహాభారతంలో శకుని పాత్రను సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పోషిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాముడి గుడి విరాళాలను సైతం బీజేపీ చోరీ చేసిందని ఆరోపించిన అఖిలేశ్, బీజేపీ పతనం యూపీ ఎన్నికలతోనే ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు.బంగాల్‌లో ఎన్నికల వ్యవస్థను, అధికార యంత్రాంగాన్ని బీజేపీ హైజాక్ చేసి పూర్తిగా ఓట్ల చోరీకి పాల్పడిందని తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. బీజేపీ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగబద్ధ సంస్థలను లూటీ చేస్తోందని ఆమె మండిపడ్డారు. ముందుగా జ్ఞానేశ్‌ను సాగనంపితేనే ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోగలమని స్పష్టం చేసిన ఆమె, రామ్‌లీలా మైదానం వేదిక నుంచే 'బీజేపీ హటావో' ప్రతిజ్ఞ తీసుకోవాలని పిలుపునిచ్చారు. మరోవైపు, పేదలు, మైనార్టీలకు ఓట్లు లేకుండా చేయాలని బీజేపీ చూస్తోందని పీడీపీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ ఆరోపించారు. గత ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిస్తే, రాజ్యాంగాన్ని మార్చాలని చూశారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాన్ని మహాభారతంతో పోల్చారు ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్. ఇది దేశ ఓటర్లకు, 'మోసగాళ్లకు' మధ్య జరుగుతున్న యుద్ధమని ఆయన అభివర్ణించారు. సాధారణంగా రామ్‌లీలా ప్రదర్శనలకు వేదికయ్యే ఆ మైదానంలో, ఇప్పుడు ప్రతిపక్షాలు 'ఓట్ల దొంగల'కు వ్యతిరేకంగా ఒక 'మహాభారతాన్ని' తలపెట్టాయని ఆయన పేర్కొన్నారు. "శకుని ఎవరో మీకు తెలుసు కదా. ఇప్పుడు ఆ శకుని తన ఆట ఆడుతున్నాడు, మనం కురుక్షేత్రంలో పోరాడాల్సి ఉంది. శకుని పాచికలు విసిరినప్పుడు, అందులో మోసం చేశాడు. అసలు ఆ శకుని ఎవరో అందరికీ తెలుసు" అని తేజస్వీ అన్నారు. "జ్ఞాను (ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞాను కుమార్) మోదీకి ఒక 'నమూనా' (బంటు). ఆయనపై దేశద్రోహం కేసు నమోదు చేసి జైలుకు పంపాలి, అప్పుడే భవిష్యత్తులో ఎవరూ ప్రజాస్వామ్యాన్ని కాలరాయడానికి సాహసించరు" అని తేజస్వీ యాదవ్ అన్నారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని 'దో నంబరీ సర్కార్' (అక్రమాలకు పాల్పడే ప్రభుత్వం) అని పేర్కొన్న ఆయన, ప్రధాని మోదీని 'దస్ నంబరీ పీఎం' (పెద్ద మోసగాడు) అని విమర్శించారు.

13.5 కోట్ల ఓట్లు గల్లంతు..

రానున్న రోజుల్లో మరో 20 కోట్ల ఓట్లను తొలగించే ప్రమాదం పొంచి ఉందని సంచలన ఆరోపణలు చేశారు. కేంద్ర పాలకులు ప్రధానంగా పేద ప్రజల ఓట్లనే లక్ష్యంగా చేసుకుని తొలగిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నేతలంతా "ఓటు బచావో, దేశ్ బచావో" బ్యానర్లతో భారీ ఎత్తున నిరసన చేపట్టారు. ఓటర్ల జాబితాల సవరణ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (పేరుతో జరుగుతున్న ఓట్ల గల్లంతుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకం ప్రకారమే అర్హులైన పౌరుల ఓట్లను తొలగిస్తున్నారని



ఆరోపిస్తూ.. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (జ్ఞానేష్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని విపక్ష కూటమి నేతలు గట్టిగా డిమాండ్ చేశారు. గతంలో శ్రీమంతులు, ఉన్నతవర్గాలకు ఓటు హక్కు ఉండాలని వాదించారు. అంబేడ్కర్ దళితులు, గిరిజనులు, మహిళలు, యువతకు ఓటు హక్కు కల్పించారు. ప్రజాప్రతినిధులను ఎన్నుకుని ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే చర్యలు చేపట్టారు. జనాభా పెరిగిన మేరకు ఓటు హక్కు కల్పిస్తూ వచ్చారు. మూడోసారి 400 సీట్లు వస్తే రాజ్యాంగం రద్దు, రిజర్వేషన్లు తొలగించాలని కుట్ర చేశారు. ఓటు అనే ఆయుధాన్ని మోదీ తొలగిస్తారని బీజేపీని ప్రజలు ఓడించారు. ఆనాటి నుంచి దళితులు, గిరిజనులు, ఆదివాసీలపై మోదీ కక్ష పెంచుకున్నారు. జ్ఞానేశ్ కుమార్‌ను సీఈసీగా చేసి పునాది లాంటి ఓటును తొలగించే యత్నం. ఇప్పటివరకు 13.5 కోట్ల ఓట్లను తొలగించారని అన్నారు. ఢిల్లీలో ప్రధాని మోదీ కుర్చీ కాపాడేందుకు పేదల ఓట్లు తొలగించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. రాంలీలా మైదానంలో నిరసన తెలిపేందుకు దేశ నలుమూలల నుంచి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ గళం వినిపించేందుకు ఢిల్లీ రావడానికి రైళ్లు ఇవ్వకుండా కుట్ర చేశారని విమర్శించారు. రైళ్లను ఆపినా తెలంగాణ నుంచి ఢిల్లీకి వచ్చి కదంతొక్కిన వేలాది మందిని ఆపారా? ప్రశ్నించారు. తెలంగాణ గళం, బలం ముందు మోదీ, అమిత్‌షా, జ్ఞానేశ్ తలవంచక తప్పలేదని వెల్లడించారు.
ఢిల్లీలో ఇండియా కూటమి నిర్వహిస్తున్న ఓట్ బచావో దేశ్ బచావో మహా ర్యాలీకి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా తరలివస్తున్నారు. తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు,కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. తెలంగాణ భవన్ నుంచి పలువురు నేతలు, కార్యకర్తలు రామ్‌లీలా మైదానానికి ర్యాలీగా వెళ్లారు.

నేడు హైదరాబాద్‌కు
అమిత్‌షా..



విపక్షాల వైఖరిని ఎండగట్టేందుకు, ప్రజాస్వామ్య వ్యవస్థల రక్షణ నినాదంతో హైదరాబాద్‌ను వేదికగా చేసుకొని ఈ కార్యక్రమాన్ని పలకరించనున్నారు. దక్షిణాదిలో పార్టీ విస్తరణతో పాటు కాంగ్రెస్ విమర్శలను నేరుగా ప్రజల్లోనే తిప్పికొట్టాలన్న హైకమాండ్ ఆదేశాల మేరకు అమిత్‌షా స్వయంగా రంగంలోకి దిగారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకోనున్న కేంద్ర మంత్రి అమిత్‌షా, తొలుత నగరంలోని చారిత్రక చార్మినార్ వద్ద ఉన్న శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం బేగంపేటలోని ఐటీసీ కాకతీయ హోటల్‌లో భోజన విరామం తీసుకొని, పార్టీ రాష్ట్ర ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహించి తాజా రాజకీయ పరిస్థితులు, వ్యూహాలపై చర్చిస్తారు. సాయంత్రం బషీర్‌బాగ్‌లోని నిజాం కళాశాల మైదానం సమీపంలో ఉన్న బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం 'మహా పాదయాత్ర' లాంఛనంగా ప్రారంభం కానుంది. అబిడ్స్, గన్‌ఫౌండ్రి ప్రధాన రహదారుల గుండా సాగే ఈ యాత్ర మొజాంజాహీ మార్కెట్ చౌరస్తా వద్దకు చేరుకుని ముగుస్తుంది. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ వేదికపై నుంచి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కేంద్ర బొగ్గు-గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సహ ముఖ్యనేతలు సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ పాదయాత్రకు గ్రేటర్ హైదరాబాద్ పరిధితో పాటు ఉమ్మడి జిల్లాల నుంచి భారీ సంఖ్యలో శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చే అవకాశముండటంతో విస్తృత బందోబస్తు చర్యలు చేపట్టారు. పర్యటన మార్గంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు, ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా నిజాం కాలేజ్, బషీర్‌బాగ్, అబిడ్స్, ఎంజే మార్కెట్ మార్గాల్లో వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ మళ్లింపులు విధించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం వందలాది మంది పోలీసులతో బందోబస్తు మోహరించారు. దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపుతున్న విపక్షాల ఆందోళనలకు అమిత్‌షా హైదరాబాద్ వేదికగా ఎలాంటి సమాధానం ఇస్తారన్న అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

వందే భారత్ స్లీపర్ రైలు ప్రారంభం..

వ్యక్తం చేశారు. రెండు ప్రధాన నగరాల మధ్య ఈ రైలు ప్రయాణం ఒక గేమ్ ఛేంజర్ అని ఆయన అభివర్ణించారు. ఈ సర్వీసు ద్వారా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ప్రాంతాల ప్రజలకు, ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు, యువతకు అత్యంత వేగవంతమైన, సౌకర్యవంతమైన రవాణా సదుపాయం లభిస్తుందని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. సాధారణంగా ఈ మార్గంలో ఇతర రైళ్లకు 22 గంటలకు పైగా సమయం పడుతుండగా, వందే భారత్ కేవలం 16 గంటల్లోనే గమ్యస్థానానికి చేరుస్తుంది. ఈ రైలు రెగ్యులర్ సర్వీసులు నవంబర్ 2న ముంబై నుంచి, నవంబర్ 3న బెంగళూరు నుంచి ప్రారంభం కానున్నాయి. వారానికి ఆరు రోజుల పాటు ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. బెంగళూరు నుంచి సోమవారం, ముంబై నుంచి మంగళవారం రైలు రాకపోకలు ఉండవు.రైలు నంబర్ 27652 బెంగళూరులో రాత్రి 7:45 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11:55 గంటలకు ముంబై సీఎస్ఎంటీ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నంబర్ 27651 ముంబైలో రాత్రి 8:10 గంటలకు బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 12:00 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. మొత్తం 16 అత్యాధునిక కోచ్‌లతో రూపొందించిన ఈ రైలులో ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ బెర్తులు ఉన్నాయి. మార్గమధ్యంలో అనంతపురం, గుంతకల్, రాయచూర్, యాద్గిర్, కలబురగి, సోలాపూర్, పూణే, కళ్యాణ్ స్టేషన్లలో హాల్టింగ్‌లు కల్పించారు. ఐటీ హబ్ బెంగళూరు, ఆర్థిక రాజధాని ముంబై మధ్య ఈ నైట్ జర్నీ ప్రయాణికులకు గొప్ప ఊరటనివ్వనుంది.

ఫోన్ ట్యాపింగ్ కేసులో పెను సంచలనం..

అంతేకాకుండా పాత ఎఫ్ఐఆర్‌లో లేని మరో ఆరు సెక్షన్లను అదనంగా చేర్చడం ఈ వ్యవహారంలో ఇప్పుడు తీవ్ర ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కేసు వెనుక ఉన్నది సిద్దిపేటకు చెందిన గాదగోని చక్రధర్‌గౌడ్ చేసిన ఫిర్యాదు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన ఫోన్‌తో పాటు తన భార్య ఫోన్‌ను కూడా అక్రమంగా ట్యాప్ చేశారని ఆయన ఆరోపించారు. తన కుటుంబ సభ్యుల ఫోన్లపైనా నిఘా పెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు 2024 డిసెంబర్ 1వ తేదీన హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీసులను ఆశ్రయించారు. ఆయన ఫిర్యాదు ఆధారంగా అప్పట్లో క్రైమ్ నంబర్ 1205/2024 కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ సమయంలో ఈ కేసులో హరీశ్‌రావును ఏ1గా.. అప్పటి మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును ఏ2గా పేర్కొన్నారు. అయితే ఈ కేసు న్యాయపరమైన పరిణామాలను కూడా ఎదుర్కొంది. హరీశ్‌రావు హైకోర్టును ఆశ్రయించగా.. అక్కడ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. అనంతరం చక్రధర్‌గౌడ్ సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ.. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సమర్థించినట్లు అందుబాటులో ఉన్న సమాచారం చెబుతోంది. తాజాగా ఈ కేసును పంజాగుట్ట పోలీస్ స్టేషన్ నుంచి సిద్దిపేట వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. అక్కడ పోలీసులు క్రైమ్ నంబర్ 496/2026తో కొత్తగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పాత కేసులో పేర్కొన్న సెక్షన్లకు అదనంగా ఆరు సెక్షన్లను చేర్చినట్లు సమాచారం. వాటిలో ఐపీసీ 419, 420, 467, 406 సెక్షన్లతో పాటు ఐటీ యాక్ట్ కింద 66జ, 66ణ సెక్షన్లు ఉన్నాయి. ఈ సెక్షన్లు వ్యక్తిగత గుర్తింపును దుర్వినియోగం చేయడం, మోసం, ఫోర్జరీ, నమ్మకద్రోహం, కంప్యూటర్ సంబంధిత గుర్తింపు దుర్వినియోగం, ఆన్‌లైన్ మోసాలకు సంబంధించిన అంశాలను కలిగి ఉంటాయి. కొత్త ఎఫ్ఐఆర్‌లోనూ తన్నీరు హరీశ్‌రావు పేరును ఏ1గా, మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు పేరును ఏ2గా పేర్కొన్నట్లు సమాచారం. వీరితో పాటు మరికొందరి పేర్లు కూడా నిందితుల జాబితాలో ఉన్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు ఇప్పుడు సిద్దిపేటకు బదిలీ కావడం, కొత్త క్రైమ్ నంబర్‌తో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం, అదనపు సెక్షన్లు చేర్చడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ముఖ్యంగా హరీశ్‌రావు పేరు ఏ1గా ఉండటంతో బీఆర్ఎస్ వర్గాల్లో ఈ పరిణామంపై ఆసక్తి నెలకొంది. ఇక ఈ కేసులో తదుపరి పోలీసుల చర్యలు ఎలా ఉండబోతున్నాయన్నది కీలకంగా మారింది. ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభిస్తాయి.. ఎవరెవరిని విచారణకు పిలుస్తారు.. న్యాయపరంగా ఈ కేసు ఎలాంటి మలుపులు తీసుకుంటుంది అనే అంశాలపై ఉత్కంఠ నెలకొంది.

జర్మనీలో జెన్ జెడ్ విధ్వంసకాండ..

యూరప్‌లో యువత నేతృత్వంలో కొనసాగుతున్న నిరసనలు ఇప్పుడు జర్మనీని కూడా కుదిపేస్తున్నాయి. ద్రవ్యోల్బణం, పెరుగుతున్న జీవన వ్యయం, విద్యా రంగంలో నిధుల కొరత, ప్రభుత్వ ఖర్చుల కోతలు, తప్పనిసరి సైనిక సేవకు వ్యతిరేకంగా యువత చేపట్టిన ఆందోళనలు పలు నగరాల్లో హింసాత్మకంగా మారాయి. ముఖ్యంగా జర్మనీ ఆర్థిక కేంద్రం ఫ్రాంక్‌ఫర్ట్‌లో శనివారం (అక్టోబర్ 31) అర్ధరాత్రి తర్వాత పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆందోళనకారులు పలు దుకాణాల అద్దాలను ధ్వంసం చేసి, వస్తువులను దోచుకున్నారు. బెర్లిన్, కొలోన్, హాంబర్గ్ నగరాల్లోనూ నిరసనకారులు, పోలీసుల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఫ్రాంక్‌ఫర్ట్‌లోని ప్రధాన షాపింగ్ వీధిలో అల్లర్లు చెలరేగడంతో పోలీసులు పలు ప్రాంతాలను మూసివేశారు. దుకాణాల అద్దాలు పగలగొట్టడంతో పాటు క్రీడా బూట్లు సహా పలు వస్తువులను నిరసనకారులు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు వెల్లడించారు. అత్యవసర సేవల సిబ్బందిపై రాళ్లు, సీసాలు, బాణసంచా విసిరినట్లు తెలిపారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు వాటర్ కెనాన్లు ప్రయోగించారు. ఈ ఘర్షణల్లో 27 మంది పోలీసు అధికారులు గాయపడగా, పలువురిని అరెస్టు చేశారు. ఒక ఆయుధాల దుకాణం అద్దాలు ధ్వంసం చేసిన ఘటనలో అనుమానితుడిని అదుపులోకి తీసుకుని రెండు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.బెర్లిన్‌లో భారీ నిరసనల అనంతరం జరిగిన ఘర్షణల్లో 27 మంది పోలీసు అధికారులు గాయపడ్డారు. 56 మందిని పోలీసులు తాత్కాలికంగా అదుపులోకి తీసుకున్నారు. హాంబర్గ్‌లో నల్ల దుస్తులు ధరించిన నిరసనకారులు బాణసంచా కాల్చడంతో పాటు బారికేడ్లకు నిప్పు పెట్టారు. ఈ ఘటనలకు సంబంధించి 120 మందిని అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

కొమురం భీమ్ స్ఫూర్తితో కలిసి కట్టుగా ముందుకు

ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్
బజార్ హత్నూర్ లో కొమ రంభీం విగ్రహావిష్కరణ

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 1,(ప్రజా జ్యోతి):
జల్, జంగల్, జమీన్ నినా దం తో ఆదివాసీ గిరిజనుల విముక్తి కోసం నిజాం సర్కా ర్ తో విరోచితంగా పోరాడి అమరుడైన కొమురం భీమ్ స్ఫూర్తితో అందరం కలిసి క ట్టుగా ముందుకు సాగుదా మని ఆదిలాబాద్ ఎంపీ గో డం నగేష్ పిలుపు నిచ్చారు. ఆదివారం బజార్ హత్నూర్ మండల కేంద్రంలో గిరిజను ల ఆరాధ్య



దైవం జల్, జంగ ల్, జమీన్ నినాదంతో గిరిజ నుల్లో చైతన్యం తెచ్చిన కొ మరం భీమ్ నూతన విగ్రహా న్ని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి. నగేష్ ఆవిష్క రించారు. గిరిజనులు సాం ప్రదాయ నృత్యాలతో ఆట పాటలుఆడుతూ పాడుతూ ఎంపీని ఘణంగా ఆహ్వానం పలికి విగ్రహావిష్కరణ చేశా రు.అనంతరం ఏర్పాటు చే సిన కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ కుమరం భీం స్ఫూర్తితో అందరూ కలసి కట్టుగా ముందుకు వెళదా మని అన్నారు.ఈ కార్యక్ర మంలో బిజెపి రాష్ట్ర కౌన్సి ల్ మెంబర్ తాటిపల్లి గంగా ధర్ రావు, మాజీ రైల్వే బో ర్డు మెంబర్ గుండ్ల వెంకట రమణ, ఇచ్చోడ సర్పంచ్ జ లై జాకు, నాయకులు అ ల్కా గణేష్, పాక్స్ చైర్మెన్ వెంకన్న, మాజీ జడ్పీటీసీ కొత్త శంకర్, నానం రమణ తో పాటు మండల ఆదివా సి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వంత గూటికి కమిటివాడ సర్పంచ్ ఉపసర్పంచ్, గ్రామ స్తులు

భీంపూర్, నవంబర్ 1,(ప్రజా జ్యోతి) :
ఇటీవల తెరాస లో చేరిన భీంపూర్ మండలంలోని కంటివాడ గ్రామ సర్పంచ్ మడావి మాధవ్, ఉపసర్పం చ్ మడావి మంతు తిరిగి స్వంత గూటి అయినా బీజే పీలో చేశారు. ఈ మేరకు ఆ దిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ వారిని



సాధారణంగా ఆహ్వానించి బీజేపీ పార్టీ కండువా వేశా రు.వారితో కలిసి లింగు ప టేల్, మరప ప్రవీణ్, జెంగు, మహేందర్, తుల్సిరామ్, ప్ర భాకర్, అవినాష్, ఇంకా 30 మంది బీజేపీ లో చేరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు తాంసీ మాజీ జడ్పీటీసీ తాటిపల్లి గంగాధ ర్ రావు తదితరులు పాల్గొ న్నారు.

వీడియో జర్నలిస్టుఅకాల మృతికి ఘన నివాళి.

దండేపల్లి,నవంబర్ 01(ప్రజాజ్యోతి) :
లక్సెటిపేట సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో దండేపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో వీడియో జర్నలిస్టుగా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పులిపాక శ్రీనివాస్ సంతాప సభను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు స్థానిక జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు హాజరై శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ



సందర్భంగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని, వృత్తి పట్ల ఆయన చూపిన అంకిత భావాన్ని గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బండి రవి గౌడ్, లక్సెట్టిపేట సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి నిజాముద్దీన్ లు మాట్లాడుతూ కొలిపాక శ్రీనివాస్ ఎల్లప్పుడూ ప్రజల సమస్యలను, స్థానిక వార్తలను ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా నిబద్ధతతో ప్రజల ముందుకు తీసుకువచ్చా రని కొనియాడారు. ఎంతో చురుగ్గా పనిచేసే శ్రీనివాస్ అకాల మృతి మీడియా రంగానికి, ముఖ్యంగా స్థానిక జర్నలిస్టు లోకానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దండేపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు, లక్సెటిపేట సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు. ఫోటో రైటప్ : శ్రీనివాస్ చిత్ర పటానికి నివాళ్ళర్పిస్తున్న జర్నలిస్టులు..

చైర్మన్ ఏకపక్ష నిర్ణయం సరికాదు ఈనెల 5నే పూర్తిస్థాయి సమావేశంలో చర్చించుకుందాం

హిందూ ఉత్సవ సమితి సభ్యులవెల్లడి

ఖానాపూర్ నవంబర్ 1 (ప్రజా జ్యోతి)
ఖానాపూర్ హిందూ ఉత్సవ సమితికి చెందిన



సమావేశం అక్టోబర్ 28న స్థానిక సాయిబాబా ఆలయంలో నిర్వహించి కేవలం జమా ఖర్చులు చూసుకునే సమావేశాన్ని స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ భర్త అంకం మహేందర్ పలువురు సమక్షంలో చూసుకొని సంతృప్తి చెందా మనడం సమంజసం కానీ అదే సమావేశంలో హిందు ఉత్సవ సమితి కార్యవర్గానికి తెలపకుండా తమకు కావాల్సిన వ్యక్తులతో తిరిగి అధ్యక్షుని ఎన్నుకున్నట్లు ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం సరికాదని హిందూ ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు కార్యదర్శి శెట్టి శమ్మోహన్రావు తో పాటు సభ్యులు తుమ్మలపల్లి లక్ష్మణ్ జోగు రాజేశ్వర్ తోట హనుమంతు భవాని రాజేశ్వర్ సింగ్ ప్రవీణ్ సింగు లక్ష్మీనారాయణ షికారి లోకేష్ కస్తూరి మహేందర్ బాలసంకుల రాజేందర్ కౌన్సిలర్లు రాజురా సత్యం నిమ్మల రమేష్ నాయకులు మేష సతీష్ నాయని సంతోష్ సమక్షంలో స్థానిక లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో ని విలేకరుల సమావేశంలో ఆరోపించారు ఖానాపూర్ తిమ్మాపూర్ విడిసి అధ్యక్షులు బుధవారం సమావేశంలో ఒకరకంగా శనివారం సమావేశంలో ఒక రకంగా మాట్లాడడం సరికాదని అన్నారు బుధవారం శుక్రవారం రెండుసార్లు జరిగిన సమావేశానికి మున్సిపల్ చైర్పర్సన్ భర్త అంకం మహేందర్ హాజరు కాకపోగా శనివారం తమ ఇంట్లో గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు వీడిసి అధ్యక్షులను కలుపుకొని తాము ఎన్నుకున్న అధ్యక్షుడే ఉంటారని ప్రకటించడం తప్పన్నారు కమిటీలను ఏర్పాటు చేసుకోవడం పట్టణంలోని పలు సంఘాల పలు సంస్థల బాధ్యతని అయితే ప్రథమ పౌరులుగా ఉన్న వారిని గౌరవాధ్యక్షులుగా తామే ఎన్నుకుంటాం తప్ప కమిటీని చైర్పర్సన్ ఎన్నుకోలేరని స్పష్టం చేశారు తను ఉత్సవ సంస్థతో పాటు వివిధ ఆలయాలకు సంబంధించిన ఆభరణాలు లెక్కలు చూపిస్తాం అన్న సమయంలో చైర్పర్సన్ భర్త రాకపోవడం వల్లే చూపించలేకపోయామని చివరి నవంబర్ 5 తేదీన జరిగే సర్వజన సమావేశానికి హాజరై అప్పుడే అన్ని తేల్చుకో వాలని అల్లాడి వెంకటేశ్వర్లు, విలేకరుల సమావేశంలో పాల్గొన్న వారంతా ముక్తకంఠంతో తెలిపారు హిందూ ఉత్సవ సమితికి పార్టీల ముద్రను చైర్పర్సన్ భర్త అంకం మహేందర్ వేస్తున్నారని హిందూ ఉత్సవ సమితిలో అన్ని పార్టీలకు చెందిన వ్యక్తులతో పాటు హిందూ యువకులు పాల్గొనే హక్కు ఉందని అయితే ఏకపక్ష నిర్ణయం సరికాదని హితవు పలికారు 5న జరిగే సర్వజన సమావేశానికి హాజరై అక్కడే అన్ని విషయాలు తేల్చుకోవాల్సిన బాధ్యత ప్రథమ పౌరులుగా చెప్పబడుతున్న వ్యక్తులు గమనించి హాజరై తీరాలని ఉత్సవ సమితి నాయకులు అల్లాడి వెంకటేశ్వర్లు శెట్టి షా మోహన్ రావు లు అన్నారు,

దశాబ్దం గడిచినా.. కార్యాలయాలకు భవనాలు కొరత...

మంచిర్యాలరూరల్ నవంబర్01(ప్రజాజ్యోతి):
మంచిర్యాల జిల్లా ఏర్పడి దశాబ్ది కాలం గడుస్తున్నా జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖలకు ఇప్పటికీ సొంత కార్యాలయ భవనాలు అందుబాటులోకి రాకపోవడం మారింది.ఇటీవల కార్యాలయ భవన నిర్మాణానికి భూమి సేకరించినట్లు సమాచారం.కానీ నిర్మాణ పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయో,భవనం ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో స్పష్టత లేదు.



గమనార్హం.2016 అక్టోబర్ 11న 18 మండలాలు,రెండు రెవెన్యూ డివిజన్లతో మంచిర్యాల జిల్లా ఏర్పాటైంది.జిల్లా ఏర్పాటై పది సంవత్సరాలు పూర్తయినప్పటికీ కొన్ని ప్రభుత్వ శాఖలు అరకొర వసతుల మధ్య విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది.మరికొన్ని శాఖలు సింగరేణి క్వార్టర్లు,ఇతర ప్రభుత్వ భవనాల్లో కొనసాగుతున్నాయి.

--క్వార్టర్లోనే సిడిపిఓ కార్యాలయం:
మంచిర్యాల సిడిపిఓ (చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్)సంబంధించిన కార్యాలయం ఎంసిసి సిమెంట్ సంస్థకు చెందిన ఓ క్వార్టర్లో కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.కార్యాలయం చుట్టూ పిచ్చి మొక్కలు,అపరిశుభ్ర వాతావరణం ఉండటంతో అధికారులు,సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం.కార్యాలయానికి చేరుకోవాలంటే సుమారు రెండు కిలోమీటర్ల మేర నడవాల్సిన దుస్థితి నెలకొంది.

--సింగరేణి క్వార్టర్స్లో తహసీల్దార్ కార్యాలయం:
నస్పూర్ మండల తహసీల్దార్ కార్యాలయం సైతం సింగరేణి ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్ క్వార్టర్లలో కొనసాగుతున్న పరిస్థితి ఉంది.దీంతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలు కార్యాలయానికి చేరుకోవడానికి సుమారు మూడు కిలోమీటర్ల మేర ఆటోలు ఆశ్రయించాల్సి రావడం లేదా కాలినడకన వెళ్లాల్సి రావడం ఇబ్బందికరంగా మారింది.ప్రభుత్వ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండాల్సినప్పటికీ,దూర ప్రాంతంలో కొనసాగుతుండటంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు.

--ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్డీఓ కార్యాలయం:
మంచిర్యాల రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం సైతం ప్రస్తుతం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొనసాగుతున్న దుస్థితి,రెవెన్యూ డివిజన్కు సంబంధించిన కీలకమైన కార్యాలయం సొంత భవనం లేక మరో భవనంలో కొనసాగడం చర్చనీయాంశంగా



--బాలుర పాఠశాలలో విద్యాశాఖ కార్యాలయం:
మంచిర్యాల మండల విద్యాధికారి కార్యాలయానికి సైతం సొంత భవనం లేకపోవడంతో బాలుర పాఠశాలలోని ఓ గదిలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది.పాఠశాల భవనంలోనే కార్యాలయం కొనసాగుతుండటంతో విద్యాశాఖ అధికారులకు,సిబ్బందికి ఎలాంటి వసతులు అందుబాటులో ఉన్నాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

--అధికారులకు కార్యాలయాలు లేక..
ప్రజలకు సేవల్లో ఇబ్బందులు!:
జిల్లా ఏర్పాటై పదేళ్లు పూర్తయినా వివిధ ప్రభుత్వ శాఖలకు అవసరమైన కార్యాలయ భవనాలు అందుబాటులోకి రాకపోవడం పాలనా పరంగా చర్చనీయాంశంగా మారింది.కార్యాలయాల కొరత కారణంగా అధికారులు,సిబ్బంది విధుల నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కొంటుండగా,వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలు కూడా అసౌకర్యానికి గురవుతున్నారు.జిల్లా ఇన్చార్జి మంత్రి,జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించి సొంత భవనాలు లేని ప్రభుత్వ శాఖలను గుర్తించాలి.ఆయా శాఖలకు అవసరమైన స్థలాలను కేటాయించి నూతన కార్యాలయ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.జిల్లా స్థాయి పాలనకు అవసరమైన మౌలిక వసతులను కల్పించి అధికారులు, సిబ్బంది సౌకర్యవంతంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మటన్ షాపుల్లో పంచాయతీ అధికారుల తనిఖీలు

లైసెన్సులు, మేకల ఆరోగ్య ధ్రువీకరణ పత్రాల పరిశీలన
ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

ఆసిఫాబాద్ నవంబర్ 1 ప్రజా జ్యోతి
ప్రజారోగ్య పరిరక్షణ, పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత



నిస్తూ ఆసిఫాబాద్ మండలం లోని రాజంపేట గ్రామపంచాయతీ పాలకవర్గం మటన్ షాపుల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. పాలకవర్గం ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి జె. సాయికృష్ణ, బిల్ కలెక్టర్ నాగేందర్, సిబ్బంది గ్రామంలోని మాంసం విక్రయ కేంద్రాలను సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపుల లైసెన్సులు, మేకలకు సంబంధించిన ఆరోగ్య ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. మాంసం విక్రయాలకు అవసరమైన అనుమతులు, ధ్రువీకరణ పత్రాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. మాంసం విక్రయ కేంద్రాల వద్ద పరిశుభ్రత పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని వ్యాపారులకు సూచించారు. ప్రజారోగ్యానికి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధితో పాటు పారిశుద్ధ్యం, ప్రజారోగ్య పరిరక్షణకు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో కూడిన పాలకవర్గం సమిష్టిగా కృషి చేస్తోందని తెలిపారు.

యువతకు హామీలే తప్ప.. ఉద్యోగాలేవి?

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేవైఎం నేతల ధ్వజం
నిరుద్యోగ సమస్యను పట్టించుకోవడం లేదని విమర్శలు
ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్


ఆసిఫాబాద్, నవంబరు 1 ప్రజా జ్యోతి:
ఎన్నికల సమయంలో యువతకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును విస్మరించిందని బీజేవైఎం నాయకులు విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. యువత భవిష్యత్తుతో రాజకీయాలు చేయకుండా వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఆదివారం ఆసిఫాబాద్లోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో బీజేవైఎం కొమురం భీమ్ జిల్లా



కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎలాగతి సుచిత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరెడ్ల ప్రవీణ్రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, బీజేవైఎం జిల్లా ఇన్చార్జి మదిన సురేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఆ దిశగా ఆశించిన స్థాయిలో చర్యలు చేపట్టడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ప్రభుత్వం భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను సకాలంలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిల కారణంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విద్యాసంస్థల్లో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు.
ముఖ్యంగా కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామాల యువతకు పోటీ పరీక్షల శిక్షణ, ఉద్యోగ మార్గదర్శక కేంద్రాలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. యువత సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు బీజేవైఎం ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తుందని జిల్లా అధ్యక్షుడు ఎలాగతి సుచిత్ స్పష్టం చేశారు. జిల్లాలో యువమోర్చాను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసి యువతను సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, మండల అధ్యక్షులు, ఇతర యువమోర్చా నాయకులు పాల్గొన్నారు.

చింతగూడ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

జన్నారం,నవంబర్1(ప్రజాజ్యోతి)
ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందు నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున చింతగూడ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మైదం మల్లేష్, ఉపాధ్యక్షులుగా పానుగంటి శ్రీనివాస్, లాకావత్ శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీగా మునేసుల శంకర్, కార్యదర్శిగా బీర్కూరి తిరుపతి, కొండకూరి నరేష్, ప్రచార కార్యదర్శిగా నీరటి రాజేందర్ ,సలహాదారులుగా లాకావత్ నందు నాయక్, తాటి శ్రీనివాస్, ఆరే శిరీష్, బత్తుల లక్ష్మీరాజం,సీపతి కిషన్, నాసాని మల్లికార్జున్, అలిశెట్టి నరసయ్య, మేకల రవి, దాసరి



గిరీష్, అజ్మీర తిరుపతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు నందు నాయక్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకున్న కార్యవర్గం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ వెడ్మ బొజ్జు పటేల్ గారి ఆదేశాల మేరకు జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజ్మీరా నంద నాయక్ గారి ఆధ్వర్యంలో చింతగూడ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..

మఖ్తల్ లో ఘనంగా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు

–ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,
నవంబర్ 01 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు మఖ్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
మఖ్తల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి వాకిటి శ్రీహరి జన్మదినాన్ని పురస్కరించుకొని మంత్రి వాకిటి శ్రీహరి ఇష్టదైవం శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో మంత్రి వాకిటి శ్రీహరి పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో పందలాదిమందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. అనంతరం మఖ్తల్ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించాలనే తపనతో 150 పడకల ఆసుపత్రి పనులను శరవేగంగా నడిపించి అతి త్వరలో మఖ్తల్ ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తున్న 150 పడకల ఆసుపత్రి వద్ద మరియు ఎమ్మెల్యేగా ఎన్నికైన అతి కొద్ది రోజుల్లోనే 20 సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న సంగంబండ బండరాయిని పగలగొట్టించి మూడు మండలాల పరిధిలో అనేక గ్రామాలకు సాగునీరు అందించి రైతులకు ఎన్నాళ్ళ నుంచో వేచి చూస్తున్న స్వప్నాన్ని మంత్రి వాకిటి శ్రీహరి సాకారం చేసిన సందర్భంగా సంగంబండ బండరాయి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగంబండ



గ్రామస్తులు, రైతుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత 20 ఏళ్లలో ఎవరు చేయలేని అభివృద్ధిని మంత్రి వాకిటి శ్రీహరి ఆచరణలోకి తీసుకువచ్చి నియోజకవర్గంలో డయాలసిస్ సెంటర్, కోర్టు, డిగ్రీ కాలేజీ లను ఏర్పాటు చేయడమే కాకుండా వాటిని ఆచరణలోకి తీసుకువచ్చి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని అన్నారు. ఆత్మకూరు వద్ద కృష్ణా నదిపై నూతన బ్రిడ్జితో పాటు, చిట్యాల, మంతన్ గౌడ్, మల్లేపల్లి, గొల్లపల్లి, చిన్న పొర్ల... ఇలా అనేక గ్రామాల వద్ద బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేసుకొని ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని అన్నారు. రోడ్లు లేని గ్రామాలకు రహదారులను ఏర్పాటు చేశారని తెలిపారు. వందల కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, మునిసిపాలిటీలలో సిసి రోడ్లు వెలుపలా వచ్చాయని గుర్తు చేశారు. దాదాపు 1800 కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి చేస్తున్నారని, మంత్రి వాకిటి శ్రీహరి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మంథన్ గోడ్ ఘనంగా మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు

-దత్తాత్రేయ స్వామి ఆలయంలో మంత్రి వాకిటి శ్రీహరి పేరుపై ప్రత్యేక పూజలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 01 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదిన సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం మంథన్ గోడ్ గ్రామంలో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో మఖ్తల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంథన్



గోడ్,మంథన్ గోడ్ గ్రామ సర్పంచ్, నారాయణపేట జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కలాల్ రాజేందర్ గౌడ్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి పేరు పై ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు,అభిమానుల మధ్య జన్మదిన వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. అనంతరం మఖ్తల్ మండల,మంథన్ గోడ్ గ్రామ ప్రజల తరపున మంత్రి వాకిటి శ్రీహరికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,నారాయణపేట జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కలాల్ రాజేందర్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి వాకిటి శ్రీహరి పుట్టినరోజు సందర్భంగా ఎంతో మహిమగల శ్రీ దత్తాత్రేయ స్వామి ఆయురారోగ్యాలు ప్రసాదించి,ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, మఖ్తల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో ముందుండేలా ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రి శ్రీహరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

పదవ వార్డులో ఘనంగా మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 01 (ప్రజా జ్యోతి):
మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదినం సందర్భంగా మఖ్తల్ మున్సిపాలిటీలోని పదవ వార్డులో కౌన్సిలర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను



ఘనంగా నిర్వహించారు. మంత్రి వాకిడి శ్రీహరి జన్మదినాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీలోని పదవ వార్డులో కౌన్సిలర్ కర్రెం చెన్నమ్మ,జి. నీలప్ప ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాలనీ ప్రజలు చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కర్రెం చెన్నమ్మ,జి. నీలప్ప ముదిరాజ్ మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ మఖ్తల్ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి పదవ వార్డు ప్రజల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ కర్రెం మహేష్ మహేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కర్రెం అనిల్, బాదుర్,కర్రెం వెంకటేశ్, వాకిటి గోపాల్, కర్రెం శ్రీనివాస్, క్రాంతి వార్డు ప్రజలు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

దీపావళి సందర్భంగా కుర్మి ప్రీమియర్ లీగ్ సీజన్-5 క్రికెట్ టోర్నమెంట్

నవంబర్ 6, 7, 8 తేదీల్లో మూడు రోజుల పాటు పోటీలు

ఆలంపూర్ నవంబర్ 1(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో దీపావళి సందర్భంగా కుర్మి ప్రీమియర్ లీగ్ సీజన్–5 (2026) క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. అదేవిధంగా నవంబర్ 6 నుంచి 8వ తేదీ వరకు జరిగే ఈ టోర్నమెంట్‌లో మొత్తం 8 జట్లు పాల్గొననున్నాయి. అయిజ నుంచి మూడు జట్లు, ఆరగిద్ద, రాజోలి, గొర్లఖాన్ దొడ్డి, ఏ క్లాస్‌పురం, మాచర్ల గ్రామాల నుంచి ఒక్కో జట్టు పాల్గొననుంది. టోర్నమెంట్ నిర్వహణ నేపథ్యంలో ఆదివారం అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ ఆదేశాల మేరకు, 18వ వార్డు కౌన్సిలర్ నరసమ్మ రఘు సూచనతో మున్సిపాలిటీ డోజర్ సహాయంతో ఆలయ ఆవరణలోని చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేయించారు. అదేవిధంగా పండిత్ కుర్మి సతీష్, పండిత్ హరీష్, పి జి కె.మనోజ్, కనికే తిరుమల్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు.



తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు బిజెపి దే

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 01 (ప్రజా జ్యోతి):
తెలంగాణలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు బిజెపి దేనని బిజెపి రాష్ట్ర నాయకులు బి. కొండయ్య అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీలోని 4 వార్డులో





కౌన్సిలర్ పికె నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు బి. కొండయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఉత్తర ప్రదేశ్,బీహార్ మహారాష్ట్ర, కర్ణాటకలో 28 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ ఒక్క స్థానం కూడా గెలవలేకపోయిందని, ఎన్డీఏ నాయకత్వంలో 16 స్థానాలు బిజెపి కైవసం చేసుకోవడంతో నరేంద్ర మోడీ పాలనకు ప్రజలు పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ పదేపదే ఈ ఈవీఎంల ట్యాంపరింగ్ ద్వారా ఓటు చోరీ అయిందని ఆరోపణ చేస్తూ ప్రజలను మభ్యపెడుతోందని ఈ నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలు బ్యాలెట్ పేపర్ల తో జరిగిందని దీనికి కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు, తెలంగాణలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో బిజెపి అభ్యర్థులు గెలవడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కల్లూరు నాగప్ప,అర్బన్ మండల అధ్యక్షులు, రాజశేఖర్ రెడ్డి,బిజెపి యువ మోర్చా రాష్ట్ర నాయకులు నరేందర్ సాగర్ అడ్వకేట్, కౌన్సిలర్ పికే నరసింహ,బిజెపి నాయకులు రంకుల ఆంజనేయులు,బిజెపి యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ సాగర్, బిజెపి ప్రధాన కార్యదర్శిలు, టైలర్ నరేందర్,కుర్వ లింగం,బిజెపి నాయకులు బ్యాటరీ రాజు, నాగరాజు గౌడ్, తిరుపతి అరుణ్ కుమార్,టప్ప అశోక్,అవుసలి వెంకటేష్,బూత్ కమిటీ అధ్యక్షులు టింగిలి నవీన్, రంకుల నవీన్ కుమార్, కట్ట రమేష్,కల్లూరి అరుణ్ కుమార్,కల్లూరి ఆంజనేయులు,బస్వ రాజ్, అరవింద్,కుర్వ శివకుమార్, హరీష్,బిజెపి నాయకులు, కార్యకర్తలు పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో వైభవంగా మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు

కార్మికుల మధ్య కేక్ కటింగ్...అన్నదాన కార్యక్రమం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 01 (ప్రజా జ్యోతి):
మంత్రి వాకిటి శ్రీహరి బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి





కాబట్టే ఆయన జన్మదిన వేడుకలను కార్మికుల మధ్య ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని 150 పడకల ఆసుపత్రి నిర్మాణం వద్ద మఖ్తల్ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, 150 పడకల ఆసుపత్రి నిర్మాణ కార్మికుల మధ్య యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, మున్సిపల్ చైర్ పర్సన్ మానస హనుమంతు, కౌన్సిలర్లు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన సందర్భంగా కార్మికులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఇట్టి విందు కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, మున్సిపల్ చైర్మన్ మానస హనుమంతు కార్మికులకు పంచిపెడుతూ విందు కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తున్న ప్రజా నాయకుడి జన్మదిన వేడుకలను మంత్రి వాకిటి శ్రీహరి కలలను నిజం చేసేందుకు కష్టపడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, 150 పడకల ఆసుపత్రి నిర్మాణ కార్మికుల మధ్యలో మంత్రి ఆశయ పునాదులపై పనిచేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి గారికి మఖ్తల్ నియోజకవర్గ ప్రజల, యువజన కాంగ్రెస్ పార్టీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈడ్గి శ్రీనివాస్ గౌడ్,మఖ్తల్ టౌన్ అధ్యక్షుడు బి.రవికుమార్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు అప్రోజ్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మల్లేపల్లి రవీందర్,మక్తల్ మండల ఉపాధ్యక్షుడ్యా గరి సురేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్ట సురేష్,కోళ్ల వెంకటేష్ ముదిరాజ్, గణేష్ కుమార్, నీలప్ప ముదిరాజ్, గోవిందరావు,మంజూర్, చెన్నయ్య గౌడ్,నీలగౌడ్,శంకర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

నూతన పద్మ పెయింటింగ్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఆలంపూర్ నవంబరు 1(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి):
గద్వాల జిల్లా కేంద్రంలో రాఘవేంద్ర కాలనీ నందు పద్మ





పెయింటింగ్ షాప్ తుమ్మలచెరువు చెందిన నర్సింలు షాప్ ను ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే కి షాప్ యజమాని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, పి .ఎ .సి ఎస్ చైర్మెన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీలు జె విజయ్ కుమార్ రాజారెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ రాజు, యువ నాయకులు ఉమర్ నర్సింలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ వాటర్ పైపుపై ఇంటి నిర్మాణం.. నీటి వృథాపై అధికారుల దృష్టి ఎప్పుడు?

పైపు పగిలి వృథాగా పారుతున్న తాగునీరు.. నిర్మాణ అనుమతులపై విచారణ జరపాలని ప్రజల విజ్ఞప్తి

ఆలంపూర్ నవంబర్ 1(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా, గద్వాల పట్టణంలోని రాజయ్య తోట వెనుక, డ్యాం సబ్‌స్టేషన్ సమీపంలో మున్సిపల్ తాగునీటి పైపులైన్‌కు సంబంధించి ఆందోళన కర పరిస్థితి నెలకొంది. ఓ ప్రైవేటు వ్యక్తి కొత్తగా ఇంటి నిర్మాణం చేపట్టిన ప్రాంతంలో మున్సిపల్ వాటర్ పైపులైన్ దెబ్బతినడంతో నీరు వృథాగా ప్రవహిస్తోంది. తాగునీటి పైపులైన్ ఉన్న ప్రాంతంలో ఇంటి నిర్మాణం చేపట్టడం, నిర్మాణ సమయంలో పైపులైన్‌కు రక్షణ కల్పించకపోవడంపై స్థానికంగా చర్చ జరుగుతోంది. అలాగే ప్రజలకు తాగునీటిని అందించాల్సిన మున్సిపల్ పైపులైన్ దెబ్బతిని నీరు వృథాగా పారుతుండటంతో సంబంధిత అధికారులు వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. అదేవిధంగా



పైపులైన్ ఉన్న ప్రాంతంలో ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇచ్చే ముందు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారా? నిర్మాణం చేపట్టిన వ్యక్తికి పైపులైన్ వివరాలు తెలుసా? నిర్మాణ సమయంలో పైపులైన్ దెబ్బతినకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. అదేవిధంగా మున్సిపల్ అధికారులు ఇంటి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసే సమయంలో అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా తాగునీటి పైపులైన్లు, డ్రైనేజీలు, ఇతర ప్రజా అవసరాలకు సంబంధించిన మౌలిక సదుపాయాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడటం అత్యంత కీలకం. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత మున్సిపల్ అధికారులతో విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు అదేవిధంగా పైపులైన్ ఎక్కడ ఉంది? ఇంటి నిర్మాణానికి అనుమతులు ఎలా మంజూరయ్యాయి? పైపులైన్ దెబ్బతినడానికి కారణాలేమిటి? ఈ ఘటనకు బాధ్యులెవరు? అనే అంశాలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అలాగే పగిలిన పైపులైన్‌కు తక్షణ మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగానిబంధనల ఉల్లంఘన జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, ప్రజా ప్రయోజనాలను కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పదవ వార్డులో ఘనంగా మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 01 (ప్రజా జ్యోతి): మఖ్తల్ నియోజకవర్గ



అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదినం సందర్భంగా మఖ్తల్ మున్సిపాలిటీలోని పదవ వార్డులో కౌన్సిలర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రి వాకిడి శ్రీహరి జన్మదినాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీలోని పదవ వార్డులో కౌన్సిలర్ కర్రెం చెన్నమ్మ,జి. నీలప్ప ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాలనీ ప్రజలు చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కర్రెం చెన్నమ్మ,జి. నీలప్ప ముదిరాజ్ మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ మఖ్తల్ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి పదవ వార్డు ప్రజల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ కర్రెం మహేష్ మహేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కర్రెం అనిల్, బాదుర్,కర్రెం వెంకటేశ్, వాకిటి గోపాల్, కర్రెం శ్రీనివాస్, క్రాంతి వార్డు ప్రజలు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

కస్తూరిబా హాస్టల్‌లో ఇందిరా మహిళా శక్తి స్టాల్ ప్రారంభం

నల్లబెల్లి, నవంబర్ 1 (ప్రజాజ్యోతి):
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినుల సౌకర్యార్థం ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి నెల రెండవ శనివారం, ఆదివారం రోజుల్లో విద్యార్థినులకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేసుకునే విధంగా ఈ స్టాల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆదివారం



గ్రామ సర్పంచ్ నాగేల్లి జ్యోతి ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై స్టాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు అవసరమైన వస్తువులు ఒకే చోట అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు జంగిలి మమత, కోశాధికారి ముత్యాల మౌనిక, భారతమాత గ్రామ సంఘం పాలకవర్గ సభ్యులు, తిరునగరి సుమాంజలి, మార్త వసంత, ఉపాధ్యక్షురాలు కొండ కరుణ, పాఠశాల ప్రిన్సిపల్ సునీత, ఏపీఎం సుధాకర్, సీసీలు కొయ్యల యాకుబ్, కొలువల సాంబయ్య, వీవోఏలు పరుపాటి అరుణ, కొలగాని రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

బట్టు తండాలో నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన

గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు..

పర్వతగిరి, నవంబర్ 01 (ప్రజాజ్యోతి):
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం బట్టు తండా గ్రామంలో నూతన



గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ బట్టు మంజుల రాంబాబు శంకుస్థాపన చేశారు. నూతన గ్రామపంచాయతీ భవనం అందుబాటులోకి వస్తే గ్రామ పరిపాలన మరింత సౌకర్యవంతంగా సాగడంతో పాటు, ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో నూతన గ్రామపంచాయతీ భవనం కీలకంగా నిలవనుంది.

చలో హైదరాబాద్ కు తరలిరండి

బిజేపిరాష్ట్రకార్యవర్గ సభ్యుడు భూక్య జవహర్ లాల్

వెంకటాపూర్ నవంబర్ 01 (ప్రజాజ్యోతి):
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిరంకుశత్వం,అరాచక వాదానికి వ్యతిరేకంగా,



అబద్ధపు,అసత్యపు రాజకీయాలను నిరసిస్తూ ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ దుర్నీతిని ఖండిస్తూ ప్రజాస్వామ్య రక్షణ కోసం రాజ్యాంగ స్ఫూర్తి బలోపేతం కోసం తెలంగాణ బిజేపి పార్టీ ఆధ్వర్యంలో నిజాం కాలేజీ ఎదురుగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి మొజాంజాహి మార్కెట్ క్రాస్ రోడ్ వరకు పాద యాత్ర నిర్వహించ నున్నట్లు బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భూక్య జవహర్ లాల్ తెలిపారు. ఈ పాదయాత్ర కార్యక్రమానికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ పాదయాత్రకు బిజేపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ అజయ్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

శాలువాతో సత్కరించి అభినందించిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్

పర్వతగిరి, నవంబర్ 01 (ప్రజాజ్యోతి) :
పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్



మీడియా వారియర్ చిన్నపెల్లి అజయ్ జన్మదినం సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి సోషల్ మీడియా వేదికగా నిరంతరం చురుకుగా పనిచేస్తూ, పార్టీ కార్యక్రమాలు, నాయకుల సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న అజయ్ సేవలను ప్రత్యేకంగా అభినందించారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, మంచి గుర్తింపు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి సయ్యద్ మసూద్, మాజీ సొసైటీ చైర్మన్ ఎం. మనోజ్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొని అజయ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కోరలు చాస్తున్న వీధి కుక్కలు.. గ్రామాలను ముట్టడిస్తున్న కోతులు..

దేవరుప్పుల మండల వాసుల అగచాట్లు!

దేవరుప్పుల, నవంబర్ 1(ప్రజాజ్యోతి):
మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో వీధి కుక్కలు, కోతుల స్వైర విహారం తారాస్థాయికి చేరింది. పగలు, రాత్రి తేడా లేకుండా రోడ్లపై కుక్కలు గుంపులుగా సంచరిస్తుంటే, మరోవైపు కోతులు ఇళ్లపై దండెత్తి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. వీధుల్లో కుక్కల అరుపులు, కోతుల గోలతో ప్రజలు నిత్యం భయం, ఆందోళన, ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు.

కోతుల దాడులతో హడలిపోతున్న జనం.. ఇళ్లలోకి చొరబడి బీభత్సం, విధ్వంసం

అడవుల నుంచి జనావాసాలపై పడుతున్న కోతుల గుంపులు ఇళ్ల పైకప్పులపై తిష్టవేసి పెంకులను, రేకులను ధ్వంసం చేస్తున్నాయి. నేరుగా వంటగదుల్లోకి చొరబడి తినుబండారాలు, కూరగాయలు, బియ్యం బస్తాలను చిందరవందర చేస్తూ తీవ్ర నష్టం, ఆస్తి నష్టం కలిగిస్తున్నాయి. పంట పొలాల్లోకి చొరబడి పంటను పాడుచేయడం, చెట్లపై కాయలను తెంపి పారేయడం చేస్తున్నాయి. వాకిళ్లలో ఆడుకుంటున్న చిన్నపిల్లలు, గుమ్మం ముందు కూర్చున్న మహిళలు, వృద్ధులపైకి ఒక్కసారిగా దూసుకువచ్చి గోళ్లతో రక్కడం, కరవడం వంటి దాడులకు పాల్పడుతుండటంతో గాయాలు, తీవ్ర భయాందోళన నెలకొంది.

వీధి కుక్కల పంజాకు బలవుతున్న చిన్నారులు, వృద్ధులు.. రేబిస్ భయం

వీధి కుక్కలు ఎగబడి మనుషులపైకి వస్తుండటంతో ప్రయాణం, నడక నరకప్రాయంగా మారింది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా రోడ్లపై గుంపులుగా తిరుగుతూ బడికి వెళ్లే విద్యార్థులు, అంగన్ వాడీ పిల్లలు,

బైక్ ప్రయాణికులకు ఘోర నరకయాతన.. నిత్యం రోడ్డు ప్రమాదాలు, గాయాలు



ఉదయం–సాయంత్రం వాకింగ్ కు వెళ్లే వృద్ధులు, మహిళలపై దాడి చేస్తున్నాయి. కుక్క కాటు, పంజా విసరడంతో రక్తసిక్తమవుతున్నారు. గత వారం రోజుల్లోనే మండల వ్యాప్తంగా 10 మందికి పైగా అమాయకులు కుక్క కాటుకు గురై తీవ్రంగా గాయపడ్డారు. కుక్క కరిస్తే వచ్చే రేబిస్, హైడ్రోఫోబియా వంటి ప్రాణాంతక వ్యాధుల భయంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ రేబిస్ ఇంజెక్షన్, టీటీ ఇంజెక్షన్, వైద్యం కోసం వేల రూపాయలు ఖర్చు చేస్తూ వేదన పడుతున్నారు. ద్విచక్ర వాహనదారుల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. రాత్రి వేళల్లో హెడ్ లైట్ వెలుతురులో బైకులపై వెళ్లే ప్రయాణికుల వెంట కుక్కలు గుంపులుగా మొరుగుతూ, వెంటపడుతూ అకస్మాత్తుగా దాడి చేసేందుకు యత్నిస్తున్నాయి. దీంతో భయపడిన వాహనదారులు బైకులు అదుపు తప్పి కిందపడి తీవ్ర గాయాలపాలవుతున్నారు, ఫ్రాక్చర్లు అవుతున్నాయి. అలాగే, చెట్లపై నుంచి, కరెంట్ తీగలపై నుంచి అకస్మాత్తుగా కోతులు రోడ్డుపైకి దూకడంతో బైక్ రైడర్లు, ఆటో డ్రైవర్లు తీవ్ర ప్రమాదాల బారిన పడుతున్నారు.

శూన్యంగా మారిన నియంత్రణ చర్యలు.. చెత్తాచెదారమే వీటికి ఆవాసం, ఆహారం

మండలంలో వీధి కుక్కల నివారణకు చేపట్టాల్సిన ABC స్టెరిలైజేషన్, నస్‌బంది ఆపరేషన్, యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్, టీకాలు వేసే కార్యక్రమాలు ఎక్కడా అమలు కావడం లేదు. అలాగే, కోతులను బంధించి అటవీ ప్రాంతాల్లో వదిలే మంకీ క్యాచర్లు, అటవీ శాఖ యంత్రాంగం కరవు కావడంతో వాటి సంతతి, వృద్ధి విపరీతంగా పెరిగిపోయింది. గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ పేరుకుపోతున్న చెత్తాచెదారం, డంపింగ్ యార్డ్, బహిరంగంగా పడేస్తున్న మాంసం వ్యర్థాలు, హోటల్స్ వ్యర్థాలు, కుళ్లిన ఆహార పదార్థాల వల్లనే ఇవన్నీ గుంపులుగా చేరి ఆవాసం, ఆహారం వెతుక్కుంటూ ప్రజలపైకి దాడులకు తెగబడుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు.

నిద్రమత్తు వీడని అధికారులు.. ప్రజాగ్రహం కట్టలు తెంచుకునే లోపు శాశ్వత పరిష్కారం చూపాలి

ఈ ప్రాణాంతక కుక్కలు, కోతుల సమస్యపై పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓ, అటవీ, వైద్యాధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా మొద్దునిద్ర వీడటం లేదని, నిర్లక్ష్యం, అలసత్వం వీడటం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఇప్పటికైనా ప్రత్యేక డ్రైవ్ లు, అవేర్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించి వీధి కుక్కలు, కోతుల బెడద నుంచి శాశ్వత విముక్తి, పరిష్కారం కల్పించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అఖిల భారత పోస్టల్ ఎంప్లాయ్ వరంగల్ డివిజనల్ సెక్రటరీగా బాల్నే రాజు ఏకగ్రీవ ఎన్నిక

కల్లెడ గ్రామానికి గర్వకారణం.. పోస్టల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

పర్వతగిరి, నవంబర్ 01 (ప్రజాజ్యోతి):
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన పోస్ట్‌మాస్టర్ బాల్నే రాజు అఖిల భారత పోస్టల్



ఎంప్లాయ్ వరంగల్ డివిజనల్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వరంగల్‌లో ప్రాంతీయ స్థాయిలో నిర్వహించిన సమావేశంలో గ్రామీణ తపాలా ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మహమూద్ ఖాదర్, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ ఆధ్వర్యంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన డివిజనల్ సెక్రటరీ బాల్నే రాజు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో కీలక బాధ్యతను అప్పగించిన సంఘ నాయకులకు, సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేస్తానని, పోస్టల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల సాధన కోసం సంఘం తరపున ముందుండి పోరాడుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సెక్రటరీ సీతారాం, నాయకులు అనిల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. వరంగల్ డివిజనల్ సెక్రటరీగా బాల్నే రాజు ఎన్నిక కావడంపై పలువురు పోస్టల్ ఉద్యోగులు, కల్లెడ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి ఏం ఉద్ధరించారు?

- కాంగ్రెస్‌ను ప్రశ్నించే ముందు బీఆర్ఎస్ నేతలు తమ పాలనకు లెక్క చెప్పాలి!

- కాళేశ్వరం వైఫల్యం.. అప్పుల భారం.. నిరుద్యోగుల ఆవేదనపై సమాధానం ఏది?

- వంగ సాయికృష్ణ యాదవ్, తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్

పర్వతగిరి, నవంబర్ 1:
పదేళ్లు అధికారంలో ఉండి తెలంగాణకు ఏం సాధించారో చెప్పలేని బీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు ఎక్కడిదని తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ వంగ సాయికృష్ణ యాదవ్ ఘాటుగా ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై మాట్లాడే ముందు, పదేళ్ల తమ పాలనలో జరిగిన పరిణామాలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు అన్నీ తామే చేశామని గొప్పలు చెప్పుకున్న బీఆర్ఎస్ నాయకులు, ఇప్పుడు ప్రతిపక్షంలోకి రాగానే ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. పదేళ్ల పాలనకు లెక్క చెప్పకుండా, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని అన్నారు.



వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసిందని గుర్తుచేశారు. ప్రాజెక్టు వ్యయం, ప్రణాళిక, అమలుపై కాగ్ నివేదికలో ప్రస్తావించిన అంశాలకు గత పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాధనం వినియోగంపై ప్రశ్నలు తలెత్తినప్పుడు బాధ్యత వహించకుండా, ఇప్పుడు ఇతరులపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

తెలంగాణ ఆర్థిక పరిస్థితి, అప్పులు, వడ్డీల భారం, అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల వినియోగంపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత గత ప్రభుత్వానికి లేదా? అని సాయికృష్ణ యాదవ్ ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని చెప్పుకునే బీఆర్ఎస్ నాయకులు, పదేళ్ల పాలనలో ఎదురైన సమస్యలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగాల భర్తీ, పరీక్షల నిర్వహణ, నోటిఫికేషన్ల జాప్యంపై గతంలో నిరుద్యోగ యువత ఎదుర్కొన్న ఇబ్బందులను బీఆర్ఎస్ నాయకులు మరిచిపోయారా? అని ప్రశ్నించారు. యువత భవిష్యత్తుపై రాజకీయాలు చేయడం కాదని, వారికి ఉపాధి అవకాశాలు కల్పించడమే నిజమైన బాధ్యతని అన్నారు. రైతుల సమస్యలు, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అంశాలపై కూడా గత పాలనను సమీక్షించుకోవాలని సూచించారు.

2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకు చర్యలు చేపట్టిందని సాయికృష్ణ యాదవ్ తెలిపారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, అర్హులకు రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్ వంటి పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ప్రయత్నం చేస్తోందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితి పెంపు, ఇందిరమ్మ ఇళ్ల పథకం, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, విద్యా రంగ అభివృద్ధి వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. హామీల అమలులో ఇంకా పరిష్కరించాల్సిన సమస్యలు ఉంటే వాటిపై నిర్మాణాత్మకంగా చర్చించవచ్చని, కానీ గత పాలనను పూర్తిగా మరిచిపోయి విమర్శలు చేయడం సరైన రాజకీయ విధానం కాదని అన్నారు. పదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని పూర్తిచేశారు? కాళేశ్వరం ప్రాజెక్టుపై తలెత్తిన ప్రశ్నలకు ఎవరు సమాధానం చెబుతారు? రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పుల భారం గురించి ప్రజలకు పూర్తి వివరాలు ఎందుకు చెప్పరు? ఉద్యోగాల కోసం ఎదురుచూసిన నిరుద్యోగ యువతకు గత పాలనలో ఎదురైన ఇబ్బందులకు ఎవరు బాధ్యత వహిస్తారు? రైతులు, పేదలు, సామాన్య ప్రజల సమస్యలపై గత పదేళ్ల పనితీరును సమీక్షించుకునే ధైర్యం ఉందా? ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం వల్ల ప్రజలు నమ్మరని సాయికృష్ణ యాదవ్ అన్నారు.

ప్రతిపక్షంలో ఉండటం అంటే ప్రభుత్వాన్ని విమర్శించడమే కాదు.. గతంలో చేసిన పనులకు కూడా ప్రజలకు జవాబు చెప్పడమేనని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉందని, అదే సమయంలో గత పాలకుల పనితీరును సమీక్షించే హక్కు కూడా ప్రజలకు ఉందని పేర్కొన్నారు.బీఆర్ఎస్ నాయకులు రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా, తమ పదేళ్ల పాలనలో సాధించిన విజయాలతో పాటు ఎదురైన వైఫల్యాలపైనా ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఎన్నికల హామీలు, పాలనా పనితీరు, సంక్షేమ ఫలితాల ఆధారంగానే ప్రభుత్వాలను అంచనా వేస్తారని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి చేసిన పనులకు లెక్క చెప్పండి.. ఆ తర్వాతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించండి. ప్రజలకు కావాల్సింది రాజకీయ ఆరోపణలు కాదు.. జవాబుదారీతనం, అభివృద్ధి, సంక్షేమం" అని వంగ సాయికృష్ణ యాదవ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

భూపాలపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి .

సిపిఐ జిల్లా కార్యదర్శి కోరిమీ రాజ్ కుమార్.

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,నవంబరు 1.
భూపాలపల్లి జిల్లాను పూర్తిస్థాయి కరువు జిల్లాగా ప్రకటించాలని, పంటలు సాగు చేయలేక నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి కోరిమీ రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక రావి నారాయణరెడ్డి భవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జి. సుధాకర్ రెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి కోరిమీ రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలోని పలు మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొని వరి పంట సాగు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.కొన్ని మండలాల్లో నీటి సౌకర్యం ఉన్నప్పటికీ ప్రభుత్వం వరి పంట వేయవద్దని సూచించడంతో అనేకమంది రైతులు సాగుకు దూరంగా ఉన్నారని తెలిపారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారికి



నష్టపరిహారం చెల్లించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని, రానున్న కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. నీటి కొరత ఏర్పడక ముందే తాగునీరు, సాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించాలని, భవిష్యత్తులో కరువు పరిస్థితులపై ప్రజలు ఆందోళన చెందకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం భూపాలపల్లి జిల్లాలో కేవలం ఆరు మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించిందని, మిగిలిన మండలాల్లోని కరువు ప్రభావిత ప్రాంతాలను కూడా గుర్తించి కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు. ఈ నెల 6వ తేదీ నుంచి కరువు ప్రభావిత మండలాల్లో సిపిఐ బృందం పర్యటించి రైతుల సమస్యలను తెలుసుకోనున్నట్లు వెల్లడించారు.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలని, ఎన్నికల సంఘం ప్రధానాధికారి జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.నవంబర్, డిసెంబర్ నెలల్లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై వివిధ ఆందోళనలు, పోరాట కార్యక్రమాలు నిర్వహించేందుకు సమావేశంలో కార్యాచరణ రూపొందించుకున్నామని కోరిమీ రాజ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పైండ్ల. శాంతికుమార్, కార్యవర్గ సభ్యులు సోతుకు.ప్రవీణ్ కుమార్, క్యాతరాజ్ సతీష్, కొరిమి సుగుణ,కుడుదుల వెంకటేష్ జిల్లా సమితి సభ్యులు మామిడాల సమ్మిరెడ్డి, పరమాండ్ల రాజయ్య,జి శ్రీనివాస్, నిమ్మల రాజయ్య, గుంటి చంద్రమౌళి, పన్నాల కుమారస్వామి, తల్ల పొషం,వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్,గోలి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, నవంబర్ 01, (ప్రజా జ్యోతి) :
పీఏ పల్లి మండలం మరియు గ్రామానికి చెందిన ఘనపురం దేవేందర్ – అనసూర్య దంపతుల కుమారుడు అజయ్ కుమార్ వివాహం శివానితో ఘనంగా జరిగింది. ఈ



వివాహ వేడుకకు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ హాజరై నూతన వధూవరులను ఆప్యాయంగా ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన దంపతుల వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్లుగూరి వల్లపు రెడ్డి, సర్పంచులు కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రైనబోయిన శ్రీను, నగేష్, రమావత్ కిషన్, బొడ్డుపల్లి మహేందర్, తోటకూరి పరమేష్, ఎర్ర యాదగిరి, రమావత్ శ్రీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులతో మమేకమై ఆత్మీయంగా ముచ్చటించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

టీ స్టాల్ వద్ద నాయకులు, కార్యకర్తలతో సరదాగా మాటామంతి

దేవరకొండ, నవంబర్ 01, (ప్రజా జ్యోతి) :
దేవరకొండ రాజకీయాల్లో నిత్యం ప్రజలు, పార్టీ శ్రేణులతో మమేకమవుతూ ముందుకు సాగుతున్న దేవరకొండ మాజీ శాసనసభ్యుడు రమావత్ రవీంద్ర కుమార్ పట్టణంలోని మల్లయ్య టీ స్టాల్ వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయంగా ముచ్చటించారు.ఈ సందర్భంగా టీ తాగుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సరదాగా సంభాషించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, గత



అనుభవాలను గుర్తుచేసుకుంటూ కొద్దిసేపు ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపారు. ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా సాధారణంగా అందరితో కలిసిమెలిసి మాట్లాడటంతో అక్కడ ఆత్మీయ వాతావరణం నెలకొంది.మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ తమ మధ్యకు వచ్చి ఆప్యాయంగా పలకరించడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీ స్టాల్ వద్ద నాయకులు, కార్యకర్తల మధ్య సందడి నెలకొంది.ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆపదలో అండగా నిలిచిన కౌన్సిలర్లు

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 1 (ప్రజాజ్యోతి):



కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని చాటుతూ భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు ఉదారతను చాటుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చేనేత కార్మికుడి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. మున్సిపాలిటీలోని 9వ వార్డుకు చెందిన జోగు శ్రీనివాస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులు కుటుంబానికి భారంగా మారిన నేపథ్యంలో, ఆయనకు అండగా నిలిచేందుకు పోచంపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు ముందుకొచ్చారు. తమ వంతు సహకారంగా రూ.50 వేల ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో ఉన్న సమయంలో అందిన ఈ ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి కొంత ఊరటనిచ్చింది. కష్టకాలంలో తమకు అండగా నిలిచిన కౌన్సిలర్లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జినుకుల లావణ్య యాదగిరి, పెద్దల చక్రపాణి, శ్రీరామ్ మంజుల లింగస్వామి యాదవ్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు తదితరులు పాల్గొన్నారు.

దివంగత సునీత జ్ఞాపకార్థం అన్నదానం

గరిడేపల్లి,నవంబర్ 01(ప్రజా జ్యోతి):
రాయినిగూడెం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ దివంగత ధరావతు సునీత జన్మదినాన్ని పురస్కరిం చుకుని కోదాడలోని శనగల రాధాకృష్ణ స్వచ్ఛంద సేవా సంస్థ అనాథాశ్ర మంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గరిడేపల్లి మండల ఫీల్డ్ అసిస్టెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ సైదాబీ రంజాన్ ఆధ్వర్యంలో అప్పన్నపేట ఫీల్డ్ అసిస్టెంట్ బచ్చలకూరి సతీష్ బాబు అనా థాశ్రమ చిన్నారులకు భోజనం ఏర్పాటు చేశారు.దివంగత సునీత జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం చేపట్టడం పట్ల ఆశ్రమ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేసి నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమం లో ఏపీఓ సురేష్,ఫీల్డ్ అసిస్టెంట్లు సుధాకర్,రమాదేవి,వెంకట్ రెడ్డి, బానోతు పున్నం,స్వామి దాసు, మేకపోతుల సరిత,ఎల్లమ్మ, అనిత,గోపినాథ్,శ్రీను, సుజాత తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్.. బీఆర్ఎస్‌లోకి ఉప సర్పంచ్, వార్డు సభ్యులు

దేవరకొండ, నవంబర్ 01, (ప్రజా జ్యోతి) :
కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం అంగడిపేటలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పీఏ పల్లి మండలం నక్కలపెంట తండాకు చెందిన ఉప



సర్పంచ్, వార్డు సభ్యులు దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం. పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. కరువు పరిస్థితులు వస్తాయని తెలిసినా ముందస్తు చర్యలు చేపట్టకుండా, రైతులకు, ప్రజలకు భరోసా కల్పించడంలో విఫలమైన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని గుర్తుచేశారు. కరువు వస్తోందని, తాగునీటికి కూడా ఇబ్బందులు ఎదుర వుతాయని ప్రజలను భయాందోళనలకు గురిచేయడం కోసమేనా ప్రజలు ముఖ్యమంత్రిని ఎన్నుకున్నారని ప్రశ్నించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించడం సహజమేనని, అయితే వాటిని ఎదుర్కొనేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించి ప్రజలకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.ఆరు నెలలుగా ఎల్‌నినో ప్రభావంపై ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఈ కాలంలో కరువు నివారణకు తీసుకున్న ముందస్తు చర్యలేమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. గోదావరి, కృష్ణా నదుల్లో నీరు అందుబాటులో ఉన్నప్పుడే ఎందుకు ఎత్తిపోలేదని, ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలను ఎందుకు పెంచుకోలేదని ప్రశ్నించారు. అందుబాటులోకి వచ్చిన నీటిని సమర్థవంతంగా వినియోగించి రాష్ట్రాన్ని కరువు బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.
కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముందస్తు ప్రణాళికలతో నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించి రైతులకు సాగునీరు అందించేవారని, విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకునేవారని పేర్కొన్నారు. బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయని, విద్యుత్ సంక్షోభం వచ్చే అవకాశం ఉందని హెచ్చరికలు వస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు అప్రమత్తం కావడం లేదని నిలదీశారు.
ఎల్‌నినో ప్రపంచవ్యాప్త సమస్య అయినప్పుడు పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు ఎలా ఉన్నాయో, తెలంగాణలో రిజర్వాయర్లు ఎందుకు వెలవెలబోతున్నాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు. కరువు పేరుతో వ్యవసాయానికి నీరు అందించలేమని ముందుగానే చేతులెత్తేయడం రైతులను సంక్షోభంలోకి నెట్టడమేనని విమర్శించారు.
కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు నీటి నిల్వలు, విద్యుత్ సరఫరా,ప్రత్యామ్నాయ పంటలు, పశుగ్రాసం, ఉపాధి హామీ పథకం వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. బియ్యం ధరలు పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదన్నారు.కరోనా సమయంలో కేసీఆర్ ప్రభుత్వం వలస కూలీలను సైతం తెలంగాణ బిడ్డలుగా భావించి ఆదుకుందని గుర్తుచేశారు. కేసీఆర్‌పై విమర్శలు చేయడానికి చూపిస్తున్న శ్రద్ధలో కనీసం కొంతైనా రైతులకు నీళ్లు అందించడం, కరువు నివారణ చర్యలు చేపట్టడంపై చూపించాలని హితవు పలికారు. కరువు వస్తుందని తెలిసినా ముందస్తు చర్యలు తీసుకోలేని ప్రభుత్వం ప్రజలకు ఏ విధంగా అండగా నిలుస్తుందని ప్రశ్నించారు.

బీఆర్ఎస్‌లో చేరిన వారు:

ఉప సర్పంచ్ అంగోతు మునియా, వార్డు సభ్యులు కేతావత్ హరియా, మేగావత్ కిషన్, కేతావత్ మంగ్తా, ముడావత్ బాలా, మేగావత్ హనుము బావాజీ, మేగావత్ కృష్ణ, కేతావత్ సంతోష్, జాతవత్ రాజా, జాతవత్ నాగేష్, కేతావత్ కుమార్, ఆంగోతు రమేష్, ముడావత్ శ్రీనివాస్ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెల్లుగురి పల్లపు రెడ్డి, సర్పంచులు కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రైనబోయిన శ్రీను, ఆడెపు నగేష్, రమావత్ కిషన్, అర్వపల్లి సర్పంచ్ హ, తోటకూరి పరమేష్, బొడ్డుపల్లి మహేందర్, రమావత్ శ్రీను, రమావత్ దామోదర్, అనిల్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

టు వీలర్ మెకానిక్ లను ప్రభుత్వం ఆదుకోవాలి

భువనగిరి,నవంబర్ 1(ప్రజాజ్యోతి):
కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు మెకానిక్ లను అసంఘటిత కార్మికులుగా గుర్తించి,మెకానిక్



కార్పోరేషన్ ఏర్పాటు చేయాలనితెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుతోడేటి బాబుఅన్నారు.ఆదివారం యాదాద్రి భువనగిరిజిల్లా కేంద్రంలోని,తెలంగాణ రాష్ట్ర,అల్ టూ-వీల్లర్స్ మెకానిక్ వెల్ఫ్ ర్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తోడేటి బాబు మాట్లాడుతూటూ వీలర్ మెకానికు లమైన,మేము చాలీచాలని ఆదాయంతో కుటుంబాలను పోషించుకోలేక దుర్భరమైన జీవితాలను గడుపుతున్నామని అదేవిధంగా వృత్తిలో భాగంగా ఆయిల్ గ్రీస్,పెట్రోల్ పొగవలన మేము త్వరగా అనారోగ్య పాలై అవస్థలుపడుతు న్నాము.దీనికి ఖరీదైన వైద్యంచేయించుకునే స్థితిలో మా మెకానిక్ లేరు.ఎవరైనా మెకానికులు ఇబ్బంది పడుతున్న వారిని ఆదుకునే నాధుడు లేడు ఉన్నంతవరకు మెకానిక్ పని చేసి వృద్ధాప్యం వచ్చిన తర్వాత ఏ పని చెయ్యాలో తెలియక కుటుంబం పోషించలేక వేదన కృంగిపోతున్నామని కావున మా సమస్యలను గుర్తించి ప్రభుత్వం ద్వారా పదివేల పింఛన్ ఇప్పించాలని కోరారు.అదే విధంగా ఆటో మొబైల్ స్పెర్ పార్ట్స్ పై మెకానిక్ కోసం సెస్ పన్ను 3%విధించి మెకానిక్లకు కల్పించాలి. మెకానిక్ షాపునకు ఉచితంగా విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలి.షోరూం నుండి విడుదలయ్యే కొత్త వాహనాలకు మెకానిక్ కు సెస్సున్ను విధించి ఆ పన్ను ద్వారా సమకూరిన ఆదాయంతో మెకానిక్



కు ప్రత్యేక సంక్షేమ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి. పని చేసే ప్రతి మెకానిక్కు కనీస వేతనాల చట్టం తీసుకురావాలి. హైదరా బాద్లో మెకానిక్ల కోసం వృత్తి విద్యా కోసం శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలి.దీని కోసం ఒక ఎకరం స్థలం కేటాయించి ప్రభుత్వం ద్వారా ఒక భవనాన్ని నిర్మించి ఇవ్వాలి. కొత్త టెక్నాలజీతో వచ్చే వాహనాలను కంప్యూటర్ ద్వారా రిపేర్ చేయుటకు మెకానిక్లకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలి. మెకానిక్ షాపుల ఏర్పాటు చేసుకోవడానికి మెకానిక్కు సబ్సిడీ కూడిన రుణాలు మంజూరు చేయాలి. జిల్లాలతో పాటుగా మండలాన్ని,ఒక యూనిట్గా పరిగణించి ప్రతి మండల కేంద్రంలో మెకానిక్ల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించాలి.ప్రతి జిల్లాలో మండలాలలో టూవీలర్ మెకానిక్ కోసం "ఆటోనగర్" ఏర్పాటు చేయాలి. నిరక్షరాస్యత, పేదరికంలో మగ్గుతున్న వారే మెకానిక్లుగా మారు తున్నారు.కాబట్టి విద్యార్హతతో సంబంధం లేకుండా ఆధార్కార్డుతో మెకానిక్లకు డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జిల్లా మరియు మండలాల ప్రెసిడెంట్లు మరియు సెక్రెటరీలు, బాడీమెంబర్స్, మెకానిక్ సోదరులు & సర్వో ఆయిల్ కంపనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

రాహుల్ గాంధీ నాయకత్వంలో ఢిల్లీలో 'ఓట్ బచావో – దేశ్ బచావో' మహా ధర్నా
తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ శ్రేణులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం

దేవరకొండ, నవంబర్ 01, (ప్రజా జ్యోతి) :
ప్రజాస్వామ్య వ్యవస్థలు, రాజ్యాంగ సంస్థల స్వతంత్రత, ప్రజల ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో



ఆదివారం ఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీలా మైదానంలో నిర్వహించిన 'ఓట్ బచావో – దేశ్ బచావో' మహా ధర్నాలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు, నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆందోళనకు సంఘీభావం తెలిపారు.

తెలంగాణ భవన్‌లో సీఎం దిశానిర్దేశం:

ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై మహా ధర్నా నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి బాలు నాయక్ పాల్గొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి ఓటుకు సమాన విలువ, గౌరవం ఉండాలని, ఎన్నికల సంఘం ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సీఎం పేర్కొన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

ఎన్నికల సంఘం తీరుపై కాంగ్రెస్ విమర్శలు:

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయని, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సార్) ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు, ఓటర్ల పేర్ల తొలగింపుపై సమగ్ర వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా



చేయాలని రాహుల్ గాంధీ నాయకత్వంలో నిర్వహించిన ఈ ధర్నాలో కాంగ్రెస్ నేతలు నినదించారు.

దేవరకొండ నుంచి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు దేవరకొండ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండలల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఢిల్లీకి తరలివచ్చారు. ఎమ్మెల్యే బాలు నాయక్ రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి రాంలీలా మైదానంలో జరిగిన మహా ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటం, ప్రతి పౌరుడి ఓటు హక్కును సంరక్షించడం కోసం పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఢిల్లీ మహా ధర్నాలో దేవరకొండ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా పార్టీ శ్రేణుల ఐక్యతను చాటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గానికి చెందిన జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నేడు మోతె మండలానికి ఎమ్మెల్యే రాక

మూడు గ్రామాల్లో పరామర్శలు..
విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్న ఎమ్మెల్యే



మోతె నవంబర్1(ప్రజాజ్యోతి):
కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సోమవారం మోతె మండలంలో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు రాయికుంట తండాలో భూక్య బిచ్య కుటుంబాన్ని పరామర్శిస్తారు. 11:30 గంటలకు రాందాస్ తండాలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భూక్య దస్రు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు రాంపురం తండాలో అనారోగ్యంతో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొర్ర రాములు నాయక్‌ను పరామర్శిస్తారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి కోరారు.

కుక్కలతో భయం.. భయంతో బతుకులు

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 01 (ప్రజాజ్యోతి):
పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. రోడ్లపై గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు ఒంటరిగా



బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. రాత్రివేళల్లో వీధుల్లో నడవాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉదయం వాకింగ్‌కు వెళ్లేవారు, ద్విచక్ర వాహనదారులు కుక్కల దాడుల భయంతో ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఏ కుక్క వెంటపడుతుందో, ఎప్పుడు దాడి చేస్తుందో తెలియని పరిస్థితి. కుక్కల బెడదపై ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ముందుగానే మున్సిపల్, మండల అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

మోర్తాడ్ ఆప్కారి శాఖ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనం వేలం పాట



మోర్తాడ్,నవంబర్1 (ప్రజా జ్యోతి): 05-11-2026 గురువారం రోజున నాటు సారా కేసులో పట్టు బడిన ద్విచక్ర వాహనం వేలం పాట ఉదయం : 10-00 గంటలకు మోర్తాడ్ ఆప్కారి స్టేషన్ నందు నిర్వహించబడు నని. ఇట్టి వేలం పాటలో పాల్గొన దలిచినవారు 25% ఈ ఎండి. చెల్లించి వేలం పాటలో పాల్గొనవలసిందిగా మధ్య నిషేధ, ఆబ్కారి శాఖ మోర్తాడ్ఎస్హెచ్ఓ గుండప్ప తెలియజేశారు .

చలో ఢిల్లీ - ఓట్ బచావో, దేశ్ బచావో

సిరికొండ, ప్రజా జ్యోతి



దేశ రాజధాని ఢిల్లీలోని రాంలీలా మైదానంలో, రాహుల్ గాంధీ గారి పిలుపు మేరకు నిర్వహించిన "ఓట్ బచావో – దేశ్ బచావో" కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ యువ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు గౌరవ శ్రీ ఉదయ్ భాను చిబ్ , తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, రాష్ట్ర కో-ఇన్‌చార్జ్ ఖాలిద్ , రోష్ని జైశ్వాల్ , భవ్య gmతో పాటు నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుంపల్లి మహేందర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంతోష్ నాయక్ గారు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుంపల్లి మహేందర్ మాట్లాడుతూ: "భారత రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్యంలో ఓటు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు. ప్రజల ఓటు హక్కును అన్యాయంగా తొలగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. ఇలాంటి ప్రజావ్యతిరేక చర్యలను ప్రశ్నించేందుకు దేశ ప్రజలందరూ ఐక్యంగా ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు.

కోటగల్లి మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 1 (ప్రజాజ్యోతి) :

నిజామాబాద్ నగరం లోని కోటగల్లి మాల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. కోటగల్లి మాల సంఘం నుంచి ప్రారంభమైన బోనాలు మొదట పోత లింగయ్య గుడి బయలుదేరి తర్వాత కోట గల్లి లోని మైసమ్మ గుడి చివరగా పోచమ్మ గల్లి లోని పోచమ్మ గుడి వరకు చేరింది. ఈ సందర్భంగా కోటగల్లి మాల సంఘం అధ్యక్షులు నల్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సక్కీ సతీష్ మాట్లాడుతూ పంటలు చేతికి వచ్చిన తర్వాత జరుపుకునే తొలి పండుగ బోనాల పండుగ అని అన్నారు. గతంలో అంటువ్యాధులు వ్యాపించినప్పుడు అమ్మవారి ఆగ్రహం వల్లే ఇవి వచ్చాయని నమ్మి ఆమెను శాంతింపజేయడానికి బోనాలు సమర్పించేవారని తెలిపారు. అమ్మవారిని వేడుకునేందుకు బోనాలు తీసామని వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి చెక్క సాగర్, ముఖ్య సలహాదారులు సుంకరి నారాయణ, నాయకులు నల్ల రాజారావు, సక్కీ శేఖర్, నల్ల గంగాధర్, తాటి పోచయ్య, సుంకరి అబ్బయ్య, సక్కి వేణు, సాధు వినోద్ తదితరులు పాల్గొన్నారు.



అధ్వానంగా ఆర్టీసీ బస్టాండ్.. నిజామాబాద్ నగర అభివృద్ధి కమిటీ

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 1 (ప్రజాజ్యోతి) :

నిజామాబాద్ ఆర్టీసీ బస్టాండ్ అనేక సమస్యలతో అధ్వానంగా తయారయ్యిందని, మురికి కూపం గా మారి ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నారని నిజామాబాద్ నగర అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు దీకొండ యాదగిరి ఆరోపించారు. ఆదివారం నగర అభివృద్ధి కమిటీ ప్రతినిధులు నిజామాబాద్ ఆర్టీసీ బస్టాండ్ లో నెలకొన్న పరిస్థితులను అధ్యయనం చేశారు.ఎంట్రన్స్ నుండి పెద్ద పెద్ద గుంతలతో ప్రాణాంతకంగా మారాయని, వాహనదారులు భయం గా లోపలికి రావాల్సి వస్తోందని,ఎలాంటి పార్కింగ్ స్థలాలు లేవని, మరుగుదొడ్లు నిర్వహణ అధ్వానంగా ఉన్నాయని, అధికారులు పట్టించుకుంటున్నట్టుగా లేదని వారు ఆరోపించారు. చుట్టూతా ఓపెన్ డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని రాత్రిపూట ప్రయాణికులకు ప్రాణాంతకంగా ఆ గుంతలు మారాయని ఆరోపించారు. ప్రతినిధి బృందం ఆదాయం వస్తున్న బస్టాండును మాత్రం



బస్టాండు మొత్తం పరిశీలించారు. ప్రయాణికులకు స్వచ్ఛమైన తాగునీరు అందటం లేదని, లక్షలాది రూపాయలు వివిధ మార్గాల ద్వారా మురికి కూపం గా మార్చారని ఆరోపించారు. ప్రయాణికులకు కూర్చునేందుకు కూడా సరైన వసతులు లేవని, వేలాదిమంది ప్రయాణిస్తున్న టువంటి బస్టాండ్ లో వాటర్ ట్యాంక్ లేకపోవటం, బోర్వెల్ 24 గంటలు నడుస్తూనే ఉంటుందని నీరు వృధాగా పోతున్నా కూడా జాగ్రత్తలు తీసుకోవడం లేదని ఆరోపించారు హోర్డింగ్ కోసం ఇరుకుగా ఉన్న బస్టాండ్లో ఎక్కువ స్థలాన్ని కేటాయించటం వలన ఇరుకుగా మారిందని వారు ఆరోపించారు. కాలక్షేపానికి బస్టాండ్ లో టీవీలు లేవు. ప్లాట్ ఫామ్ లన్ని అశుభ్రతతో, గోడలకు బూజుబట్టి ఉన్నాయి. కూర్చునేందుకు సీట్లు కూడా సక్రమంగా లేవు. నగర అభివృద్ధి కమిటీ అధ్యయన కమిటీలో ప్రధాన కార్యదర్శి కే. రామ్మోహన్రావు ప్రతినిధులు డాక్టర్ రవీంద్రనాథ్ సూరి, బాస రాజేశ్వర్, వెంకటేశ్వరరావు, ఉమాకాంత్, భూపతి రావు, లక్ష్మీనారాయణ, మధుసూదన్, గంగాధర్, □ఈ వి ఎల్ నారాయణ, ప్రసాద్ రావు, లావు వీరయ్య, సాదుద్దీన్,సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో నాటు బాంబుల పేలుడు.. ఆరుగురికి గాయాలు!

పందుల వేట కోసం నిల్వ ఉంచిన బాంబులు పేలి ప్రమాదం.. ఇద్దరి పరిస్థితి విషమం

బాన్సువాడ, నవంబర్ 1 (ప్రజాజ్యోతి): బాన్సువాడ పట్టణంలోని ఎర్రమన్ కచ్చా ప్రాంతంలో



ఆదివారం నాటు బాంబులు పేలడంతో తీవ్ర కలకలం రేగింది. పందుల వేట కోసం నిల్వ ఉంచిన బాంబులు ప్రమాదవశాత్తు పేలడంతో ఆరుగురు గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. స్థానికుల వివరాల ప్రకారం.. ఎర్రమన్ కచ్చా ప్రాంతానికి చెందిన దాసరి లక్ష్మయ్య ఇంటి వద్ద మోపెడ్‌లో పందుల వేట కోసం నాటు బాంబులు నిల్వ ఉంచారు. ఈ క్రమంలో లక్ష్మయ్య బాంబును నేలకేసి కొట్టడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. పేలుడు ధాటికి లక్ష్మయ్యతో పాటు మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటన జరిగిన వెంటనే స్థానికులు స్పందించి క్షతగాత్రులను బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉన్న ఇద్దరిని మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. బాంబులు ఎక్కడి నుంచి తీసుకొచ్చారు? వాటిని ఎందుకు నిల్వ ఉంచారు? పేలుడుకు దారితీసిన పరిస్థితులేమిటి? అనే కోణాల్లో విచారణ చేపట్టారు.

నాటు బాంబుల వినియోగంపై ఆందోళన:

పందుల వేట కోసం నాటు బాంబుల వినియోగం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతోంది. అడవి పందులను



వేటాడేందుకు పేలుడు పదార్థాలను ఉపయోగించడం వల్ల వేటగాళ్లతో పాటు సమీప ప్రాంతాల్లో నివసించే ప్రజలు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉంది. మరోవైపు రాళ్లను పగల గొట్టేందుకు కొన్ని ప్రాంతాల్లో జిలెటిన్ స్టిక్స్ వంటి పేలుడు పదార్థాలను వినియోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలను నిల్వ ఉంచడం, వినియోగించడంపై అధికారులు నిఘా పెంచాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ఈ పేలుడు ఘటనతో ఎర్రమన్ కచ్చా ప్రాంతంలో భయాందోళనలు నెలకొన్నాయి. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా నాటు బాంబుల తయారీ, నిల్వ, వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అల్లాపూర్ వాసికి సీఎం సహాయ నిధి ద్వారా రూ.2.50 లక్షల మంజూరు

ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు చొరవతో బాధితురాలికి వైద్యసాయం

పిట్లం, నవంబర్ 1 (ప్రజాజ్యోతి): పిట్లం మండల కేంద్రంలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన నడిమింటి సాయవ్వ (నరగొండ) అనారోగ్యంతో బాధపడుతుండగా, మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.2.50 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) మంజూరైంది. సాయవ్వ అనారోగ్య పరిస్థితిని తెలుసుకున్న



అల్లాపూర్ గ్రామ సర్పంచ్ విజయ్ పోచయ్య వెంటనే స్పందించారు. బాధితురాలికి వైద్యసాయం అందించాలనే ఉద్దేశంతో ఈ విషయాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2,50,000 ఎల్ఓసీ మంజూరైంది. ఈ నిధుల ద్వారా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో సాయవ్వకు మెరుగైన వైద్యం అందనుంది. అనారోగ్యంతో బాధపడుతున్న తమ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచి, వైద్యసాయం అందించేందుకు సహకరించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావుకు బాధితురాలి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ్ పోచయ్య ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు.

నిజామాబాద్ NIZAMABAD

ప్రజాజ్యోతి

హల్గోల్ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ కు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ గా ఎంపిక

★ హర్షతిరేకల మధ్య అభినందన సభ

జహీరాబాద్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి న్యూస్) జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని అల్లోల్ గ్రామంలో ఉన్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ కి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ గా ఎంపిక కావడంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఆనందోత్సవాల మధ్య అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ హాజరై పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హల్గోల్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సుగా ఎంపిక కావడం జహీరాబాద్ నియోజకవర్గానికి గర్వ కారణమని పేర్కొన్నారు. ఈ గుర్తింపుకు సహాయ సహకారాలు అందించిన (టిజియం ఆర్ ఇఐఎస్) చైర్మన్ ఫహీం ఖురేషి, మైనార్టీ మంత్రి అజారుద్దీన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ గుర్తింపుకు పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య బోధన, ఉపాధ్యాయు ల కృషికి, అంకితభావనికి నిదర్శనం అన్నారు. విద్యారంగంలో ఇలాంటి గుర్తింపులు మరిన్ని విద్యాసంస్థలకు స్ఫూర్తి నిస్తాయిని విద్యార్థులకు మెరుగైన విద్య అవకాశాలు కల్పించడంతోపాటు వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని తెలిపారు. మైనార్టీ విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న అపకాశాలను సద్విని యోగం చేసుకుంటూ పాఠశాల మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి కృషిచేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. అలాగే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ పాఠశాలలో ఉపాధ్యాయు లు బోధించిన పాఠాలను శ్రద్ధగా వింటూ,ఉపాధ్యాయు లు సూచనలు పాటిస్తూ భవిష్యత్తులో మంచి మంచి స్థానాలలో ఉండాలని తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయు లు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.







ఘనంగా ఉజ్జయిని జగద్గురువు లకు లక్ష బిల్వార్చన

★ వీరశైవ లింగాయత్ జిల్లా సమాజం పెద్ద ఎత్తున హాజరు

జహీరాబాద్, నవంబర్ 01(ప్రజా జ్యోతి న్యూస్) కర్ణాటక, మధ్యప్రదేశ్‌లోని సద్గురు సింహాసన మహా సంస్థాన పీఠాధి పతులు, శ్రీమద్ ఉజ్జయిని సద్గురు పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ 1008 జగద్గురు సిద్ధలింగ





రాజదేశి కేంద్ర శివాచార్య భగవత్పాద మహాస్వాముల వారికి లక్ష బిల్వార్చన మహోత్సవాన్ని ఆదివారం జహీరాబాద్‌లో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు, పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షుడు ఇప నర్సింలు మాట్లాడుతూ జగద్గురువుల దివ్య ఆశీస్సులు పొందే పవిత్ర కార్యక్రమంలో సమాజ బంధువు లందరూ భాగస్వాములు కావడం సంతోషకర మన్నారు. జగద్గురువుల ఆశీస్సులు అందరూ పొందాలని ఆకాంక్షించారు. భక్తుల సమక్షంలో లక్ష బిల్వార్చన కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.


నీటిని కాపాడండి - భూమిని రక్షించండి

★ భవితరాల భవిష్యత్తుకు నీటి సంరక్షణే కీలకం

★ ఆదర్శ్ నగర్ వెల్ఫేర్ సొసైటీ, యోగా సమితి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

★ నీటి పొదుపుతో పాటు విద్యుత్ ఆదాపై ప్రజలకు పలు సూచనలు చేసిన మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్

జహీరాబాద్ నవంబర్ 01(ప్రజా జ్యోతి న్యూస్) నీటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని,



ప్రకృతి వనరులను కాపాడుకోవడం ద్వారానే భవితరాలకు సురక్షితమైన భవిష్యత్తును అందించగల మని జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ అన్నారు. జహీరాబాద్ పట్టణం లోని ఒకటవ వార్డులో ఆదర్శ్ నగర్ వెల్ఫేర్ సొసైటీ మరియు యోగాసమితి సంయుక్త ఆధ్వర్యంలో నీటిని కాపాడండి – భూమిని రక్షించండి" అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపు, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతపై ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ, నీరు లేనిదే జీవం లేదని, మానవ మనుగడతో పాటు వ్యవసాయం, పర్యావరణ సమతుల్యతకు నీరు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో భూగర్భ జలాలు తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నీటి విలువను గుర్తించి పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ఇంట్లో నీటి కుళాయిలను అవసరం లేనప్పుడు మూసివేయడం, నీటి లీకేజీలను వెంటనే అరికట్టడం, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే చర్యలు చేపట్టడం వంటి అలవాట్లను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే విద్యుత్ ఆదా కూడా పర్యావరణ పరిరక్షణలో ముఖ్యమైన భాగం అని తెలిపారు. అవసరం లేని సమయంలో లైట్లు, ఫ్యాన్లు, ఇతర విద్యుత్ పరికరాలను ఆపివేయాలని,విద్యుత్ ను వృధా చేయకుండా బాధ్యత యుతంగా వినియోగించా లని సూచించారు. చిన్న చిన్న పొదుపు చర్యలే సమాజంలో పెద్ద మార్పుకు దారి తీస్తాయని పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెట్లను సంరక్షించడం వంటి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని



కోరారు. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడికి కూడా సమాన బాధ్యత ఉందని స్పష్టం చేశారు.ప్రత్యేకించి యువత,మహిళలు విద్యార్థులు నీటి సంరక్షణపై కుటుంబ సభ్యు లకు, చుట్టుప్రక్కల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ★ నేటి తరంలో నీటి పొదుపుపై చైతన్యం పెంపొందిస్తే రేపటి తరాలకు నీటి కొరత లేని సమాజాన్ని అందించగల మని అన్నారు. ఆదర్శనగర్ వెల్ఫేర్ సొసైటీ, యోగ సమితి చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి సామాజిక చైతన్య కార్యక్రమాలకు మున్సి పాలిటీ తరఫున ఎల్లప్పుడూ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ ర్యాలీ ద్వారా నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపు, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సామాజిక బాధ్యతను చాటారు. పట్టణ అభివృద్ధి తో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి ప్రభాకర్, ఏఈ వెంకటేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు రంగ అరుణ్, జహంగీర్ ఆదర్శ్ నగర్ వెల్ఫేర్ సొసైటీ మరియు యోగాసమితి సభ్యులు, వార్డు ప్రజలు ప్రజా ప్రతినిధులు మొదలగు వారు పాల్గొన్నారు.

తుపానుపై ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి..

రైతులు తమవరి కోతలను వాయిదా వేసుకోవాలన్నారు

డలాల్లోనేఅధికారులు అందుబాటులో ఉండాలి.

అర్నబ్ తుఫాన్ నేపథ్యంలో మెదక్ జిల్లా అధికారులకు, రైతులకు కలెక్టర్ ప్రతిమాసింగ్ కీలక సూచనలు

కలెక్టర్ ప్రతిమా సింగ్

నవంబర్ 1 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :



అర్నబ్ తుపాను ప్రభావంతో వర్షాలు పడుతున్న నేపథ్యంలోరైతులు,అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు రైతులకు ముందస్తు సమాచారం అందిస్తూ పంటల నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల ప్రకారం తుఫాను ప్రభావంతో జిల్లాలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో. అప్రమత్తత కొనసాగించాలని సూచించారు. రైతులను ముందుగానే అప్రమత్తం చేసి పంట రక్షణ చర్యలపై వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు అందించాలన్నారు. రైతులు తమ వరి కోతలను వాయిదా వేసుకోవాలన్నారు పంటలు చేతికి వచ్చిన వరి ధాన్యాన్ని సంరక్షించుకోవాలని వర్షానికి ధాన్యం తడవకుండా టార్పాలిస్తో రక్షించుకోవాలన్నారు అత్యవసర పరిస్థితుల్లో అధికారులు తక్షణమే స్పందించి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ అధికారు లకు సూచించారు.

కొల్చారంలో పెద్దమ్మ తల్లి ఆలయ గడప ప్రతిష్ఠాపన మహోత్సవం....

కొల్చారం, నవంబర్ 01(ప్రజా జ్యోతి):

మండల కేంద్రమైన కొల్చారంలో ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి ఆలయ గడప ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో



నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గడపను ప్రతిష్ఠించారు. ప్రతి ఇంటి నుండి రాగి కలశం లో నీళ్లు, పసుపు, కుంకుమ, పువ్వులు, కొబ్బరికాయలు తెచ్చి స్త్రీలు పెద్ద ఎత్తున భక్తిశ్రద్ధలతో గడప ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

పిల్లుట్లలో ఆడబిడ్డలకు 'మహాలక్ష్మి కానుక'

శివ్వంపేట, ప్రజాజ్యోతి నవంబర్ 01:

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు హంసనపల్లి చంద్రశేఖర్ రెడ్డి (రాఘవరెడ్డి



కుమారుడు) గ్రామంలో జన్మించిన ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి రూ.2,500 చొప్పున 'మహాలక్ష్మి కానుక' అందజేశారు.ఈ సందర్భంగా నలుగురు లబ్ధిదారు లకు మొత్తం రూ.10 వేల నగదును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర మురళీ గౌడ్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవరెడ్డి,వార్డు సభ్యులు,వివిధ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు. ఆడబిడ్డల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అందించిన ఈ కానుక పట్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

మల్లన్న క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

కొమురవెల్లి, నవంబర్ 01 (ప్రజాజ్యోతి):- ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో కొమురవెల్లికి తరలివచ్చి మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. శనివారం సాయంత్రం నుంచే భక్తులు కొమురవెల్లికి చేరుకోవడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఆదివారం తెల్లవారుజామున భక్తులు కోనేటిలో పుణ్యస్నానాలు ఆచరించి, అనంతరం క్యూ లైన్లలో బారులు తీరారు. మల్లన్నా.. మల్లన్నా.. మమ్మేలు స్వామి' అంటూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో కొమురవెల్లి మల్లన్న క్షేత్రం ఆధ్యాత్మిక సందడితో కళకళలాడింది.



మెదక్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

గ్రామం యూనిట్గా కరువు అంచనా వేయాలి

ఎకరాకు 50,000 నష్ట పరిహారం చెల్లించాలి

నవంబర్ 5 నుండి 8 వరకు జిల్లా వ్యాప్తంగా పర్యటనలు

నవంబర్ 9,10 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు

ధాన్యం సేకరణలో అక్రమాలకు పాల్పడుతున్నా రైస్ మిలర్స్ పై చర్యలు తీసుకోవాలి

పిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యం అడివయ్య

నవంబర్ 1 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి: సిపిఎం మెదక్ జిల్లా కమిటీ సమావేశం ఆదివారం కేవల్ కిషన్ భవన్ లో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె మల్లేష్ అధ్యక్షతన జరిగింది.సమావేశానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యం అడివయ్య హాజరై మాట్లాడుతూ... రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉందని అన్నారు.ఎలినినో ప్రభావం వలన వర్షాలు పడక పంటలు ఎండిపోయినయని అన్నారు.కరువు నివారణ చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలం చెందిందని



అన్నారు. కరువు నివారణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజి ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ తీవ్రమైన సంక్షోభం ఎదురుకుంటుందని అన్నారు.మెదక్ జిల్లాలో 21 మండలాలు ఉంటే ఒక్క మనోహరబాద్ మండలాన్ని మాత్రమే కరువుమండలంగా ప్రకటించారాని అన్నారు. మిగతా మండలాల్లో పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలవుతున్నారని అన్నారు.ఎకరానికి పంట నష్టం 50000 చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కరువు నివారణ కోసం 10,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజి కేటాయించాలని డిమాండ్ చేశారు.జిల్లాలో తాగు నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని, త్రాగు నీటి సరఫరా కోసం ప్రత్యేమ్నాయ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.జిల్లాలో రైతులు వేసిన పంటల వివరాలను ప్రకటించి, ఎన్ని ఎకరాల్లో పంటలు ఎండిపోయినయో వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. గ్రామం యూనిట్గా పంట నష్టాన్ని లెక్కించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఎండిపోయిన రైతుల పంటలను పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా అధికారులు ఎండిన పంటలను నిర్దిష్టంగా అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా నవంబర్ 5 నుండి 8 వరకు గ్రామాల్లో కరువు పర్యటనలు చేస్తున్నామని, నవంబర్ 9,10 తేదీల్లో తహసీల్దార్ కార్యాలయల ముందు ధర్నాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని పక్కదారి పట్టించి సీఎంఆర్ అప్పగించని రైస్ మిల్లర్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సీఎంఆర్ కోసం సేకరించిన ధాన్యంలో 3029 టన్నుల బియ్యం తక్కువగా ఉన్నాయని గుర్తించిన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లాలో 14 రైస్ మిల్లులపై కేసులు నమోదు చేసి అధికారులు చేతులు దులుకుం టున్నారని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లులో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ, కె మల్లేశం, బిబస్వరాజు, బాలమణి తదితరులు పాల్గొన్నారు

శ్రీమార్కండేయ మహర్షి శివాలయం నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సహకారం

3టన్నుల స్టీల్, 200 బస్తాల సిమెంట్ పంపిణీ కృతజ్ఞతలు తెలిపిన మండల పద్మశాలి సంఘం

నవంబర్ 1 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి):

కౌడిపల్లి గ్రామంలోపద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మార్కండేయ మహర్షి శివాలయం నిర్మాణానికి నేనున్నా నంటూ తన దాతృత్వాన్ని చాటుకున్న మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కి పద్మశాలి సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిసికే నర్సింలు, జిల్లా యువత అధ్యక్షుడు పోల నవీన్ కుమార్ మాట్లాడుతూ కౌడిపల్లిలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా శ్రీ మార్కండేయ మహర్షి శివాలయం నిర్మాణం పనులు జరుగుతున్నాయి అన్నారు. ఆలయ నిర్మాణం కోసం సహకరించాలని కోరగానే స్థల సేకరణ తనవంతుగా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సహకరించారని చెప్పారు. ప్రస్తుతం ఆలయ నిర్మాణం జరుగుతుండగా అడిగిన వెంటనే 3టన్నుల స్టీల్, 200 బస్తాల సిమెంటు పంపిణీ చేసి తన ఉదార స్వభావాన్ని, సేవా గుణాన్ని చాటుకున్నారని కొనియాడారు. కౌడిపల్లి లో ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం, పోచమ్మ దేవి, ఎల్లమ్మ దేవి ఆలయాన్ని నిర్మించారని తెలిపారు. దీంతోపాటు పెద్ద చెరువుపై శ్రీకట్టమైసమ్మ దేవి, గంగమ్మ తల్లి దేవాలయం, కౌడిపల్లి శివారులో అడవి ప్రాంతంలో బట్టెమ్మ దేవి ఆలయం, కౌడిపల్లి పల్లె గడ్డలో శివాలయాన్ని సొంత ఖర్చులతో నిర్మిస్తున్నారని తెలిపారు. పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి సైతం సహాయ సహకారాలు అందిస్తున్నారని, దీంతోపాటు శ్రీ మార్కండేయ మహర్షి శివాలయం నిర్మాణానికి తన వంతుగా సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారని చెప్పారు. ఆలయ నిర్మాణంలో అపర భగీరథుడుగా పేరు తెచ్చు కున్నాడని కొనియాడారు. ఈ సందర్భంగా



పద్మశాలీలు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కి రుణపడి ఉంటారని చెప్పారు. ఈ కార్యక్ర మంలో పద్మశాలి సంఘం నాయకులు పద్మ దుర్గయ్య, కోమటి సాలెశ్రీనివాస్,పద్మస త్యనారాయణ, మంత్రి కృష్ణ, మంత్రి ఆంజనేయులు, సంభారపు తిరుమలేష్, పొన్న వెంకటేశం, ఆర్ఎంపి రవి, ఆర్.ఎం.పి శ్రీనివాస్, నరేందర్, పద్మ వీరేష్, పద్మ మహేందర్, పోల పురుషోత్తం, మంత్రి గంగారం, పోల లక్ష్మణ్, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువల రక్షణే కాంగ్రెస్ లక్ష్యం

ఓటు చోరీ వ్యవహారంలో సీ.ఈ.సీ. రాజీనామా చేయాలి

కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాక ప్రతినిధి నవంబర్ 01(ప్రజా జ్యోతి):

ఎన్నికల వ్యవహారంలో పారదర్శకత ప్రజాస్వామ్య విలువల రక్షణ కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఓటు చోరీ ఆరోపణలు, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత అంశాలపై కాంగ్రెస్ పార్టీ దేశ రాజధాని ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన భారీ



ర్యాలీ, నిరసన కార్యక్రమానికి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఓటు హక్కుల పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజాస్వామ్య విలువలు కాపాడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. ఓటు చోరీ ఘటనలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యం లో ఓటు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని, ఆ హక్కుకు ఎలాంటి విఘాతం కలగకుండా ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులు, విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ఎల్లప్పుడు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం ఆయా మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ లు ,మండల పార్టీ అధ్యక్షులు ,జిల్లా అధికార ప్రతినిధులు జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల నెరవేరింది..

గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ హర్షం వ్యక్తం చేసిన శంకరాయకుంట గ్రామస్తులు

చిన్నకోడూరు, నవంబరు01, (ప్రజాజ్యోతి):

దశాబ్దాల నాటి గ్రామస్తుల కల సాకారమైంది. ఇన్నాళ్లపాటు మధిర గ్రామంగా ఉంటూ ఇటీవలే నూతన



గ్రామపంచాయతీగా ఆవిర్భవించిన శంకరాయ కుంట గ్రామానికి కొత్త కళొచ్చింది.వివిజి రాంజీ పథకం కింద నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి అనుమతులు రావడంతో ఆదివారం నాడు గ్రామస్తులు పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీగా ఏర్పడిన కొద్ది రోజులకే సర్పంచ్ ఎన్నికలు రావడతో శంకరాయకుంట గ్రామ ప్రజలంతా ఏకతాటిపై నిలిచి ఉన్నత విద్యావంతు డైన మాకు మహేష్ ను సర్పంచు గా ఎన్నుకున్నారు. అతి తక్కువ కాలంలోనే పట్టుబట్టిమరి గ్రామ పంచాయతీ భవన నిర్మాణం ఖచ్చితంగా జరగాలంటూ ప్రత్యేక చొరవ చూపి జీపీ నిర్మాణానికి అవసరమైన అనుమతులను సాధించడం పట్ల గ్రామస్తులు సర్పంచ్ ను అభినందిం చారు. పాలనాపరంగా ఇన్నాళ్లపాటు ఇబ్బందులు ఎన్నో ఇబ్బందులు పడ్డామని ఇక గ్రామస్తుల సమిష్టి కృషితో శంకరాయ కుంట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించి మండలంలోనే ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా పాలకవర్గం ధీమా వ్యక్తం చేసింది. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాధికదేవ రాజు, పంచాయతీ పాలకవర్గం, గోనపల్లి కస్తూరిపల్లి, ఓబులాపూర్ సర్పంచులు మధుసూదన్ రెడ్డి, తాళ్లప ల్లిస్వామి, రేఖపర్వరాములు,
పిఆర్ ఏఈ తిరుపతిరెడ్డి, కార్యదర్శి రమేష్, గంగపుత్ర సంఘం సభ్యులు, భీష్మ సేన యూత్ సభ్యులతో పాటు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



గజ్వేల్‌ను కరువు మండలంగా ప్రకటించాలి

గజ్వేల్, నవంబర్ 1 (ప్రజా జ్యోతి): గజ్వేల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు మండలాల జాబితాలో గజ్వేల్ మండలానికి చోటు కల్పించకపో వడం విచారకరమన్నారు. ఏ ప్రాతిపదికన కరువు మండలాలను



ఎంపిక చేసి ప్రకటించారో ప్రభుత్వం స్పష్టం చేయాలని ప్రశ్నించారు. మండలంలోని పలు గ్రామాల్లో పంటలను పరిశీలిస్తే 60 శాతానికి పైగా పంటలు నష్టపోయిన పరిస్థితి కనిపిస్తోందని తెలిపారు. ముఖ్యంగా సరిపడా నీరు అందక వరి పంటలో సగానికి పైగా ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమయంలో వర్షాలు కురవకపోవడంతో వరి, పత్తి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. పత్తి రైతులకు కనీసం పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని, అప్పులు చేసి సాగు చేసిన రైతులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని అన్నారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించి వాస్తవ పరిస్థితులను గుర్తించాలని కోరారు. గజ్వేల్ మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించడంతో పాటు, పంటలు నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు వంజరి రాజు, దాతరపల్లి సర్పంచ్ దివ్యరాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు మన్నె శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప స్వామి, బారు అరవింద్, మండల నాయకులు నరేష్ గౌడ్, మహేందర్, నవీన్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన మోత్కూర్ సర్పంచ్,మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు

దోమ నవంబర్ 01 (ప్రజాజ్యోతి) : మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో గ్రామస్తుడైన సండి యాదయ్య ప్రియాంక నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు ను ఆదివారం నాడు మోత్కూర్ గ్రామ సర్పంచ్ కొత్తపేట ఆనంద్ కుమార్





మరియు వికారాబాద్ జిల్లా ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ మరియు మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సండి యాదయ్య ప్రియాంక లకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సండి యాదయ్య గ్రామ పెద్దలను శాలువాతో సన్మానించి తనకు ఇల్లు మంజూరు చేసిన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వానికి,స్థానిక పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్ మరియు మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ సందర్భంగా సర్పంచ్ ఆనంద్ మాట్లాడుతూ...గ్రామంలో అర్హులైన ప్రతి పేదవాడికి విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ కె.ఆనంద్ కుమార్,విజిఒ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ మరియు పిఏసిఎస్ డైరెక్టర్స్ మేడిశెట్టి మల్లేశం,బి.శ్రీనివాస్,వార్డు మెంబర్ సంపెల్లి చెన్నయ్య మరియు మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ గౌకు,రాఘవేందర్ రెడ్డి,ఎర్ర సారంగి,కె.రాఘవేందర్,సండి కృష్ణయ్య మరియు కాంగ్రెస్ యువ నాయకుడు బోయిని కిరణ్ కుమార్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కుల్కచర్ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేర్ రామ్ రెడ్డి జన్మదిన వేడుకలు

చౌడాపూర్ మండల్ (ప్రజాజ్యోతి) నవంబర్ 01 : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేర్ రామ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి మందిపాల్ వెంకట్,చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగుళ్లపల్లి మొగులయ్య పాల్గొని షేర్ రామ్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.షేర్



రామ్ రెడ్డి రాజకీయాల్లో సీనియర్ నాయకుడిగా ఉంటూ,పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ నాయకులు,కార్యకర్తలతో కలిసిమెలిసి ముందుకు సాగుతున్నారని అన్నారు.ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ,పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తనదైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.ఆయన ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ జన్మదిన వేడుకల్లో చౌడపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య,చౌడాపూర్ మండల ప్రజా జ్యోతి రిపోర్టర్ జోగు శ్రీనివాస్,మొగుళ్ళపల్లి వెంకటయ్య,గణేష్ మరియు పలువురు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొని షేర్ రామ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

గ్రాడ్యుయేట్ ఓటరు నమోదుపై బీఆర్ఎస్ నేతల ప్రచారం

ఎల్బీనగర్ నవంబర్ 1 (ప్రజా జ్యోతి)



ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా చైతన్యపురి డివిజన్‌లోని న్యూ మారుతీనగర్, ఫణిగిరి కాలనీ సభ్యులను డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు కలిశారు. ఈ సందర్భంగా అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదు దరఖాస్తు ఫారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి , నాయకులు పి. వెంకటేశ్వర్లు, బాసాని బాలు, పి. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాజన్ క్యాజిల్ ప్రాపర్టీస్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ నవంబర్ 1 (ప్రజా జ్యోతి) :
చింతలకుంటలోని ఎన్‌హెచ్-65 ప్రధాన రహదారిపై కేఎల్ఎం షాపింగ్ మాల్ పక్కన ఏర్పాటు చేసిన రాజన్ క్యాజిల్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన కార్యాలయాన్ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. సంస్థ చైర్మన్, వ్యవస్థాపకుడు కట్టా భాగ్య రాజన్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు రఘువీర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డితో పాటు పలువురు రాజకీయ నాయకులు ప్రముఖులు, వ్యాపారవేత్తలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



ఆరంభం చిన్నది - అంతం పెద్దది, డ్రగ్స్ మాఫియా గ్యాంగ్ టార్గెట్ షార్ట్ ఫిల్మ్

పోలీస్ అధికారులు నిర్వహించిన పోటీలో షార్ట్ ఫిల్మ్ కు ద్వితీయ బహుమతి పొందారు

యువతకు, తల్లిదండ్రులకు అవగాహన – షార్ట్ ఫిల్మ్ లో నటించిన పెద్దేముల్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్

బషీరాబాద్, నవంబర్ 01, ప్రజా జ్యోతి: వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం – ఆరంభం చిన్నది, అంతం పెద్దది, డ్రగ్స్ మాఫియా గ్యాంగ్ టార్గెట్" అనే చిన్న చిత్రం



ద్వారా యువతకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కథ ఇలా: పెద్దేముల్ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు సిగరెట్ తాగాలని ఆలోచిస్తారు. అదే బడిలో చదువుతున్న చిన్నారిని పిలిచి డబ్బులిచ్చి షాపుకు పంపిస్తారు. ఆ బాబు మూడు సిగరెట్లు తెచ్చి ఇస్తాడు. అలా వారు రోజూ సిగరెట్ తాగడం అలవాటు చేసుకుంటారు.సిగరెట్ కోసం పోయే బాలుడిని డ్రగ్స్ మాఫియా గమనించి, "మా దగ్గర సిగరెట్లు ఉన్నాయి, తీసుకుపోయి ఇవ్వు" అని డ్రగ్స్ కలిపిన సిగరెట్లు ఇచ్చి పంపుతారు. వాటిని తాగిన విద్యార్థులు "ఏదోలా ఉందిరా, మత్తుగా ఉందిరా, బాగుందిరా" అని మాట్లాడుకుంటారు. తర్వాత రోజు మళ్లీ ఆ బాలుడు ఎప్పుడు వస్తారని ఎదురు చూస్తూ ఉన్నారు ఈ విద్యార్థులు అరే నిన్న తాగిన సిగరెట్లు మంచి ఉన్నాయి వీడి ఏడిరా ఇంకా రాడా అని ముగ్గురు మాట్లాడుకుంటారు అంతలో ఓ చిన్నారి బ్యాగు వేసుకుని స్కూల్ కు వస్తుంటాడు అది గమనించి ముగ్గురు విద్యార్థులు అబ్బాయిని పిలిచి ఎక్కడ తెచ్చినవ్ రా నిన్న సిగరెట్లు అని అడుగుతారు ఆ చిన్న బాలుడు వారిని వెంటబెట్టుకొని వెళ్తుంటే గేటు బయట కారు పెట్టుకొని డ్రగ్స్ అమ్మే వ్యక్తి నిలబడి ఉంటాడు అదిగో అక్కడ ఉన్నాడు చూడు అని ఆ ముగ్గురికి చూపిస్తాడు. ఆ ముగ్గురు డ్రగ్స్ వ్యక్తిని కలిసి సిగరెట్లు తీసుకొని శిథిలా వ్యవస్థలో ఉన్న గృహాలకు వెళ్లి త్రాగడం ప్రారంభిస్తారు డ్రగ్స్ అమ్మే వ్యక్తి వారు బాస్ కు ఫోన్ చేసి సార్



మనకు విద్యార్థులు దొరికారు సార్ అని చెప్తాడు హలో డ్రగ్స్ మాఫియా బాస్ నవ్వుతూ సరే వెరీ గుడ్ అని చెప్తాడు పక్కనే ఉన్న వ్యక్తి సార్ చిన్నపిల్లలకు డ్రగ్స్ ఇవ్వడం తప్పు కదా అని చెప్తాడు అరే పెద్దవారికి ఇస్తే ఆలోచిస్తారు అదేవిధంగా విద్యార్థులకు యువతకిస్తే బానిస అవుతారు అని చెప్పడం జరిగింది.
ఆ తర్వాత ఒక విద్యార్థి మత్తుకు బానిసై ఇంట్లో డబ్బులు దొంగిలించి వెళ్తుండగా తల్లి గమనించి ప్రశ్నిస్తుంది. "జరుగు" అంటూ తల్లిని తోసేసి వెళ్లిపోతాడు. దీంతో ఆ తల్లి నేరుగా పెద్దేముల్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎస్ఐకి ఫిర్యాదు చేస్తుంది.వెంటనే ఎస్ఐ కానిస్టేబుళ్లను ఆ విద్యార్థులను గమనించమని ఆదేశిస్తారు. విద్యార్థులు శిథిలావస్థలో ఉన్న ఒక రూమ్ దగ్గర డ్రగ్స్ మాఫియా వ్యక్తిని కలవడం పోలీసులు గమనిస్తారు. పోలీసులను చూసి ఆ వ్యక్తి పారిపోబోగా, ఎదురుగా వచ్చిన ఎస్ఐ అతన్ని పట్టుకుని లాకప్ లో వేస్తారు.చివరలో ఎస్ఐ మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లలు ఏం చేస్తున్నారో గమనించాలని సందేశం



ఇస్తారు.పోలీస్ అధికారులు నిర్వహించిన చిన్న చిత్రాల పోటీలో ఈ చిత్రానికి ద్వితీయ బహుమతి వచ్చిందని తెలిపారు.ఈ చిత్రానికి స్టోరీ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్: తమ్మప్ప కోర్వని. కొరియోగ్రఫీ: ఆర్టిస్ట్ అషు. నటించిన వారు: పెద్దేముల్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్, కానిస్టేబుల్ జగదీష్, నవీన్, చిల్డ్రన్ ఆర్టిస్టులు అభిరామ్ కోర్వని, శివ, రాము, హర్ష, బన్నీ. తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో ఓటు బచావో – దేశ్ బచావో కార్యక్రమంలో పాల్గొన్న ఎం చంద్రశేఖర్

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) నవంబర్ 01 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలో ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు అత్యంత కీలకమని,ప్రతి పౌరుడి ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తివంతమైన ఆయుధమని చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్ అన్నారు.దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన ఓటు బచావో – దేశ్ బచావో కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే, 1టీపీసీసీ ఎస్ఐఆర్ శిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డితో కలిసి చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనేది కేవలం ఎన్నికల్లో వేసే గుర్తు మాత్రమే కాదని,భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన అమూల్యమైన హక్కు,ప్రజాస్వామ్యానికి ప్రాణాధారమని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో తప్పనిసరిగా ఉండాలని,ఒక్క అర్హుడి ఓటు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఓటరు జాబితాలో పేర్ల తొలగింపు,తప్పులు,ఇతర అభ్యంతరాలు ఉన్నట్లయితే నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటుకు సమాన విలువ ఉంటుందని,ఓటు హక్కును కాపాడుకోవడం ద్వారా ప్రజల గొంతుకను,రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకోవచ్చని స్పష్టం చేశారు.ఓటు హక్కుపై ప్రతి గ్రామంలో,ప్రతి కుటుంబంలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని,అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పరిగి కాంసెన్సీ నుంచి చౌడపూర్ మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



చిలకనగర్ చౌరస్తాలో నాలుగో రోజు కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన

ఉప్పల్,నవంబర్ 01, (ప్రజాజ్యోతి):
చిల్కానగర్ చౌరస్తాలో నాలుగో రోజు కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమం ఉప్పల్



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు, గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో చిలకనగర్ చౌరస్తాలో చేపట్టిన ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియ నేటితో నాలుగో రోజు నిరంతరంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన పట్టభద్రులకు ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రాముఖ్యతను వివరిస్తూ, ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకునే విధానంపై అవగాహన కల్పిస్తున్నారు. అలాగే దరఖాస్తుల నమోదు ప్రక్రియ లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావడం తన బాధ్యతగా భావించాలని ఈ సందర్భంగా నిర్వాహకులు కోరుతున్నారు. నవంబర్ 6వ తేదీ నమోదు చేసుకోవడానికి చివరి తేదీ కావడంతో అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గడువులోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈరెల్లి రవీందర్ రెడ్డి పల్లె నర్సింగ్ రావు చేర్యాల శ్రీనివాస్ శనిగరం తిరుమలేష్ కోలాని సంతోష్ రెడ్డి ఫోటోల రాజు సందీప్ తదితరులు పాల్గొన్నారు,ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావాలి, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలి.

ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై కాంగ్రెస్ దృష్టి

ఉప్పల్‌లో ఓటరు నమోదుకు ప్రత్యేక కార్యక్రమం

మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్,నవంబర్01(ప్రజాజ్యోతి):
ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా



ఉప్పల్ భారత్ నగర్ లోని మాల్ మైసమ్మ దేవాలయం వద్ద ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ యువ నాయకుడు బచ్చ శివకుమార్ కురుమ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో అర్హులైన వారు భాగస్వాములు కావాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో కీలకమని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిర్వహించారు. కార్యక్రమంలో బజార్ జగన్నాథ గౌడ్, తుమ్మల దేవి రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ,భూసం రఘునాథరెడ్డి,అలుగు అనిల్, సతీష్ ముదిరాజ్, బచ్చారాం, బజార్ నవీన్ గౌడ్, టైసిన్, బడిగా మల్లేష్, సోమ మహేష్, బింగి మహేష్ గౌడ్,బంటి, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులారా మీ ఓటు హక్కును వినియోగించుకోండి

ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి పట్టభద్రుడి ఓటు కీలకం

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవంబర్ 6వ తేదీలోగా పట్టభద్రుల ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలి

ఉప్పల్ నియోజకవర్గ పట్టభద్రులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి

ఉప్పల్,నవంబర్ 01,(ప్రజా జ్యోతి):
హైదరాబాద్–రంగారెడ్డి–మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియకు 2026 నవంబర్ 6వ తేదీ చివరి గడువు అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. అర్హులైన పట్టభద్రులందరూ నిర్ణీత గడువులోగా ఫారం–18 ద్వారా తమ ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో పట్టభద్రుల ఓటరుగా నమోదైన వారు సైతం ఈసారి మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు,అర్హత కలిగిన ఏ ఒక్క పట్టభద్రుడు కూడా ఓటరు నమోదుకు దూరం కాకూడదని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ముఖ్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యా వంతుల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అన్నారు. పట్టభద్రుల ఓటు కేవలం ఒక ఎన్నికకు సంబంధించినది మాత్రమే కాదని, విద్యావంతుల ఆలోచనలు, యువత ఆకాంక్షలు, నిరుద్యోగుల సమస్యలు, విద్యా రంగ అభివృద్ధి వంటి అనేక అంశాలకు ప్రాధాన్యత కల్పించే ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమని తెలిపారు. విద్యావంతులైన పట్టభద్రులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలోబాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. విద్య, ఉపాధి, నిరుద్యోగ సమస్యలు, యువతకు అవకాశాలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై తమ అభిప్రాయాల ను ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్తపరిచేందుకు ఓటు హక్కు ఒక ముఖ్యమైన సాధనమని పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, పరిచయస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియకు చివరి తేదీ నవంబర్ 6 కావడంతో చివరి రోజు వరకు వేచి చూడకుండా ముందుగానే ఫారం–18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మీ ఓటు మీ హక్కు.. మీ గొంతుకకు గుర్తింపు.. ప్రజాస్వామ్యంలో మీ భాగస్వామ్యానికి ప్రతీక. ప్రతి అర్హుడైన పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.



గ్రాడ్యుయేట్ ఓటరు నమోదుపై బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

ఎల్బీనగర్ నవంబర్ 1 (ప్రజా జ్యోతి):
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా చైతన్యపురి డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ద్వారకాపురం కమ్యూనిటీ హాల్‌లో న్యూ దిల్సుఖ్‌నగర్, భవానీనగర్, ద్వారకాపురం ప్రాంతాలకు చెందిన సీనియర్ సిటిజన్లతో సమావేశమై గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ త్రివేది, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీహరి, కార్మిక శాఖ అధ్యక్షుడు జలంధర్, యూత్ వింగ్ నాయకుడు సాయి ప్రశాంత్, ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



రికార్డు స్థాయిలో శ్రీ చైతన్య స్కాలర్‌షిప్ టాలెంట్ టెస్ట్

ప్రతిభావంతులకు 100 శాతం ఉచిత విద్య.. టాప్-10 విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు

శ్రీ చైతన్య అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి

కరీంనగర్, నవంబర్ 1 (ప్రజాజ్యోతి):
శ్రీ చైతన్య ఇంటర్మీడియట్ విద్యాసంస్థల ఐఐటీ–నీట్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన స్కాలర్‌షిప్ టాలెంట్ టెస్ట్–2026కు రికార్డు స్థాయిలో 15,615 మంది పదో తరగతి విద్యార్థులు హాజరయ్యారు. ఉత్తర తెలంగాణలోని శ్రీ చైతన్యకు చెందిన తొమ్మిది కళాశాలల్లో ఈ పరీక్షను నిర్వహించారు. విద్యార్థుల నుంచి భారీ స్పందన లభించడంపై సంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి, వారిని ఉన్నత విద్య వైపు ప్రోత్సహించడమే ఈ పరీక్ష ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారి నాణ్యమైన విద్యకు దూరమవుతున్న ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ఈ పరీక్షను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ ఆధారంగా ఎంపికైన



విద్యార్థులకు 100 శాతం ఉచిత విద్యతోపాటు ప్రత్యేక రాయితీలు కల్పిస్తామని వెల్లడించారు. ఐఐటీ–జేఈఈ మెయిన్స్, నీట్, ఎప్‌సెట్ వంటి పోటీ పరీక్షలకు నాణ్యమైన శిక్షణ అందించడంతో పాటు కార్పొరేట్ స్థాయి ఇంటర్మీడియట్ విద్యను అందించడమే తమ లక్ష్యమని వివరించారు. పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో మొదటి స్థానం సాధించిన వారికి ల్యాప్‌టాప్, రెండు నుంచి పదో స్థానం వరకు నిలిచిన వారికి ట్యాబ్‌లను బహుమతులుగా అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పరీక్షకు హాజరైన విద్యార్థులకు కూపన్లు అందజేసి నిర్వహించిన లక్కీ డ్రాలో విజేతలను ఎంపిక చేశారు. మొదటి బహుమతి ఏ. రేవంత్ (జెడ్పీహెచ్ఎస్, తిమ్మాపూర్), రెండో బహుమతి చెన్నోజు సమన్వీ (కేరళ హైస్కూల్, ధర్మపురి), మూడో బహుమతి గోకర్ల తన్వీజ (జెడ్పీహెచ్ఎస్, మంచిర్యాల), ప్రత్యేక బహుమతి బి. మణిదీప్ (జెడ్పీహెచ్ఎస్, గుర్రాలగొంది) గెలుచుకున్నారు. విజేతలకు ముద్దసాని రమేష్ రెడ్డి స్వయంగా బహుమతులు అందజేసి అభినందించారు. లక్కీ డ్రా ద్వారా స్మార్ట్ టీవీ, సైకిల్, సెల్‌ఫోన్‌లను ప్రోత్సాహక బహుమతులుగా అందజేశారు.స్కాలర్‌షిప్ టాలెంట్ టెస్ట్ ఫలితాలను మూడు నుంచి నాలుగు రోజుల్లో ప్రకటించి విద్యార్థులకు తెలియజేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల సెక్రటరీ సాయి చైతన్య రెడ్డి, డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, జూనియర్ కళాశాలల డీన్ జగన్ మోహన్ రెడ్డి, కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఏజీఎం శ్రీనివాస్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

బీర్ పూర్ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న అదనపు జిల్లా మేజిస్ట్రేట్



బీర్ పూర్, నవంబర్ 1 (ప్రజా జ్యోతి):
జగిత్యాల జిల్లా కోర్టు రెండవ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ జి. శ్రీనిఖిషా, హైకోర్టు అడ్వకేట్ క్రాంతి ఆదివారం బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి దేవస్థాన అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వారికి వేదాశీర్వచనం అందించి, స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు కేరాఫ్‌గా 563వ జాతీయ రహదారి!

పూడూరు శివారులో కంటైనర్ ఢీకొని మరొక వ్యక్తి మృతి

ఇదే రహదారిపై గతంలోనూ పలువురి దుర్మరణం

కొడిమ్యాల, నవంబరు 1 (ప్రజాజ్యోతి):
563వ జాతీయ రహదారిపై ప్రమాదాల పరంపర కొనసాగుతోంది. ఇప్పటికే ఈ రహదారిపై జరిగిన పలు ప్రమాదాల్లో ఎంతోమంది ప్రాణాలు కోల్పోగా.. తాజాగా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామ శివారులో జరిగిన మరో ఘోర ప్రమాదం ఒకరి ప్రాణాలను బలిగొంది. కంటైనర్ లారీ కారును బలంగా ఢీకొట్టడంతో కరీంనగర్‌కు చెందిన హరీష్ మెట్టువాని (52) మృతి చెందగా, ఆయన భార్య రియా గాయపడ్డారు. ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..కరీంనగర్ కు చెందిన హరీష్ తన భార్యతో కలిసి టాటా నెక్సాన్ కారులో కరీంనగర్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తుండగా ఆదివారం ఉదయం పూడూరు శివారుకు చేరుకోగానే కరీంనగర్ వైపు వస్తున్న కంటైనర్ లారీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ కారును బలంగా ఢీకొనడం జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హరీష్‌ను కరీంనగర్‌లోని రెనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందగా,ఆయన భార్య రియాకు గాయాలయ్యాయి. ఇదిలా ఉండగా.. ఈ జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటూ అమాయకుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. వరుస ప్రమాదాలతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. రహదారిపై ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది. మృతుడి సోదరుడు హరీష్ తేజోవాన్ ఫిర్యాదు మేరకు కంటైనర్ లారీ డ్రైవర్ ఉత్తేశ్వర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



జగిత్యాలలో ఎంపీ ధర్మపురి అర్వింద్ పర్యటన: మోతె చెరువు అభివృద్ధి పరిశీలన.. రోడ్డు మంజూరుకై బీర్‌పూర్ రైతుల వినతి

అమృత్ 2.0 ద్వారా మోతె చెరువు సుందరీకరణ పనుల క్షేత్రస్థాయి పరిశీలన

కండ్లపల్లి - రంగసాగర్ రోడ్డు మంజూరుకై డాక్టర్ బోగ శ్రావణి ఆధ్వర్యంలో ఎంపీకి వినతి

రైతుల రవాణా ఇబ్బందులపై సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చిన ఎంపీ అర్వింద్

బీర్ పూర్, నవంబర్ 1 (ప్రజా జ్యోతి):
జగిత్యాల పట్టణంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆదివారం విస్తృత పర్యటన చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో 'అమృత్ 2.0' పథకం





కింద జగిత్యాల పట్టణంలో శరవేగంగా జరుగుతున్న మోతె చెరువు సుందరీకరణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యతను, పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఎంపీ, పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా సుందరీకరణ పనులను సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. మోతె చెరువు పరిశీలన కార్యక్రమం అనంతరం, బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డాక్టర్ బోగ శ్రావణి ఆధ్వర్యంలో బీర్ పూర్ మండల బీజేపీ నాయకులు, రైతులు కలిసి ఎంపీ అర్వింద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద బీర్ పూర్ మండలంలోని కండ్లపల్లి నుండి మంగేళ పెద్దమ్మ గుడి వరకు, అలాగే పెద్దమ్మ గుడి నుండి రంగసాగర్ వరకు నూతన రహదారులను మంజూరు చేయించాలని వారు కోరారు. ఈ రోడ్లు అధ్వానంగా ఉండటం వల్ల రైతులు, ప్రజలు పడుతున్న రవాణా ఇబ్బందులను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎంపీ అర్వింద్ సానుకూలంగా స్పందిస్తూ, నిధుల మంజూరుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో బీర్ పూర్ మండల బీజేపీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో పాటు మంగేళ, కండ్లపల్లి, రంగసాగర్ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

మరిమడ్ల లో కరీంనగర్ డెయిరీ నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షురాలు గా పుష్పలత అజిబాబు

కోనరావుపేట, నవంబర్.01(ప్రజాజ్యోతి) కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో కరీంనగర్ డెయిరీ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షురాలిగా కుమ్మరి పుష్పలత అజిబాబు ను ఎంపిక చేయగా, డైరెక్టర్లుగా చింతలపల్లి సుమన్, ఆకుల చంద్రయ్య, కడకుంట్ల విమల, బొల్లం దేవయ్య, అక్కనపల్లి పద్మ, బైరి హనుమాన్లు, సింగం రాములు, లక్క మంగవ్వ, కొమ్ము భీమశంకర్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు, డైరెక్టర్లకు గ్రామస్థులు, పాల ఉత్పత్తిదారులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ నూతన కమిటీ పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి కృషి చేస్తూ, డెయిరీ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.



ఏక్తానగర్‌లో అంబరాన్ని అంటిన పటేల్ జయంతి సంబరాలు: హాజరైన జగిత్యాల బృందం

ఆకట్టుకున్న 5 వేల మంది కళాకారుల ప్రదర్శనలు, తెలంగాణ గోండు నృత్యాలు

'నశా ముక్త్ భారత్' కోసం దేశ ప్రజలందరూ ఏకం కావాలి: పీఎం మోడీ పిలుపు

ప్రపంచ బ్యాంక్ నివేదికను ప్రస్తావిస్తూ ప్రతిపక్షాలపై ప్రధాని విమర్శలు

బీర్ పూర్, నవంబర్ 1 (ప్రజా జ్యోతి):
గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి (రాష్ట్రీయ ఏక్తా దివస్) సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ చారిత్రాత్మక వేడుకలకు తెలంగాణలోని ఈ ఉత్సవాలకు మరింత శోభను చేకూర్చాయి.
ఈ సంబరాలలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొని అత్యంత ఉద్వేగభరితంగా ప్రసంగించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యత కోసం చేసిన కృషిని కొనియాడిన ప్రధాని,







జగిత్యాల జిల్లా నుండి ప్రత్యేక ఆహ్వానం అందుకున్న 11 మంది ప్రతినిధుల బృందం హాజరైంది. ఈ బృందంలో సర్పంచులు సీపతి స్వాతిరమేష్, చిలుముల లక్ష్మణ్, గూడూరు తిరుపతిలతో పాటు నోడల్ అధికారి అడేపు శ్రీనివాస్, ఎన్‌సీసీ అధికారి పి. రాజు, డిగ్రీ విద్యార్థులు సబ్బాని రవీందర్, గ్యాజంగి అభినయ్, మరాంపెల్లి నాగప్రసాద్, ఇంజనీర్లు కొక్కుల శశికుమార్, బారతపు వినయ్ కుమార్ పాల్గొన్నారు. వివిధ భద్రతా బలగాల అద్భుత కవాతులు, మహిళా సైన్యాధిపతుల సాహస విన్యాసాలు ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన దాదాపు 5 వేల మందికి పైగా కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. ముఖ్యంగా తెలంగాణకు చెందిన గోండు కళాకారుల సాంప్రదాయ నృత్యాలు, ఇతర రాష్ట్రాల కళాకారుల విన్యాసాలు

ఆయన స్ఫూర్తితోనే నేడు దేశాన్ని 'నక్సల్ ముక్త్ భారత్' (నక్సలైట్లు లేని భారతదేశం) గా తీర్చిదిద్దడం జరిగిందని ఉద్ఘాటించారు. ఇదే స్ఫూర్తితో దేశాన్ని 'నశా ముక్త్ భారత్' (మాదకద్రవ్యాలు లేని భారతదేశం) గా మార్చేందుకు దేశ ప్రజలందరూ ఒకే తాటిపైకి వచ్చి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇదే సందర్భంలో గత ప్రభుత్వాలు, ప్రతిపక్షాలపై ప్రధాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో 'గరీబీ హఠావో' నినాదంతో 60 ఏళ్లకు పైగా పాలన సాగించిన వారు పేదరికాన్ని నిర్మూలించలేకపోయారని, కానీ పేదల పేరు చెప్పుకున్న ఆ కుటుంబాలు మాత్రం లక్షల కోట్లకు అధిపతులయ్యాయని ఎద్దేవా చేశారు. గత మూడు రోజుల క్రితం ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన నివేదికను ప్రస్తావిస్తూ.. 2013కు ముందు భారతదేశంలో 27 శాతానికి పైగా ఉన్న పేదరికం, 2026 నాటికి కేవలం 2.7 శాతానికి పడిపోయిందని, ఇది తమ ప్రభుత్వ అభివృద్ధి పథకాలకు నిదర్శనమని స్పష్టం చేశారు. చివరగా, 2047 నాటికి 'వికసిత భారత్' (అభివృద్ధి చెందిన భారతదేశం) లక్ష్యాన్ని సాధించడం కోసం దేశంలోని 140 కోట్ల మంది పౌరులు అంకితభావంతో శ్రమించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు.

సింగరేణి స్థాయి చెస్ పోటీల్లో ప్రతిభ

కోలిండియాకు ముగ్గురు క్రీడాకారుల ఎంపిక

గోదావరిఖని, నవంబర్ 1(ప్రజా జ్యోతి):
కొత్తగూడెంలో గత నెల 29,30 తేదీలలో నిర్వహించిన సింగరేణి కంపెనీ స్థాయి చదరంగం పోటీల్లో రామగుండం రీజియన్ కు చెందిన ముగ్గురు క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు.ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శనతో



కోలిండియా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.రామగుండం ఏరియా1 జీడికే వన్ ఇంక్లైన్ కు చెందిన బి.కనకయ్య,జీడీకే 11 ఇంక్లైన్ గనికి చెందిన మ్రి మహేందర్,ఆర్జీ-3 ఏరియాలో సీనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న బి.శంకర్ కంపెనీ స్థాయి పోటీల్లో సత్తా చాటారు.వీరిలో శంకర్ ద్వితీయ స్థానం,మహేందర్ తృతీయ స్థానం,కనకయ్య ఐదో స్థానం సాధించి కోలిండియా స్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను ఏరియా అధికారులు,గని అధికారులు,తోటి కార్మికులు,క్రీడాకారులు అభినందించారు. కోలిండియా స్థాయి పోటీల్లోనూ సింగరేణి క్రీడాకారులు సత్తా చాటుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

సనాతన హిందూ ధర్మ పరిరక్షణ ఆధ్వర్యంలో పండ్ల బండ్ల వితరణ

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 1(ప్రజాజ్యోతి)
నిరుపేద యువతీ యువతులకు నిరుద్యోగులకు వ్యాపారస్తులకు మహిళలకు వృద్ధులకు విద్య వైద్యం మరియు ఆర్థిక సహాయం చేయాలని గొప్ప



సంకల్పంతో సనాతన హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఏర్పడింది. దానిలో భాగంగా ఇద్దరు పేదవారికి, బస్సు రాజు మరియు రమణారెడ్డి కి అరటి పండ్ల బండి నడుపుకోవడానికి ఆర్థిక సాయం చేశారు వారికి పండ్లు అమ్ముకోవడానికి పండ్ల బండ్లు సనాతన హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కొనివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైశ్య భవన్ అధ్యక్షుడు కటకం సత్తయ్య గారు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్ , హిందు ఉత్సవ సమితి అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ, విశ్వహిందూపరిషత్ పట్టణ కార్యదర్శి గుంటుక పురుషోత్తం, బిజెపి నాయకులు నాగుల శ్రీనివాస్ ,మామిడాల కృష్ణ అధ్యక్షుడు బద్దేపురి దేవేందర్, జనరల్ సెక్రెటరీ శ్రీపతి సత్యనారాయణ ఉపాధ్యక్షుడు సిరిమల్లె శ్రీహరి ఆర్గనైజింగ్ సెక్రటరీ బూర శ్రీనివాస్ మరియు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

కూరగాయల ధరల మంట.. సామాన్యుడి జేబుకు చిల్లు!

ఎల్ నినో ప్రభావంతో వాతావరణ మార్పులు.. తగ్గిన దిగుబడులు.. పెరిగిన నిత్యావసర ఖర్చులు

కొనరావుపేట, నవంబర్.01(ప్రజాజ్యోతి)
కూరగాయల ధరలు రోజురోజుకూ అమాంతంగా



పెరుగుతుండటంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోంది. నిత్యం వంటింట్లో ఉపయోగించే టమాటా, పచ్చిమిర్చి, ఉల్లిగడ్డలు, బెండకాయ, వంకాయ, దొండకాయ, బీరకాయ, క్యారెట్, బీన్స్ తదితర కూరగాయల ధరలు పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో తక్కువ ధరలకే లభించిన కూరగాయలు ప్రస్తుతం అధిక ధరలకు విక్రయిస్తుండటంతో కుటుంబ బడ్జెట్ తారుమారవుతోంది. రోజువారీ కూలీ పనులు చేసుకునే కార్మికులు, చిరుద్యోగులు, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి ప్రజలు కూరగాయలు కొనుగోలు చేయాలంటేనే ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది.
మరోవైపు వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు, ఎల్‌నినో ప్రభావం కారణంగా ఉష్ణోగ్రతలు, వర్షపాతం తీరులో మార్పులు సంభవించే అవకాశాలు ఉండటంతో వ్యవసాయ రంగంపై ప్రభావం పడుతోంది. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం, కొన్ని ప్రాంతాల్లో అధిక వర్షాలు, మరికొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడటం వల్ల కూరగాయల సాగు, దిగుబడులపై ప్రభావం పడుతోంది. పంటలు ఆశించిన స్థాయిలో చేతికి రాకపోవడం, పండించిన పంటలను మార్కెట్లకు తరలించే సమయంలో రవాణా ఇబ్బందులు ఎదురవడం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయి.
కూరగాయల సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు పెరగడంతో రైతులకు సాగు వ్యయం భారంగా మారుతోంది. అదే సమయంలో మార్కెట్లకు వచ్చే కూరగాయల సరఫరా తగ్గితే ధరలు మరింత పెరుగుతున్నాయి. రైతుల వద్ద తక్కువ ధరలకు కొనుగోలు చేసిన కూరగాయలు వినియోగదారుల వద్దకు చేరేలోపు రవాణా, నిల్వ, ఇతర ఖర్చులు కలిసిపోవడంతో కొనుగోలు ధరలకు, విక్రయ ధరలకు మధ్య వ్యత్యాసం పెరుగుతోంది.



వంటింటి బడ్జెట్‌పై ప్రభావం:

కూరగాయల ధరలు పెరగడంతో ప్రతి కుటుంబం తమ నెలవారీ ఖర్చులను తిరిగి సర్దుబాటు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో వారానికి సరిపడా కూరగాయలను ఒకేసారి కొనుగోలు చేసే కుటుంబాలు ప్రస్తుతం అవసరమైన మేరకే కొనుగోలు చేస్తున్నారు. కిలోల లెక్కన కొనుగోలు చేసే వారు అరకిలోతో సరిపెట్టుకుంటుండగా, కొందరు తక్కువ ధరలో లభించే కూరగాయల వైపు మొగ్గు చూపుతున్నారు. ధరలు పెరగడంతో వంటకాల విషయంలోనూ మార్పులు చేసుకోవాల్సి వస్తోందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి:

కూరగాయల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సంబంధిత అధికారులు గుర్తించి మార్కెట్లలో ధరలపై పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటూనే వినియోగదారులకు సరసమైన ధరలకు కూరగాయలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచిస్తున్నారు. రైతుబజార్లు, స్థానిక మార్కెట్లలో కూరగాయల సరఫరాను మెరుగుపరిచి మధ్యవర్తుల ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా సూచనలు, సాంకేతిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.
ఒకవైపు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, మరోవైపు కూరగాయల ధరల పెరుగుదలతో సామాన్య కుటుంబాల ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా మారుతోంది. ధరలు ఎప్పుడు తగ్గుతాయోనని ప్రజలు కూరగాయల ధరలను నియంత్రించి సామాన్యులకు ఉపశమనం కల్పించాలని కోరుతున్నారు.

భగవద్గీత శ్లోకాల పోటీలలో టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

జిల్లా స్థాయిలో ప్రథమ, తృతీయ స్థానాలు కైవసం

సత్తుపల్లి నవంబర్01(ప్రజా జ్యోతి):
ఖమ్మం జిల్లా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి భగవద్గీత శ్లోకాల పోటీలలో, సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ పోటీలలో సీనియర్స్ విభాగంలో జిల్లా ప్రథమ స్థానాన్ని చిన్నంశెట్టి లాస్య శ్రీ, తృతీయ స్థానాన్ని షేక్ ఆస్పియా సాధించగా, జూనియర్స్



విభాగంలో వకుల్ సావర్కర్ జిల్లా ప్రథమ స్థానాన్ని సాధించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నిర్వాహకుల చేతుల మీదుగా మెమెంటోలు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు.అదేవిధంగా, భగవద్గీత శ్లోకాల పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మూడవ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1,500 రూపాయల చొప్పున నగదు బహుమతులను అందజేసి ప్రోత్సహించారు.విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే భగవద్గీత పట్ల ఆసక్తిని పెంపొందించడం, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలను అలవర్చుకోవడం అభినందనీయమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా విజేత విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పులి అరుణ, పాఠశాల ఇన్‌చార్జి శంకర్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఢిల్లీలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రిను కలిసిన పలువురు కాంగ్రెస్ నాయకులు

చింతకాని నవంబర్ 01ప్రజాజ్యోతి (ప్రతినిధి)
ఢిల్లీలోని తెలంగాణ భవన్ శబరి గెస్ట్ హౌస్‌లో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా



కలిశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ,సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర రావు, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్ గాంధీనగర్ ఉపసర్పంచ్ వంగూరు రమేష్ కాంగ్రెస్ నాయకులు ★ఆలస్యం బసవయ్య వసం బాబు కూరపాటి రాము తదితర ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం కలెక్టరేట్ ,నవంబర్ 1 ,(ప్రజా జ్యోతి)
నేడు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను అందజేయాలని తెలిపారు, ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్నారు, కావున సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లా ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించ బడుతుందని, అదేవిధంగా జిల్లాలోని అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.



పాలేరు గ్రామంలో ఐకెపి కేంద్రం ప్రారంభం

పాలేరు సర్పంచ్ నాగేశ్వరరావు

పాలేరు ఆర్.సీ నవంబర్01 ప్రజా జ్యోతి:
కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో శనివారం ఐకెపి ధాన్యం కొలువులు కేంద్రంను స్థానిక సర్పంచి నాగేశ్వరరావు, పాలేరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వట్టి శ్రీనివాస్ రెడ్డి కలిసి ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ధాన్యం విక్రయాల్లో ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని బాగా ఆరబెట్టి తూర్పారబట్టి శుభ్రం చేసి ఐకెపి కేంద్రాలకి తరలించాలని సూచించారు. అలాగే రైతులకు ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి వెంటనే తరలించాలని రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించాలని ఐకెపి అధికారులకు సూచించారు. దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వ మద్దతు ధరతో పాటు బోనస్ కింటాకు500 రూపాయలుకూడా వస్తుందని కావున రైతులు ప్రభుత్వ ఐకెపి సెంటర్లో అమ్ముకోవాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో పాలేరు గ్రామ సర్పంచ్ నాగేశ్వరావు , కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తులఉప్పయ్య కాంగ్రెస్ పార్టీ వార్డు నెంబర్స్ భక్తుల నరసయ్య , అచ్చయ్య ధైదల.వీరస్వామి పాలేరు గ్రామ రైతులు గ్రామ దీపికలు ఐకెపి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చిరునోముల అక్రమ మట్టి దందా ఆగనంటుందా.?

అధికారులు మాకు ఎందుకులే అని వదిలేస్తున్నారా.?
ఆదివారం అధికారులు లేకుండా ఆసరాగా చేసుకున్న అక్రమార్కులు
అసైండ్ భూముల నుంచి జోరుగా ఎర్రమట్టి దందా
అధికారుల కళ్ళు కప్పుతున్న అక్రమార్కులు
ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతున్న పట్టించుకోని వైనం
ప్రతిరోజు కొనసాగుతున్న ఇదే తతంగం
అధికారులకు సమాచారం అందించిన ఆగని ట్రాక్టర్లు
అధికారుల కను సన్నల్లోనే జరుగుతున్నట్లు ఆరోపణలు
పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ శాఖ
అక్రమ మట్టి రవాణాను అరికట్టే నాధుడే లేడా అంటున్న మండల ప్రజలు

బోనకల్, నవంబర్ 01(ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో ఎర్ర మట్టి దందా జోరుగా సాగుతుంది. ధనార్జనే ధ్యేయంగా ఈ అక్రమ మట్టి దందా సాగుతున్న పట్టించుకునే అధికారులు కరువయ్యారు. ఆదివారం సెలవు దినాన్ని ఆసరాగా చేసుకొని జెసిబిల సహాయంతో ఆదివారం ఉదయం తెల్లవారుజామున నుండి సాయంత్రం వరకు పట్టపగలే ఈ దందా కొనసాగుతుంది. గత కొన్ని రోజులుగా చిరునోముల గ్రామం నుండి ఈ దంద కొనసాగుతున్న అధికారులు పట్టించుకోకపోవడంపై పలు ఆరోపణలు కూడా వస్తున్నాయి. ఇదే అదునుగా భావించిన మట్టి అక్రమ దారులు ఎటువంటి అనుమతులు లేకుండా చిరునోముల అసైన్డ్ భూముల నుండి యదేచ్ఛగా ఎర్ర మట్టిని తరలించుకుపోతున్న అధికారులు చోద్యం చూస్తున్నారు. దీనితో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతుందని తెలిసికూడా అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారో ప్రజలకు అర్థం కాని పరిస్థితి నెలకొంది. దీనితో చిరునోముల ఎర్ర మట్టి దందా ఆగనంటుందా.? అంటూ మండల ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమ మట్టి దందాకు అడ్డుకట్ట వేసే అధికారులే లేరా మండల ప్రజలు మండి పడుతున్నారు. అధికారులకు సమాచారం అందించిన అక్రమ మట్టి ట్రాక్టర్లు ఆగకపోవడంపై అధికారులే పూర్తిగా సహకరిస్తున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. అక్రమార్కులు ఆదివారం అధికారులు లేని సమయాన్ని చూసుకొని మట్టి అక్క మార్కులు ఈ దందాకు పాల్పడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ కరువడంతో అక్రమార్కులకు వరంగా మారింది. ఎలాంటి అనుమతులు లేకుండా ఈ మట్టి తరలింపును కొనసాగిస్తున్నారని స్థానికులు అంటున్నారు. అయితే ప్రభుత్వ భూములు, అసైన్ భూములు పర్యవేక్షణ మాత్రం అధికారులదే. కానీ ఈ పర్యవేక్షణలో అధికారులు పూర్తిగా విఫలమైనట్లు తెలుస్తుంది. దీనితో పదుల సంఖ్యలో ట్రాక్టర్లను రంగంలో దింపి ఈ ఎర్ర మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మైనింగ్, రెవెన్యూ శాఖ అనుమతులు లేకుండానే ఈ వ్యవహారం కొనసాగుతుంది. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం అక్రమార్కులకు అవకాశం గా మారిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ఉండే దినాలను మట్టి అక్రమార్కులు అనుకూలంగా మలుచుకొని ఈ



దందాను కొనసాగిస్తున్నారు. సాధారణ రోజులతో పోలిస్తే సెలవు రోజులలోనే ఈ అక్రమం మట్టి దందా జోరుగా కొనసాగుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. నిరంతరం పదుల సంఖ్యలో ట్రాక్టర్లు పెట్టి ఈ మట్టి తరలింపు కొనసాగిస్తున్నారని స్థానికులు అంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారుల అనుమతులు లేకుండానే ఇంత పెద్ద ఎత్తున అక్రమ మట్టి రవాణా ఎలా కొనసాగుతుందని ప్రశ్నిస్తున్నారు. ట్రాక్టర్లతో ఎర్ర మట్టి నింపుకొని గ్రామాలలో అతి వేగంతో వెళుతుంటే దుమ్ము ధూళితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మట్టి తరలింపుకు సంబంధించిన అనుమతి పత్రాలను పరిశీలించాలని అన్నారు. అక్రమ ఎర్రమట్టి దందాపై చిరునోముల జిపిఓ కు సమాచారం అందించగా తమకు తెలియదని రామాపురం భూ సర్వేలో ఉన్నామని తెలిపారు. స్థానిక తహసిల్దార్ కు సమాచారం అందించండి అన్నారు.

అధికారులకు సమాచారం అందించిన ఆగని మట్టి ట్రాక్టర్లు...



ఎర్రమట్టి అక్రమ రవాణాపై స్థానిక మండల అధికారులకు సమాచారం అందించిన అక్రమం మట్టి తోలకాలు మాత్రం ఆపింది లేదు. అధికారుల అలుసును ఆసరా చేసుకొని ఎవరు పట్టించుకోరులే అన్న విధంగా ఈ మట్టి దందా కొనసాగుతుంది. దీనితో స్థానిక ప్రజలు అధికారులపై విమర్శల వర్షం కురిపిస్తున్నారు.

తాహసిల్దార్ చల్లూరి సుధాకర్ వివరణ..
ఈ అక్రమ ఎర్రమట్టి దందాపై స్థానిక బోనకల్ తహసిల్దార్ చల్లూరి సుధాకర్ ను వివరణ కోరగా మేము ఎటువంటి మట్టి రవాణాకు అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. వెంటనే స్థానిక జిపిఓను పంపిస్తానని అన్నారు. అధికారులకు సమాచారం అందించిన ఆగని మట్టి ట్రాక్టర్ల పై మరోసారి తాహసిల్దార్ కు తెలుపగా మట్టి తోలే వారితో మాట్లాడానని వెంటనే ట్రాక్టర్లను ఆపేస్తారని తహసిల్దార్ చల్లూరి సుధాకర్ అన్నారు. కానీ అధికారులకు సమాచారం అందించిన చిరునోముల అక్రమ మట్టి రవాణా ఆగకపోవడంపై మర్మమేమిటో తెలియాల్సి ఉంది.?

మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

కోటమైసమ్మ తల్లిని దర్శించుకున్న నాయక్.

కారేపల్లి, నవంబర్ 1 ప్రజా జ్యోతి : వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు



లావుడియా రాములు నాయక్ ఆదివారం సింగరేణి మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా ఉసిరికాయలపల్లిలోని కోటమైసమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పర్స పట్టాభి రామారావు ఆయనకు ఘనంగా ఆహ్వానం పలికి శాలువతో సత్కరించారు.అనంతరం కోటమైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాస శర్మ కుమారుడు శంకర్ శర్మ- శరణ్య నూతన దంపతులను రాములు నాయక్ ఆశీర్వదించి నూతన దంపతుల వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వచనాలు అందించారు. మండల కేంద్రమైన కారేపల్లి లో ఉపాధ్యాయుడు కేలోత్ నరేష్ నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. లావుడియా వాగ్య నాయక్ నివాసంలో తేనెటు విందును స్వీకరించారు. ఉపాధ్యాయుడు నరేష్ నాయక్ నూతన గృహప్రవేశానికి వచ్చిన ఉపాధ్యాయుల ,వివిధ సంఘాల నేతలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర వీరన్న, జాల సాంబ, దారావత్ రాంజీ, భూక్య రాంకిషోర్, గుగులోత్ సురేష్,జర్పుల చందర్, ఉపాధ్యాయ సంఘాల నేతలు భూక్య శ్యామ్ లాల్, మాలోత్ ప్రతాప్ సింగ్, గుగులోతు రవీందర్ నాయక్, అజ్మీర వీరు నాయక్, రాజు నాయక్, బానోత్ మంగీలాల్ నాయక్ , కేలోత్ రాములు నాయక్, టిడిపి నాయకులు వాంకుడొత్ మాత్రు, వాంకుడొత్ లక్ష్మణ్, అంగోత్ శంకర్, వార్డు సభ్యులు భూక్య కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీని పీల్చి పిప్పి చేస్తున్న ఐరన్ షాపుల మాఫియా..?


రేకుల షెడ్డు నుంచి రాజభవనాల దాకా..! ఐరన్ వ్యాపారస్థుల అంతులేని ఆస్తుల వెనుక మతలబు ఏంటి..?
తూకంలో తంటా.. నాణ్యతలో మంటా..! బిల్లు లేని దందాతో అడవిని దోచేస్తున్న వైనం..!!
అధికారుల కళ్లు మూతపడ్డాయా..? మూతికి ముడుపు ముట్టిందా..? ఏజెన్సీలో అనుమానాల వలయం..!
ఇంటి నిర్మాణం పేరుతో గిరిజనులకు ఉచ్చు.. అప్పు, వడ్డీ, మోసం.. చివరకు భూ కబ్జా..!
సర్కార్ సొమ్ముకు ఎసరు.. జీఎస్టీ లేకుండా, లెక్క లేకుండా సాగుతున్న కోట్ల దందా..!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు. నవంబర్ 1, (ప్రజాజ్యోతి) : – మణుగూరు పట్టణ ప్రాంతంలో కొందరు ఐరన్ వ్యాపారస్థుల ఆగడాలకు అంతే లేకుండా పోతోంది. అమాయక గిరిజనుల అజ్ఞానాన్ని ఆసరాగా చేసుకుని అక్రమ దందా సాగిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నాణ్యత లేని ఇనుము, సిమెంట్ తదితర వస్తువులు అధిక ధరలకు అంటగడుతూ, తూకంలో చేతివాటం ప్రదర్శిస్తున్నారని గిరిజనులు వాపోతున్నారు. అధికారుల ఉదాసీనతే ఈ మాఫియా పెచ్చుమీరడానికి కారణమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి అక్రమంగా ఆర్జించిన సొమ్ముతో కోట్ల విలువైన భవనాలు వెలుస్తున్నా, ఎవరూ పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి, లోతుగా విచారణ జరపాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

బరువులో 100 గ్రాముల చేతివాటం..
నాణ్యతలో బ్రాండ్ పేరుతో మాయ.. ఇదే కోట్ల రహస్యం.!

అసలు దందా తూకం, నాణ్యతలో ఉంది. తూక యంత్రం లో కొన్ని సెట్టింగ్లు పెట్టి కిలోకు 100 నుంచి 150 గ్రాములు తగ్గిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. టన్నుకు లెక్కేస్తే క్వింటాళ్ల లాభం వస్తుందని తెలుస్తోంది. ఇక నాణ్యతలో బ్రాండెడ్ ఇనుము పేరు చెప్పి, ఐఎస్ఐ ముద్ర లేని స్క్రాప్ ఇనుమును రంగు వేసి అమ్ముతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దీనికి బిల్లు అడిగితే

సీల్ లేని తూకం..
బిల్లు లేని అమ్మకం.. ఇదే మేడల మతలబు..!



తెల్ల చీటీ ఇచ్చి, జీఎస్టీ బిల్లు దాచేస్తున్నారని స్పష్టంగా వినపడుతోంది. దీని వల్ల ప్రభుత్వానికి పన్ను నష్టం, గిరిజనుడికి నాణ్యత లేని ఇల్లు, ఈ రెండు మోసాలే వారిని రేకుల షెడ్డు నుంచి మేడల దాకా తీసుకెళ్లాయని అర్థం అవుతోంది.

స్టాక్ రిజిస్టర్ లేకపోవడమే అక్రమాస్తులకు ఆధారమా..!

అసలు అతి పెద్ద దందా రిజిస్టర్ లెక్కల్లో ఉంది. కొన్ని ఐరన్ షాపులలో స్టాక్ రిజిస్టర్ లేదని వినిపిస్తోంది. షాపులల్లో ఎంత సరుకు వచ్చింది, ఎంత అమ్మారు, ఎంత మిగిలింది అనే లెక్కే లేదని వినపడుతోంది. లీగల్ మెట్రాలజీ లైసెన్స్ గడువు అయిపోయి ఏళ్లయినా తనిఖీ లేదని, జీఎస్టీ రిటర్న్ లో చూపేది తక్కువని, బయట అమ్మేది మాత్రం ఎక్కువని వినపడుతోంది. ఈ లెక్కలేని సొమ్ముతోనే బినామీ పేర్లతో భూములు, భవనాలు కొంటున్నారని తెలుస్తోంది. అందుకే అధికారులు ఒకేసారి నాలుగు శాఖలతో – రెవెన్యూ, మెట్రాలజీ, జీఎస్టీ, విజిలెన్స్ తో ఉమ్మడి దాడి చేస్తే ఒక్కరోజులో కోట్ల దందా ఏంటో బయటపడుతుందని స్థానిక మేధావులు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు.

మిల్లులపై ఏకకాలంలో జరిపిన ఆకస్మిక తనిఖీల్లో రూ.60 కోట్లకు పైగా విలువైన ధాన్యం దారి మళ్లినట్లు గుర్తించారు. ఈ అక్రమాలకు సంబంధించి 14 మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేయగా, ఒక మిల్లును మూసివేశారు. ప్రభుత్వం రైతుల నుంచి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని బియ్యంగా మార్చేందుకు (కస్టమ్ మిల్లింగ్ రైస్ – సీఎంఆర్) రైస్ మిల్లులకు కేటాయిస్తుంది. ఈ బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా పేదలకు అందిస్తుంది. అయితే, జనవరి 12న మహబూబాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, సూర్యాపేట, నల్గొండ, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని మిల్లులపై దాడులు జరిగాయి. ఈ తనిఖీల్లో 14 మిల్లుల్లో అక్రమాలు జరిగినట్లు తేలింది. మొత్తం 1.90 లక్షల క్వింటాళ్ల ధాన్యం, 1.72 లక్షల బస్తాలు మాయమైనట్లు అధికారులు నిర్ధారించారు. ప్రధానంగా కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో రూ.19.73 కోట్లు, సూర్యాపేటలో రూ.19.32 కోట్లు, నారాయణపేటలో రూ.15.91 కోట్ల విలువైన ధాన్యం పక్కదారి పట్టినట్లు తేలింది. అక్రమాలకు పాల్పడిన మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. నష్టాన్ని రాబట్టాలని, వారి లైసెన్సులను రద్దు చేసి, బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని పౌరసరఫరాల శాఖకు సిఫార్సు చేశారు. తీవ్రమైన ఉల్లంఘనల కారణంగా పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ మండలం, పూసాల గ్రామంలోని జానకీరామ ఇండస్ట్రీస్‌ను మూసివేశారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగాన్ని ఏమాత్రం సహించబోమని విజిలెన్స్ డీజీ శిఖా గోయల్ స్పష్టం చేశారు. "నిఘా వర్గాల సమాచారంతోనే ఈ దాడులు నిర్వహించి భారీ మోసాన్ని బయటపెట్టాం. మరో ఐదు మిల్లులకు రికార్డుల నిర్వహణలో లోపాలపై నోటీసులు జారీ చేశాం" అని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించింది. అయితే, ఇలాంటి అక్రమాలు ప్రభుత్వ లక్ష్యాలకు గండికొడుతున్నాయి. భవిష్యత్తులోనూ తనిఖీలు కొనసాగుతాయని, ఎవరైనా అక్రమాలను గుర్తిస్తే టోల్ ఫ్రీ నంబర్ 14432కు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు.

9 జిల్లాల్లో రైస్ మిల్లులపై దాడులు..
విజిలెన్స్ దాడుల్లో భారీ అక్రమాలు వెలుగులోకి
రూ.60 కోట్లకు పైగా విలువైన ధాన్యం దారి మళ్లింపు
14 మిల్లులపై విజిలెన్స్ క్రిమినల్ కేసులు నమోదు

తెలంగాణలో భారీ కుంభకోణం వెలుగుచూసింది. పేదలకు పంపిణీ చేయాల్సిన ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న రైస్ మిల్లులపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కొరడా ఝుళిపించారు. 9 జిల్లాల్లోని 19 రైస్

తెలంగాణ న్యాయమూర్తులకు గుడ్‌న్యూస్

న్యాయశాఖ కార్యదర్శి బి. పాపిరెడ్డి అక్టోబరు 31న ఈ ఆర్డినెన్స్‌ను జారీ చేశారు. ఈ నిర్ణయం 2026 మార్చి 31 నుంచే అమల్లోకి వచ్చినట్లు ఆర్డినెన్స్‌లో స్పష్టం చేశారు. తాజా నిర్ణయంతో ప్రస్తుతం విధుల్లో ఉన్న న్యాయాధికారులతో పాటు, నిర్దిష్ట నిబంధనలకు లోబడి ఇప్పటికే పదవీ విరమణ చేసిన కొందరు అధికారులకు కూడా ప్రయోజనం కలగనుంది.న్యాయాధికారుల పదవీ విరమణ వయసును పెంచడం తెలంగాణలో ఇదే తొలిసారి కాదు. 2021లో చేపట్టిన చట్ట సవరణ ద్వారా పదవీ విరమణ వయసును 60 ఏళ్ల నుంచి 61 ఏళ్లకు పెంచారు. తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు, తెలంగాణ హైకోర్టు చేసిన సిఫార్సులను పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం మరో ఏడాది వయోపరిమితిని పెంచాలని నిర్ణయించింది. ఈ మేరకు సంబంధిత చట్టంలో మార్పులు చేస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. ఈ నిర్ణయంలో భాగంగా ఇప్పటికే పదవీ విరమణ చేసిన న్యాయాధికారులకు కూడా ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. 2026 మార్చి 31 తర్వాత, ఆర్డినెన్స్ గెజిట్‌లో ప్రచురితమైన తేదీకి ముందు పదవీ విరమణ చేసిన అధికారులకు కూడా 62 ఏళ్ల వయోపరిమితి పెంపు ప్రయోజనం వర్తించనుంది. అయితే, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ ప్రయోజనం ఆటోమేటిక్‌గా వర్తించదు. తిరిగి న్యాయ విధుల్లో చేరేందుకు ఆర్డినెన్స్‌లో నిర్దేశించిన అర్హతలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. పదవీ విరమణ అనంతరం కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాల్లో మరో ఉద్యోగం లేదా లాభదాయకమైన పదవిని చేపట్టి ఉండకూడదని ఆర్డినెన్స్‌లో స్పష్టం చేశారు. సంబంధిత న్యాయాధికారి సామర్థ్యం, పనితీరును తెలంగాణ హైకోర్టు అంచనా వేస్తుంది. అంతేకాకుండా, ఇప్పటికే పొందిన పదవీ విరమణ ప్రయోజనాలను తిరిగి ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉంటుంది. ఈ షరతులను నెరవేర్చిన వారికే తిరిగి న్యాయ విధుల్లో చేరే అవకాశం కల్పించనున్నారు.న్యాయాధికారుల పదవీ విరమణ వయసు పెంపుతో అనుభవజ్ఞులైన న్యాయమూర్తుల సేవలను మరికొంతకాలం వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుంది. అయితే, ఇప్పటికే పదవీ విరమణ చేసిన అధికారులకు వర్తించే నిబంధనలు, వారి పనితీరుపై హైకోర్టు చేసే అంచనా ఈ నిర్ణయం అమలులో కీలకంగా ఉండనున్నాయి. సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు, హైకోర్టు సిఫార్సుల నేపథ్యంలో తీసుకున్న ఈ నిర్ణయం తెలంగాణ న్యాయవ్యవస్థలో ప్రాధాన్యం సంతరించుకుంది.

కుమారస్వామి ఇంట్లో స్టింగ్ ఆపరేషన్!

కర్ణాటక సీఎం సిద్ధరామయ్యను లక్ష్యంగా చేసుకుని సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన వీడియోల వ్యవహారం ఇప్పుడు నేరుగా కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి, జేడీఎస్ అగ్రనేత హెచ్‌డీ కుమారస్వామి అధికారిక నివాసానికి లింక్ అయినట్లు పోలీసుల దర్యాప్తులో స్పష్టమైంది. ఈ మొత్తం కుట్ర, వీడియోల అప్‌లోడ్ వ్యవహారాలన్నీ దేశ రాజధాని న్యూఢిల్లీలోని కేంద్ర మంత్రి కుమారస్వామి అధికారిక బంగళాలోనే జరిగినట్లు బెంగళూరు నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్ సింగ్ సంచలన విషయాలు వెల్లడించారు. సెప్టెంబరు నెలలో సిద్ధరామయ్యకు సంబంధించిన కొన్ని వివాదాస్పద వీడియో క్లిప్పింగులు సామాజిక మాధ్యమాల్లో తీవ్ర దుమారం రేపాయి. రాజకీయంగా తీవ్ర విమర్శలకు దారితీసిన ఈ పరిణామంపై సిద్ధరామయ్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ (సీసీబీ) పోలీసులు లోతైన దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో సాంకేతిక ఆధారాలను విశ్లేషించిన అధికారులు, స్టింగ్ ఆపరేషన్ వెనుక ఉన్న కీలక నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.ఈ కేసుకు సంబంధించి ఆదివారం మీడియాతో మాట్లాడిన పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్ సింగ్ కీలక వివరాలు పంచుకున్నారు. ప్రాథమిక విచారణలో భాగంగా ఢిల్లీ నివాసి అయిన రితేష్ పాండే అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని వాంగ్మూలం సేకరించినట్లు ఆయన తెలిపారు. ఆ వాంగ్మూలంలో నిందితుడు పేర్కొన్న అంశాలు రాజకీయ వర్గాలను షాక్‌కు గురిచేస్తున్నాయి. జేడీఎస్ పార్టీ మీడియా సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న ప్రజ్వల్‌ప్రసాద్ ఇచ్చిన ఆదేశాల మేరకు వినోద్‌శర్మతో కలిసి తాను ఢిల్లీలోని కరోల్‌బాగ్ మార్కెట్‌కు వెళ్లి ప్రత్యేకంగా ఒక మొబైల్ ఫోన్‌ను కొనుగోలు చేసినట్లు రితేష్ పాండే విచారణలో ఒప్పుకున్నాడు. ఆ తర్వాత ఆ కొత్త మొబైల్‌లోనే వివాదాస్పద 'స్టింగ్ ఆపరేషన్' వీడియోను అప్‌లోడ్ చేశామని వివరించాడు. అనంతరం ఆ మొబైల్‌ను తీసుకువెళ్లి ఢిల్లీలోని కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి అధికారిక నివాసంలో స్వయంగా అందజేసినట్లు రితేష్ పాండే అంగీకరించాడని కమిషనర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ కేసులో ప్రధాన పాత్రధారులుగా భావిస్తున్న ప్రజ్వల్‌ప్రసాద్, వినోద్‌శర్మ పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు ముమ్మరం చేశామని సీపీ వివరించారు.పోలీస్ కమిషనర్ చేసిన ప్రకటనపై కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి తీవ్రంగా స్పందించారు. తనపై వస్తున్న ఆరోపణలను ఆయన పూర్తిగా తోసిపుచ్చారు. స్వయంగా సిద్ధరామయ్య సొంత కుమారుడే ఈ స్టింగ్ ఆపరేషన్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేతల హస్తం ఉందని బహిరంగంగా అనుమానం వ్యక్తం చేస్తున్నారని కుమారస్వామి గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత విభేదాలు, అధికార కుమ్ములాటలను కప్పిపుచ్చుకోవడానికి తనపై బురదజల్లుతున్నారని, తప్పుడు కేసులతో తనను ఇరికించే ప్రయత్నం జరుగుతోందని ఆయన మండిపడ్డారు.ఈ పరిణామంతో కర్ణాటకలోని అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష జేడీఎస్–బీజేపీ కూటమి మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. అధికారిక నివాసం వేదికగా సాగిన ఈ టెక్నికల్ వ్యవహారంపై న్యాయపరంగా, రాజకీయంగా ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయోనన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది

ఫ్లోరిడాలో ఘోర విమాన ప్రమాదం..

అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. పామ్ బీచ్ కౌంటీలోని జనావాసాలపై ఓ ప్రైవేట్ లియర్‌జెట్ 60 విమానం కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమానంలో ఉన్న 9 మంది అక్కడికక్కడే మరణించారు. విమానం నేలను ఢీకొట్టిన వెంటనే భారీ నిప్పులగోళంగా మారడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన నల్లటి పొగ అలుముకుంది. టెక్సాస్‌లోని ఆస్టిన్ నుంచి బహామాస్‌కు వెళ్తున్న ఈ విమానం (చీ722దీణ) నవంబర్ 1న స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12:50 గంటల సమయంలో క్రెస్ట్‌హేవెన్ ప్రాంతంలో కూలిపోయింది. విమానంలోని 9 మంది మరణించారని యూఎస్ ట్రాన్స్‌పోర్టేషన్ సెక్రటరీ సీన్ డఫీ ధ్రువీకరించారు. దీనిని "భయంకరమైన విషాదం"గా అభివర్ణించారు. ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిసాంటిస్ ఈ ఘటనను "ప్రళయంలాంటిది" అని పేర్కొంటూ.. విమానం "ఒక క్షిపణిలా" నేలను ఢీకొట్టిందని తెలిపారు. ప్రమాదానికి ముందు విమానం సుమారు 35,000 అడుగుల ఎత్తులో ప్రయాణిస్తున్నప్పుడు వాతావరణంలో మంచు, ఓ మోస్తరు కుదుపులు ఉన్నాయని పైలట్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు నివేదించారు. ఆ వెంటనే "మేడే" కాల్ చేసి, విమానం "ఓవర్‌స్పీడ్ కండిషన్"లో ఉందని, నిమిషానికి 20,000 అడుగుల వేగంతో అత్యంత వేగంగా కిందకు పడిపోతోందని చెప్పారు. ఫ్లైట్ ట్రాకింగ్ డేటా కూడా దీనిని ధ్రువీకరించింది. కేవలం నిమిషం వ్యవధిలోనే విమానం దాదాపు 27,000 అడుగుల ఎత్తును కోల్పోయి నేలమీదకు దూసుకొచ్చినట్లు తేలింది. ప్రమాద స్థలిలో భారీ గొయ్యి ఏర్పడింది. విమాన శకలాలు రోడ్డుపై, సమీప ప్రాంతాల్లో చెల్లాచెదురుగా పడ్డాయి. ముందుజాగ్రత్త చర్యగా సమీపంలోని మొబైల్ హోమ్ కమ్యూనిటీ నుంచి సుమారు 600 మందిని అధికారులు తాత్కాలికంగా ఖాళీ చేయించారు. ప్రమాదం జరిగిన మిలిటరీ ట్రయిల్ రోడ్డును మూసివేశారు. ఈ మార్గాన్ని తిరిగి తెరిచేందుకు కొన్ని వారాలు పట్టవచ్చని భావిస్తున్నారు.



కరువు పరిస్థితులకు రేవంత్ రెడ్డిదే బాధ్యత..

రాహుల్ గాంధీ రైతులకు ఇచ్చిన హామీలను గుర్తుచేశారు. మేం హామీ ఇస్తే చేసి చూపిస్తామని రాహుల్ గాంధీ చెప్పారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రూ.2 లక్షల రుణమాఫీ ఏమైంది? రైతుబంధు ఏమైంది? తులం బంగారం ఏమైంది? ఫీజు రీయింబర్స్‌మెంట్ ఏమైంది? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 1000 రోజులు దాటినా ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందన్నారు. రైతులకు 3 విడతల రైతుబంధు ఎగ్గొట్టారని, నాలుగు పంటలకు సంబంధించిన పెట్టుబడి సాయం అందించాల్సి ఉందని తెలిపారు. 21 లక్షల మంది రైతులకు రైతుబంధు అమలు చేయాలని, కౌలు రైతులకు ఆర్థిక సహాయం చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. 36 వేల మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతుబంధు దేవుడెరుగు.. నేడు రైతులు వ్యవసాయం చేసుకునే పరిస్థితి కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు వేయడానికి రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకుంటున్నారని, దుక్కి దున్నొద్దు.. భూములను పడావు పెట్టుకోవాలని చెప్పే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. రైతుబంధు బంద్ అయింది కానీ రాహుల్ బంధు మాత్రం బంద్ కాలేదని ఎద్దేవా చేశారు. రైతులకు డబ్బులు ఇవ్వడానికి నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం ఢిల్లీకి మాత్రం డబ్బులు క్రమం తప్పకుండా పంపుతోందని విమర్శించారు. రైతుల ఆశలు అడియాశలయ్యాయని, రైతులను ఆదుకోవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మరింత సంక్షోభంలోకి నెట్టిందన్నారు. తెలంగాణలో నీళ్లు బంద్, పరిశ్రమలు బంద్, కరెంట్ బంద్, చివరకు వ్యవసాయం కూడా బంద్ అయ్యే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని రంగాలకు హాలిడే ప్రకటించినట్లుగా పాలన సాగుతోందని అన్నారు. మంచిగా ఉన్న విద్యుత్ వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం ఆగం చేసిందని, పరిశ్రమలు మూతపడే పరిస్థితి తీసుకొచ్చిందని విమర్శించారు. రైతులకు సాగునీరు లేదు, పరిశ్రమలకు అవసరమైన విద్యుత్, ప్రోత్సాహం లేదు.. రాష్ట్రం అన్ని రంగాల్లో సంక్షోభాన్ని ఎదుర్కొంటోందన్నారు. రాష్ట్రాన్ని నడుపుతున్నది నల్లమల పిల్లి అని వ్యాఖ్యానించారు. రైతులకు, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో నెలకొన్న ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికే హాలిడే ప్రకటిస్తే ప్రజల గోస తీరుతుందనే విధంగా పరిస్థితి తయారైందన్నారు. తెలంగాణలో కరువు పరిస్థితులు ఏర్పడటానికి ప్రకృతి వైపరీత్యాల కంటే ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని కేటీఆర్ అన్నారు. తెలంగాణ కంటే రెండింతల వర్షపాతం లోటు ఉన్న ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కరువు పరిస్థితులు లేవని, తెలంగాణలో మాత్రం సాగునీటి వనరులు అందుబాటులో ఉన్నా రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇది ఎల్‌నినో తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువని స్పష్టం చేశారు. కరువు రాక్షసిని రేవంత్ రెడ్డి మళ్లీ తెలంగాణకు తీసుకొచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే కరువు, కన్నీళ్లు, వలసలు అనే పరిస్థితి ఏర్పడిందన్నారు. కేసీఆర్ పాలనలో రైతుల పరిస్థితి బ్రహ్మాండంగా ఉండేదని, రైతులు పుట్లకొద్దీ వడ్లు పండించారని గుర్తుచేశారు. ఇప్పుడు మాత్రం రైతులు పంటలు వేయాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 108 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని పేర్కొన్నారు. గోదావరి జలాలను వినియోగించుకోవడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి లక్ష క్యూసెక్కుల నీళ్లు కిందికి పోతున్నా వాటిని ఎత్తిపోయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. గోదావరి నుంచి 750 టీఎంసీల నీళ్లు వచ్చినా ఒక్క చుక్క కూడా ఎత్తిపోయని దుర్మార్గపు పరిస్థితి నెలకొందని విమర్శించారు. నీళ్లు ఎత్తిపోయడానికి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కన్నెపల్లి దగ్గర నీళ్లు ఎత్తిపోయవచ్చని రిటైర్డ్ ఇంజినీర్లు సూచించారని, కానీ రేవంత్ రెడ్డి వారిపై అడ్డగోలుగా మాట్లాడారని అన్నారు. నీళ్లు ఎత్తిపోయవచ్చని ఇంజినీర్లు చెబితే వారికి బెల్ట్ ట్రీట్‌మెంట్ ఇవ్వాలన్నట్లుగా మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు. నీళ్లు ఇస్తే యూరియా ఇవ్వాలి.. పంటలు పండితే కొనుగోలు చేయాలి.. రైతులకు బాధ్యతగా అండగా నిలవాలి. ఈ బాధ్యతల నుంచి తప్పించుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీరు అందించడంలో నిర్లక్ష్యం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. చంద్రబాబు కుప్పం వరకు నీళ్లు తీసుకెళ్తుంటే తెలంగాణలో మాత్రం సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. గోదావరి జలాలను కిందికి వదిలి తెలంగాణను ఎడారిగా మార్చే పరిస్థితి తీసుకొచ్చారని విమర్శించారు. కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులను సక్రమంగా వినియోగిస్తే ఒక్క ఎకరం కూడా ఎండిపోయేది కాదు. కాళేశ్వరం, పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులను సక్రమంగా వినియోగించుకుని ఉంటే తెలంగాణలో ఒక్క ఎకరం కూడా ఎండిపోయే పరిస్థితి ఉండేది కాదని కేటీఆర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కరువుకు కల్పతరువు లాంటిదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ కక్షతో వ్యవహరించకుండా రైతుల ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. మాపై ఉన్న అక్కసును కాళేశ్వరం ప్రాజెక్టుపై తీర్చుకోవద్దని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో చనాకా--కొరాటా ప్రాజెక్టు ట్రయల్ రన్ పూర్తయిందని, అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కాలువల నిర్మాణం చేపట్టడం లేదని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు నీళ్లు అందించడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. కేసీఆర్ అంటే కాలువలు, చెరువులు, రిజర్వాయర్లు.. కాంగ్రెస్ అంటే కరువు అని వ్యాఖ్యానించారు. ఆదిలాబాద్ పరిశ్రమలను నిర్వీర్యం చేస్తున్నారు.. గుజరాత్‌కు తరలిస్తున్నా ప్రశ్నించరా?. ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న పరిశ్రమలను కాపాడడంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు విఫలమయ్యారని కేటీఆర్ విమర్శించారు.

ఆదిలాబాద్ సీసీఐ ఫ్యాక్టరీని నిర్వీర్యం చేసి, తుక్కు కింద మార్చి విక్రయించే పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు. తెలంగాణకు చెందిన పరిశ్రమలను గుజరాత్‌కు తరలిస్తున్నా ఆదిలాబాద్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. స్థానిక పరిశ్రమలను కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై లేదా అని ప్రశ్నించారు. ఆదిలాబాద్ వంటి వెనుకబడిన ప్రాంతానికి మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, జాతీయ విద్యాసంస్థలు తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. తెలంగాణకు ఒక్క జాతీయ ప్రాజెక్టు కూడా మోదీ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. ప్రతి పేదవాడి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారని, ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. బీజేపీకి ఓటు వేసి 13 ఏళ్లు గడిచినా తెలంగాణకు, ఆదిలాబాద్‌కు ఏం మేలు జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. బొగ్గు కుంభకోణాలతో సింగరేణిని దివాలా తీయిస్తున్నారు. సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికంగా దెబ్బతీస్తోందని కేటీఆర్ విమర్శించారు. బొగ్గు కుంభకోణాలతో సింగరేణిని దివాలా తీసే పరిస్థితికి తీసుకొచ్చారని ఆరోపించారు. తెలంగాణకు కీలకమైన సింగరేణి సంస్థను కాపాడాల్సిన ప్రభుత్వం దాని ప్రయోజనాలను దెబ్బతీస్తోందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో మెరుగ్గా ఉన్న విద్యుత్ వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో పరిశ్రమలు, విద్యుత్, సాగునీరు వంటి కీలక రంగాలు సంక్షోభంలో పడుతున్నాయని, తెలంగాణ అభివృద్ధికి అవసరమైన పారిశ్రామిక వాతావరణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందన్నారు.బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తోడుదొంగలని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో రెండు పార్టీలు పరస్పరం పోరాడుతున్నట్లు నటిస్తాయని, ఢిల్లీలో మాత్రం కలిసి పనిచేస్తాయని ఆరోపించారు. బడేభాయ్, చోటేభాయ్ కలిసి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇది డబుల్ ఇంజిన్ ప్రభుత్వం కాదని.. జుమ్లా, హమ్లా అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న కరువు పరిస్థితులపై బీజేపీ నాయకులు రేవంత్ రెడ్డిని గట్టిగా నిలదీశారా అని ప్రశ్నించారు. రైతులకు రావాల్సిన నిధులు, సాగునీటి సమస్యలు, పరిశ్రమల పరిస్థితిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలకు పరిష్కారం చూపాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బూతులు మాట్లాడటం తప్ప మరేమీ చేయడం లేదని కేటీఆర్ విమర్శించారు. రిటైర్డ్ ఇంజినీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, సాగునీటి సమస్యలపై విమర్శలు చేసిన వారిని బెదిరించే ధోరణి సరికాదన్నారు. రైతుబంధు బకాయిలు చెల్లించకుండా, సాగునీరు అందించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఢిల్లీకి మాత్రం డబ్బులు క్రమం తప్పకుండా పంపుతున్నారని, రైతులకు మాత్రం నిధులు ఇవ్వడం లేదని విమర్శించారు. రిమ్స్ ఆసుపత్రిలో చిన్నారుల మృతి.. బాధిత కుటుంబాలకు కేటీఆర్ ఆర్థిక సహాయం గత నెలలో ఆదిలాబాద్ జిల్లా రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన అగ్నిప్రమాదంలో ఐదుగురు చిన్నారులు మృతి చెందడం పట్ల కేటీఆర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతి చెందిన చిన్నారుల కుటుంబాలను ఆదుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ తరఫున ఒక్కో కుటుంబానికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస భద్రత, నిర్వహణ సరిగా లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. రిమ్స్ ఆసుపత్రిలో ఎలుకలు కొరికి చిన్నారులు చనిపోతున్నారనే వార్తలు రావడం ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ పరిస్థితికి అద్దం పడుతోందని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు, చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు, భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తెలంగాణ రైతులు అధైర్యపడవద్దని, ఒక్క సంవత్సరం ధైర్యంగా ఉండాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కాబోతున్నారని, రైతులను తిరిగి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కేసీఆర్ పాలనలో రైతులకు సాగునీరు, ఉచిత విద్యుత్, రైతుబంధు వంటి పథకాలతో భరోసా లభించిందని గుర్తుచేశారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న కరువు, ఆర్థిక సంక్షోభానికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఎగ్గొట్టిన మూడు విడతల రైతుబంధు బకాయిలతో పాటు యాసంగి పెట్టుబడి సాయాన్ని కలిపి ఎకరానికి రూ.60 వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు ఇచ్చిన హామీలను కూడా వెంటనే అమలు చేయాలని కోరారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ వారి పక్షాన పోరాటం కొనసాగిస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

దూసుకొస్తున్న మురసు తుపాను..

ఈ తీవ్ర తుపాను రేపు అర్ధరాత్రి నుంచి ఎల్లుండి తెల్లవారుజాము మధ్య నెల్లూరు – నరసాపురం మధ్య తీరాన్ని దాటవచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తుంది. తమిళ భాషలో 'ఢంకా' అనే అర్థం కలిగిన ఈ తుపానుకు 'మురసు' అని పేరు పెట్టారు. ఈ ఏడాది బంగాళాఖాతంలో ఏర్పడిన రెండో తుపాను ఇది. అక్టోబర్ నెలాఖరున అర్నబ్ తుపాను కోస్తాంధ్ర జిల్లాల్లో తీవ్ర నష్టం మిగిల్చింది. ఇంతనే వాతావరణ శాఖ మరో తుపాను హెచ్చరిక చేసింది. మురసు తుపాను తీరం దాటిన అనంతరం తెలంగాణ వైపు ప్రయాణించే అవకాశాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. తుపాను




ప్రభావంతో రానున్న 3 రోజులు దక్షిణ కోస్తా రాయలసీమ జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముంది. తెలంగాణ పరిధిలో ముఖ్యంగా మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. మురసు ప్రభావంతో నేటి నుంచి వర్షాలు ప్రారంభమై, మరో రెండ్రోజులు భారీగా కురుస్తాయని ఐఎండీ హైదరాబాద్ ఆదివారం ఉదయం వర్షపాత హెచ్చరిక జారీ చేసింది. ఆదివారం తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. సోమ, మంగళవారాల్లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి సహా తెలంగాణలోని తూర్పు, దక్షిణ జిల్లాలకు హైదరాబాద్‌లోని ఐఎండీ భారీ వర్ష సూచన చేసింది. రాబోయే కొద్ది రోజుల్లో హైదరాబాద్ రాజధాని ప్రాంతం, మేడ్చల్–మల్కాజిగిరి, రంగారెడ్డితో సహా దాని పరిసర జిల్లాల్లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, అడపాదడపా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఈదురు గాలులతో కూడిన గాలులు వీస్తాయని పేర్కొంది. తుపాను బలహీనపడి అల్పపీడనంగా మారడంతో, బుధవారం నాటికి వర్షాలు క్రమంగా తగ్గి, స్థానిక ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ కోరారు. తీరప్రాంత ప్రజలు, మత్స్యకారులు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, అత్యవసర సహాయక చర్యల కోసం విపత్తు నిర్వహణ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. రేపు పశ్చిమమధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉందన్నారు. మంగళవారం తెల్లవారుజామున దక్షిణకోస్తా తీరానికి సమీపంలోకి చేరుకుంటుందని, మంగళవారం ఉదయం తీవ్ర తుపానుగా నెల్లూరు–నరసాపురం మధ్య దక్షిణకోస్తా తీరాన్ని దాటే అవకాశం ఉందని తెలిపారు. తుపాను తీరాన్ని దాటే సమయంలో గంటకు 100--110 కి. మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు.

మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయి. యాదాద్రి భువనగిరి, జనగామ, హైదరాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి, రంగారెడ్డిలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. మంగళవారం ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ ఆ జిల్లాలో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది.

ముంబై సమీపంలో 100 ఎకరాల్లో 'అనంత్ ఆశ్రయ్' టౌన్‌షిప్..

టౌన్‌షిప్ కు భూమి పూజ చేసిన నీతా అంబానీ

రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్‌పర్సన్ నీతా అంబానీ ముంబై సమీపంలోని కర్జాత్‌లో 'నీతా ముఖేష్ అంబానీ అనంత్ ఆశ్రయ్' పేరిట 100 ఎకరాల విస్తీర్ణంలో భారీ టౌన్‌షిప్ నిర్మాణాన్ని ప్రకటించారు. ఆదివారం తన పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్ట్ స్థలంలో ఆమె స్వయంగా భూమి పూజ, శంకుస్థాపన నిర్వహించారు. లాభాపేక్ష లేని శాశ్వత సంస్థగా పలు దశల్లో ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయనున్నారు. ఇక్కడ అనాథ పిల్లలు, వృద్ధులు, ఎదుగుదల లోపాలు ఉన్న దివ్యాంగులతో కలిపి దాదాపు 5,000 మందికి జీవితాంతం ఉచిత వసతి కల్పించనున్నారు. కేర్‌టేకర్లు, వైద్య నిపుణులు, సహాయక సిబ్బంది, కుటుంబ సభ్యులతో కలిపితే దాదాపు 15,000 మంది జనాభా నివసించేలా సమగ్ర వాతావరణం ఏర్పడుతుంది. రిలయన్స్ 'వి కేర్' భావనతో ప్రతి మనిషికి గౌరవం, ఆప్యాయత, భద్రత కల్పించడమే ఈ మహా సంకల్పం లక్ష్యమని నీతా అంబానీ స్పష్టం చేశారు. ఈ టౌన్‌షిప్‌ను సంప్రదాయ ఆశ్రమంలా కాకుండా ఒక అందమైన కుటుంబ సమాజంలా తీర్చిదిద్దుతున్నారు. ఇక్కడ నివసించేవారిని రోగుల్లా కాకుండా ఆత్మీయ కుటుంబ సభ్యుల్లా చూసుకుంటారు. చిన్న కుటుంబ తరహా గృహాలు, సంరక్షకులు అందుబాటులో ఉంటారు. నివాసితులు తమ గదులకు నచ్చిన రంగులు వేసుకోవడం, ఫొటోలు పెట్టుకోవడానికి అనుమతిస్తారు. ఈ ప్రాజెక్ట్‌ను భారతదేశంలోని ఎనిమిది పవిత్ర నదుల పేర్లతో ఎనిమిది ప్రత్యేక గ్రామాలుగా విభజిస్తున్నారు. ప్రతి గ్రామానికి ప్రత్యేక రంగు, చిహ్నం, సెన్సరీ గార్డెన్లు ఉంటాయి. ప్రతి నివాసి అవసరాలను బట్టి వ్యక్తిగత సంరక్షణ, విద్యా ప్రణాళికలు రూపొందించి, ఆరు నెలలకు ఒకసారి సమీక్షిస్తారు. ప్రత్యేక ఆసుపత్రి, అధునాతన పునరావాస కేంద్రం ఇక్కడ ఏర్పాటవుతాయి. ఎపిలెప్సీ, ఎదుగుదల లోపాలు, ప్రత్యేక దంత చికిత్సలు, పాలియేటివ్ కేర్ వంటి వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, స్పీచ్ థెరపీ, హైడ్రోథెరపీ విభాగాలు ఉంటాయి.



సంగీతం, లలిత కళలు, సృజనాత్మక నైపుణ్యాల కోసం రిక్రియేషన్ సెంటర్లు ఉంటాయి. ప్రత్యేక విద్యతో పాటు సిబ్బంది పిల్లల కోసం సాధారణ పాఠశాల కూడా ఉంటుంది. వంతారా నైపుణ్యంతో ప్రత్యేక జంతు సంరక్షణ ఫామ్‌ను నిర్మించి నివాసితులకు మానసిక ఉల్లాసాన్ని అందిస్తారు. నివాసితులు ఆర్థికంగా ఎదిగేందుకు బేకరీ, కేఫ్, చేతివృత్తుల స్టూడియోలు ఏర్పాటు చేసి గౌరవప్రదమైన వేతనాలతో కూడిన పనిని కల్పిస్తారు. నివాస సముదాయంలో దేవాలయం, పార్కులు, పొలాలు, క్రీడా మైదానాలు ఉంటాయి. ఇక్కడి ఆసుపత్రి, కేఫ్‌ల వల్ల కర్జాత్ పరిసర గ్రామాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. సమీప ప్రాంతాల నుంచి 1,000 మందికి విద్య, ఉపాధి దక్కనుండగా, వేలాది మందికి మొబైల్ మెడికల్ క్లినిక్ సేవలు అందుతాయి. దేశంలో దివ్యాంగుల సంరక్షణ నిపుణులను తీర్చిదిద్దడానికి జాతీయ శిక్షణా అకాడమీ, శాంతియుత తుది దశ సేవల కోసం ప్రత్యేక హాస్పైస్ వింగ్, మెమోరియల్ గార్డెన్ నిర్మిస్తున్నారు. తాము లేని సమయంలో ప్రత్యేక ప్రతిభావంతులైన తమ బిడ్డలను ఎవరు చూసుకుంటారనే తల్లిదండ్రుల ఆందోళనకు ఈ ప్రాజెక్ట్ శాశ్వత పరిష్కారం చూపుతుందని నీతా అంబానీ భావోద్వేగంగా చెప్పారు. ఒక తల్లిగా ఆ బాధ తనకు తెలుసని, తమ బిడ్డలకు ఎల్లప్పుడూ ఒక సొంతిల్లు, స్వచ్ఛమైన కుటుంబం ఉంటాయన్న భరోసా కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. సెరిబ్రల్ పాల్సీ, ఆటిజం, తీవ్రమైన నాడీ సమస్యలతో నిరంతర నిపుణుల పర్యవేక్షణ అవసరమైన వారికి నగరాల స్థాయి సౌకర్యాలను ఇక్కడ నిరంతరం అందిస్తారు. నిస్సహాయులు, అనాథలు ఏకాంతం వీడి గౌరవంగా, ఆత్మవిశ్వాసంతో జీవించేలా అనంత్ ఆశ్రయం నిలుస్తుంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967